LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,265 | పేజీలు -12 | మంగళవారం - 20 - అక్టోబర్ - 2026 | వెల రూ.2/-

ఏపీలో స్థానిక సమరం.. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ ఇదే!



- ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల
- నవంబర్ 3న పోలింగ్, నవంబర్ 5న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి
- మొత్తం 659 జెడ్పీటీసీ, 9829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు
- అక్టోబర్ 21 నుంచి 23 వరకు నామినేషన్ల స్వీకరణ
- జెడ్పీటీసీ అభ్యర్థికి రూ.8 లక్షలు, ఎంపీటీసీకి రూ.4 లక్షల ప్రచార ఖర్చు పరిమితి

విజయ్ పార్టీకి రూ.13.3 కోట్ల విరాళాలు.. 99 శాతం ఇద్దరు మంత్రుల నుంచే!

- విజయ్ టీవీకేకు 2025-26లో రూ.13.3 కోట్ల విరాళాలు
- మొత్తం విరాళాల్లో ఆధవ్ అర్జున, ఆర్‌వీ రంజిత్‌కుమార్ నుంచే 99 శాతం విరాళాలు
- రూ.8.2 కోట్లు అందించిన ఆధవ్ అర్జున
- రంజిత్‌కుమార్ రూ.5 కోట్ల విరాళం

మహేశ్ కుమార్ గౌడ్, పొంగులేటి, గడ్డం వంశీకృష్ణకు బీఆర్ఎస్ లీగల్ సెల్ నోటీసులు

- బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, లీగల్ సెల్ ఇన్‌చార్జ్ సోమ భరత్ కుమార్ ఈ నోటీసులు
- ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహించబోం
- పరువు నష్టం సహా వర్తించే చట్టాల ప్రకారం తదుపరి న్యాయపరమైన చర్యలు చేపడతాం
- సోషల్ మీడియా ఖాతాల్లో చేసిన సంబంధిత పోస్టులను తక్షణమే బేషరతుగా తొలగించి, తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలి

రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది

మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది

- రూ.2,500 కోట్లతో ఆలయాల ఆధునికీకరణ
- ఏన్కూరు నుంచి నాచారం కొండ వరకు రూ.44 కోట్లతో నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన
- భద్రాచలం రామాలయాన్ని రూ.276 కోట్లు
- బాసర శ్రీ జ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయాన్ని రూ.354 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం
- నాచారం నుంచి ఉమ్మడి జిల్లాలను కలుపుతూ జూలూరుపాడు వరకు రహదారి మంజూరు చేయాలి



హైదరాబాద్: రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని, రూ.2,500 కోట్లతో ఆధునికీకరణ పనులు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం గార్లఒడ్డు శ్రీ లక్ష్మీనరసింహస్వామి, నాచారం శ్రీ అద్భుత వేంకటేశ్వరస్వామి ఆలయాలను ఆదివారం భట్టి ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌లతో కలిసి దర్శించుకున్నారు. ఏన్కూరు నుంచి నాచారం కొండ వరకు రూ.44 కోట్లతో మిగతా 2 లో

కరవు, ఎల్ నినో ఎఫెక్ట్.. రంగంలోకి దిగిన టీజీ ప్రభుత్వం, ఆరుగురు మంత్రులతో కమిటీ

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కమిటీ చైర్మన్ బాధ్యతలు
- కమిటీలో మొత్తం ఆరుగురు మంత్రులకు చోటు
- కరవు పరిస్థితులను పర్యవేక్షించి ప్రభుత్వానికి సిఫారసులు చేయనున్న కమిటీ

హైదరాబాద్: రాష్ట్రంలో నెలకొన్న కరవు, ఎల్ నినో

రోడ్డు ధ్వంసం చేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టండి..

- నష్టాన్ని వారి నుంచే వసూలు చేయండి: పవన్ కల్యాణ్
- తిరుపతి జిల్లాలో కొత్తగా వేసిన రోడ్డును ధ్వంసం చేసిన ఘటన
- వైసీపీ నేత సుబ్బారెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదుకు పవన్ ఆదేశం
- నష్టాన్ని నిందితుల నుంచే వసూలు చేయాలని అధికారులకు సూచన
- ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం క్షమించరాని నేరమన్న డిప్యూటీ సీఎం
- 'పల్లె పండుగ 3.0' కింద వారం క్రితమే రోడ్డు నిర్మాణం

అమరావతి: ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని, వారిని ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తిరుపతి జిల్లా, పుల్లంపేట మండలం మిగతా 2 లో

నారా లోకేశ్‌తో మిజోరం సీఎం భేటీ.. మున్సిపల్ ఎన్నికలపై విపక్షాలకు లోకేశ్ చురకలు

- ఉండవల్లిలో మంత్రి లోకేశ్‌ను కలిసిన మిజోరం సీఎం లాల్‌దుహోమా
- పురపాలక ఎన్నికలకు 22,800కు పైగా నామినేషన్లు దాఖలయ్యాయన్న లోకేశ్
- ప్రజాస్వామ్యం వర్ధిల్లుతోందని చెప్పడానికి నిదర్శనమని వ్యాఖ్య

కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత..

ప్రభుత్వానికి హెచ్చరిక

నవంబర్ చివరికల్లా కాఫర్‌డ్యామ్ నిర్మించాలని కవిత డిమాండ్

లేదంటే పంప్‌హౌస్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరిక

మేడిగడ్డను చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచన

హైదరాబాద్: తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మిగతా 2 లో

రేవంత్ సర్కార్‌పై రూ.50 వేల కోట్ల స్కాం ఆరోపణలు.. సీబీఐ విచారణకు క్రిశాంక్ డిమాండ్

- రేవంత్ రెడ్డి సోదరుడి ప్రమేయంతోనే భూముల సెటిల్‌మెంట్లు అని క్రిశాంక్ ఆరోపణ
- సెక్షన్ 22ఏ భూముల వ్యవహారంలో భారీగా అక్రమాలు జరిగాయని వెల్లడి
- బీజేపీ ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్న

హింసా రాజకీయాలతో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుంది

దావూద్ ఇబ్రహీంలా బెంగళూరు నుంచి అరాచకాలు నడిపిస్తున్నారని ఆరోపణ

- ★ దావూద్ ఇబ్రహీం ఎక్కడో ఉండి నేరసామ్రాజ్యం నడిపిస్తుంటాడు.. ఇతడు కూడా అంతే!: సీఎం చంద్రబాబు
- ★ గత స్థానిక ఎన్నికల్లో బలవంతపు ఏకగ్రీవాలు, దౌర్జన్యాలపై తీవ్ర విమర్శలు
- ★ నేరస్థులపై కఠిన చర్యలు తప్పవని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపు

అమరావతి: ఎక్కడున్నాడో తెలియకుండా దావూద్ ఇబ్రహీం తన మాఫియా సామ్రాజ్యాన్ని నడిపిస్తుంటాడని, ప్రస్తుతం గొడ్డలి పార్టీ అధ్యక్షుడు కూడా అదే తరహాలో బెంగళూరులో ఉంటూ రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్నాడని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే, గొడ్డలి పార్టీ మాత్రం ఇప్పటికీ వినాశనానికే మిగతా 2 లో

రోడ్డు వేస్తే ట్రాక్టర్ తో దున్నేశారు.. ఇదేం పైశాచిక ఆనందం?: చంద్రబాబు

- ఉండవల్లిలో చంద్రబాబు మీడియా సమావేశం
- స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రత్యర్థి పార్టీపై చంద్రబాబు విమర్శలు
- మెగా డీఎస్సీని అడ్డుకోవాలని వందల సార్లు కోర్టుకెళ్లారని ఆగ్రహం
- 855 సేవలపై ప్రజల అభిప్రాయం తీసుకుని జవాబుదారీతనం పెంచామని వెల్లడి

విధ్వంసంతో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించామని

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చంద్రమౌళి కంచర్ల
www.localguidenews.com

విజయ్ పార్టీకి రూ.13.3 కోట్ల విరాళాలు..

తమిళనాడు : తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు చెందిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి 2025--26 ఆర్థిక సంవత్సరంలో రూ.13.3 కోట్ల స్వచ్ఛంద విరాళాలు అందాయి. ఈ మొత్తంలో దాదాపు 99 శాతం ఇద్దరు మంత్రుల నుంచే వచ్చినట్లు భారత ఎన్నికల సంఘానికి సమర్పించిన వివరాలు వెల్లడిస్తున్నాయి. క్రీడలు, ప్రజాపనుల శాఖ మంత్రి ఆధవ్ అర్జున, మరో మంత్రి ఆర్‌వీ రంజిత్‌కుమార్ ఈ విరాళాల్లో ప్రధాన భాగస్వాములుగా ఉన్నారు. ఎన్నికల సంఘానికి సమర్పించిన వివరాల ప్రకారం.. ఆధవ్ అర్జున రూ.8.2 కోట్లు విరాళంగా ఇచ్చారు. రంజిత్‌కుమార్ రూ.5 కోట్లు అందించారు. దీంతో పార్టీకి అందిన మొత్తం విరాళాల్లో అర్జున వాటా 60 శాతానికి పైగా ఉంది. టీవీకేకు అత్యధికంగా విరాళం ఇచ్చిన వ్యక్తిగా ఆయన నిలిచారు. ఈ ఇద్దరి విరాళాలతో పాటు మరో రెండు విరాళాలు కూడా పార్టీకి అందాయి. తూత్తుకుడి జిల్లా లయన్స్ టౌన్‌లో ఉన్న స్నో షో సంస్థ రూ.5 లక్షలు డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఇచ్చింది. అదే చిరునామాలో నమోదైన స్నో ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్స్ సంస్థ కూడా మరో రూ.5 లక్షలు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో అందించింది. ఓవరాల్ గా ఈ నాలుగు విరాళాల మొత్తం రూ.13.3 కోట్లుగా ఉంది. ఇదిలా ఉండగా 2025--26 ఆర్థిక సంవత్సరంలో అన్నాడీఎంకే సుమారు రూ.161.35 కోట్ల స్వచ్ఛంద విరాళాలు అందుకున్నట్లు ఎన్నికల సంఘం గణాంకాలు వెల్లడించాయి. ఇందులో టైగర్ అసోసియేట్స్ సంస్థ రూ.135 కోట్లతో అతిపెద్ద విరాళదారుగా నిలిచింది. డీఎంకేకు ఇదే ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.191.19 కోట్ల విరాళాలు అందాయి. ఆ పార్టీకి కూడా టైగర్ అసోసియేట్స్ అత్యధికంగా రూ.125 కోట్లు ఇచ్చింది. కోల్‌కతాకు చెందిన ఈ లాటరీ సంస్థకు, తమిళనాడు లాటరీ వ్యాపారవేత్త శాంటియాగో మార్టిన్‌కు వ్యాపార సంబంధాలు ఉన్నట్లు కంపెనీ రికార్డులు సూచిస్తున్నాయి. ఆ సంస్థలో నియమిత భాగస్వామిగా ఉన్న సుబ్బయన్ నాగరాజన్.. మార్టిన్‌కు చాలాకాలంగా వ్యాపార సహచరుడిగా ఉన్నట్లు సమాచారం. సుప్రీంకోర్టు 2024 ఫిబ్రవరిలో ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేసిన విషయం తెలిసిందే. అంతకుముందు ఆ బాండ్లను అత్యధికంగా కొనుగోలు చేసిన సంస్థగా మార్టిన్‌కు చెందిన ఫ్యూచర్ గేమింగ్ అండ్ హోటల్ సర్వీసెస్ సంస్థ నిలిచింది. పథకం రద్దు తర్వాత బహిర్గతమైన వివరాల ప్రకారం.. ఈ సంస్థ ఎన్నికల బాండ్ల ద్వారా డీఎంకేకు రూ.509 కోట్ల విరాళాలు అందించింది.

రేవంత్ సర్కార్‌పై రూ.50 వేల కోట్ల స్కాం ఆరోపణలు..
సీబీఐ విచారణకు క్రిశాంక్ డిమాండ్

హైదరాబాద్: తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ అండతో రూ.50,000 కోట్ల విలువైన కుంభకోణాలు జరిగాయని, ముఖ్యంగా సెక్షన్ 22ఏ కింద ఉన్న నిషేధిత భూముల వ్యవహారంలో భారీగా అవినీతి చోటుచేసుకుందని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎలాంటి పాత్ర లేకపోతే, వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్ లో మీడియాతో క్రిశాంక్ మాట్లాడుతూ... ఈ భూ సెటిల్‌మెంట్ల వెనుక సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కృష్ణారెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేలను బెదిరించడమే కాకుండా, భూదందాల్లో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని వ్యాఖ్యానించారు. చేవెళ్ల పరిధిలోని చందన్‌వల్లి గ్రామంలో సర్వే నంబర్ 363లోని అసైన్డ్ భూమిని వ్యవసాయ భూమిగా మార్చి, ఆర్9 కన్‌స్ట్రక్షన్స్ పేరుపై రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. ఈ కంపెనీలో కృష్ణారెడ్డి భాగస్వామిగా ఉన్నారని ఆరోపించారు. ఇలాంటి భూ కబ్జాల కోసమే సెక్షన్ 22ఏను వాడుకుంటున్నారని అన్నారు. నియోజకవర్గానికి నిధులు కావాలంటే కాంగ్రెస్ కుండువా కప్పుకోవాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా క్రిశాంక్ గుర్తుచేశారు. ఇదే సమయంలో ఒక ఆసుపత్రి అమ్మకం, మ్యాక్స్‌బిన్ ఫార్మా, మైండ్‌వాల్ట్ కార్పొరేట్ స్కూళ్లతో సీఎం కుటుంబ సభ్యులకు ఉన్న సంబంధాలపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ఈ ఆరోపణలపై బీజేపీ మౌనంగా ఉండటాన్ని కూడా ప్రశ్నించారు. ఈ కుంభకోణాలపై తమ వద్ద ఉన్న అన్ని పత్రాలు, డైరెక్టర్ల వివరాలు, వాటాల సమాచారాన్ని సీబీఐకి సమర్పించడానికి బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని, దమ్ముంటే విచారణకు ఆదేశించాలని ముఖ్యమంత్రికి సవాల్ విసిరారు.

ఎలాన్ మస్క్ సంచలన ప్రకటన.. అమెరికాలోని
ప్రతి చిన్నారికీ ఉచితంగా స్పేస్‌ఎక్స్ షేర్

ఢిల్లీ: టెక్ దిగ్గజం, స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ మరో సంచలన ప్రకటనతో ప్రపంచం దృష్టిని ఆకర్షించారు. అమెరికాలోని ప్రతి చిన్నారికి తన స్పేస్‌ఎక్స్ కంపెనీకి చెందిన ఒక్కో షేర్‌ను వచ్చే ఏడాది ఉచితంగా ఇస్తానని ఆయన వాగ్దానం చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. "వచ్చే ఏడాది, అమెరికాలోని ప్రతి చిన్నారికి నా స్పేస్‌ఎక్స్ షేర్లలో ఒకదాన్ని ఇస్తాను. ఇలాంటి వాటిలో ఇది మొదటిది మాత్రమే" అని మస్క్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ ప్రకటనతో ఆయన మరోసారి వార్తల్లో నిలిచారు. 2026 జూన్‌లో స్పేస్‌ఎక్స్ పబ్లిక్ ఇష్యూ (ఐపీవో)కి వచ్చిన సుమారు నాలుగు నెలల తర్వాత మస్క్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. అయితే, ఈ షేర్ల పంపిణీ ఎలా జరుగుతుంది, అర్హత ప్రమాణాలు ఏమిటి అనే వివరాలను ఆయన వెల్లడించలేదు. షేర్లను నేరుగా పిల్లలకే ఇస్తారా? లేదా వారి తల్లిదండ్రులు, సంరక్షకుల ఆధ్వర్యంలోని ఖాతాలలో జమ చేస్తారా? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుత అంచనాల ప్రకారం.. అమెరికాలో 18 ఏళ్లలోపు వయసున్న పిల్లలు సుమారు 72 మిలియన్ల మంది ఉన్నారు. ఇటీవల స్పేస్‌ఎక్స్ షేరు విలువ 146 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ఈ లెక్కన, మస్క్ ప్రకటించిన ఈ భారీ పథకానికి దాదాపు 10.5 బిలియన్ డాలర్లు (రూ. 99,707కోట్లు) ఖర్చవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ బృహత్తర పథకం అమలుకు సంబంధించిన పూర్తి వివరాల కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

స్టాక్ మార్కెట్ పతనంపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు..

ఢిల్లీ: పెట్టుబడిదారులు తమ షేర్లను సులభంగా విక్రయించి డబ్బులు వెనక్కి తీసుకుంటుండటం కూడా స్టాక్ మార్కెట్ బలహీనపడటానికి ఒక కారణమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. అయితే దేశ ఆర్థిక వ్యవస్థ పునాదులు బలంగానే ఉన్నాయని స్పష్టం చేశారు. అదే సమయంలో విదేశీ పెట్టుబడులు భారీగా తరలిపోవడం 2027లో భారత్‌కు పెద్ద సవాలుగా మారవచ్చని హెచ్చరించారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశాల సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. మార్కెట్‌లో నగదు లభ్యత సులభంగా ఉండటంతో పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను త్వరగా ఉపసంహరించుకుంటున్నారని ఆమె వివరించారు. ప్రస్తుతం ప్రపంచ పెట్టుబడులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగం వైపు మళ్లుతున్నాయని సీతారామన్ పేర్కొన్నారు. ఏఐతో సంబంధం ఉన్న కంపెనీల్లో పెట్టుబడుల కారణంగా తైవాన్, దక్షిణ కొరియా మార్కెట్లపై పెట్టుబడిదారులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని వివరించారు. అమెరికా, ఏఐ రంగాల వైపు నిధులు తరలిపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా ఏఐ పెట్టుబడుల ఊపు తగ్గి మార్కెట్లు పడిపోయినా భారత్‌పై దాని ప్రభావం తక్కువగా ఉండవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. భారత్‌లో ఆ తరహా పెట్టుబడులు పెద్ద ఎత్తున రాకపోవడమే ఇందుకు కారణమని తెలిపారు. అధునాతన సాంకేతిక రంగంలో భారత్ వెనుకబడలేదని, సెమీకండక్టర్ తయారీపై కూడా పెట్టుబడులు పెడుతోందని చెప్పారు. ఈ ఏడాది ఇప్పటివరకు భారత ఈక్విటీ మార్కెట్ ప్రధాన సూచీలు దాదాపు 12 శాతం పడిపోయాయి. అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతోంది. అయినా విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్ నుంచి భారీగా నిధులను వెనక్కి తీసుకుంటున్నారు. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డీఎల్) గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది ఇప్పటివరకు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు) భారత ఈక్విటీల్లో 33 బిలియన్ డాలర్లకు పైగా విలువైన షేర్లను విక్రయించారు. అక్టోబర్ 16న మాత్రం వరుసగా 15 సెషన్ల పాటు విక్రయాలు జరిపిన తర్వాత ఎఫ్ఐఐలు మళ్లీ నికర కొనుగోలుదారులుగా మారారు. ఆ రోజు సుమారు రూ.1,166 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. మరోవైపు, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు (డీఐఐలు) 45 సెషన్ల కొనుగోళ్ల పరంపరను ముగించి, సుమారు రూ.3,661 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

గాంధీ, నెహ్రూ, యాదవ్‌ల నాయకత్వం మాకొద్దు

ఢిల్లీ: ముస్లిం సమాజానికి ఇకపై గాంధీ, నెహ్రూ లేదా యాదవ్ కుటుంబాల నాయకత్వం అవసరం లేదని, సమాజంలో నుంచే సొంతంగా నాయకులు ఎదగాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ముస్లింలు ఎవరికీ బానిసలు కాదని, సంప్రదాయ పార్టీలను అనుసరించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కొంతమంది ఇప్పటికీ ఇతర పార్టీలకు మద్దతు ఇవ్వాలని సలహా ఇస్తున్నారని, వారిలో నెహ్రూ లేదా గాంధీ వంటి వారు పుట్టుకొస్తారని ఆశిస్తున్నారని ఒవైసీ విమర్శించారు. "ఇతరులకు మద్దతివ్వమని వారు చెబుతారు, కానీ మీరే నాయకులుగా మారాలని నేను చెబుతున్నాను. ఇదే వారికి, ఒవైసీకి ఉన్న తేడా" అని ఆయన అన్నారు. ఇతర వర్గాలతో సమానంగా ప్రతిభ, సామర్థ్యాలు ఉన్నప్పటికీ, ప్రధాన రాజకీయ పార్టీలు ముస్లిం యువతను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నాయని, వారికి సరైన రాజకీయ వేదికను కల్పించడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముస్లిం యువత, అణగారిన వర్గాల గొంతుకను వినిపించేందుకు, వారికి రాజకీయ వేదికను అందించేందుకే ఎంఐఎం పార్టీ పనిచేస్తోందని ఒవైసీ తెలిపారు. యువత ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా, స్వతంత్రంగా తమ నాయకత్వాన్ని నిర్మించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఒవైసీ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

ట్రంప్ దెబ్బ: సగానికి పడిపోయిన అమెరికాకు వలసలు..

ఢిల్లీ: అమెరికాలో ట్రంప్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కఠినమైన వీసా నిబంధనల కారణంగా చట్టబద్ధమైన వలసలు ఒక్కసారిగా సగానికి పడిపోయాయి. 2025 చివరలో తీసుకువచ్చిన ఈ కొత్త విధానాల వల్ల ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికాకు వచ్చే వలసదారుల సంఖ్య గణనీయంగా తగ్గింది. ప్రభుత్వ డేటాను విశ్లేషించిన 'న్యూయార్క్ టైమ్స్' కథనం ప్రకారం ఈ పరిణామం అనేక దేశాల పౌరులపై తీవ్ర ప్రభావం చూపింది. ట్రంప్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ నెలకు సగటున 52,000 ఇమ్మిగ్రెంట్ వీసాలను జారీ చేసేది. ఈ వీసాలు పొందిన వారికి గ్రీన్ కార్డులు, శాశ్వత నివాస హోదా లభిస్తాయి. కానీ, కొత్త ఆంక్షల తర్వాత ఈ ఏడాది ఫిబ్రవరిలో కేవలం 26,000 వీసాలు మాత్రమే జారీ అయ్యాయి. ఇది ఏకంగా 50 శాతం తగ్గుదలను సూచిస్తోంది. తాజా నిబంధనల వల్ల 91 దేశాల నుంచి పౌరులు అమెరికాకు వలస రావడం దాదాపు అసాధ్యంగా మారింది. మరో 61 దేశాల వారికి అందుబాటులో ఉన్న వీసాల సంఖ్యను కూడా గణనీయంగా తగ్గించారు. ఈ ఆంక్షల ప్రభావం ముఖ్యంగా ఆఫ్రికా, మధ్యప్రాచ్య దేశాలపై తీవ్రంగా పడింది. ముస్లిం-మెజారిటీ దేశాల నుంచి వలసలు 90 శాతానికి పైగా క్షీణించాయి. ప్రాంతాల వారీగా చూస్తే.. సెంట్రల్ ఆసియా నుంచి వలసలు 99%, ఆఫ్రికా నుంచి 89%, తూర్పు యూరప్ నుంచి 84%, పశ్చిమాసియా నుంచి 81% మేర తగ్గాయి. అయితే, ఈ ఆంక్షల నుంచి కెనడా, మెక్సికో దేశాలకు మినహాయింపు లభించింది. కెనడా నుంచి వలసలు 142 శాతం, మెక్సికో నుంచి 17 శాతం పెరగడం గమనార్హం. భద్రతాపరమైన తనిఖీలను కఠినతరం చేయడం, వలసదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆధారపడే అవకాశాలను అంచనా వేయడానికే ఈ ఆంక్షలు విధించినట్లు ట్రంప్ ప్రభుత్వం చెబుతోంది. కేవలం ఇమ్మిగ్రెంట్ వీసాలు మాత్రమే కాకుండా, విద్యార్థులు, పర్యాటకులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలకు ఇచ్చే నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాల జారీ కూడా తగ్గిందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

హింసా రాజకీయాలతో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుంది

అమరావతి: ఎక్కడున్నాడో తెలియకుండా దావూద్ ఇబ్రహీం తన మాఫియా సామ్రాజ్యాన్ని నడిపిస్తుంటాడని, ప్రస్తుతం గొడ్డలి పార్టీ అధ్యక్షుడు కూడా అదే తరహాలో బెంగళూరులో ఉంటూ రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్నాడని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే, గొడ్డలి పార్టీ మాత్రం ఇప్పటికీ వినాశనానికే పనిచేస్తోందని ఆయన విరుచుకుపడ్డారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. కొలంబియాకు చెందిన డ్రగ్ లార్డ్ పాబ్లో ఎస్కోబార్ మనస్తత్వం, గొడ్డలి పార్టీ అధ్యక్షుడి మనస్తత్వం ఒకటేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, ప్రస్తుత ఎన్నికల్లోనూ గొడ్డలి పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని అన్నారు. ఈ మేరకు కొన్ని వీడియోలను సీఎం మీడియాకు ప్రదర్శించారు. గొడ్డలి పార్టీ నేరస్థులను తయారు చేసే ఫ్యాక్టరీలా మారిపోయిందని, హింస ఆ పార్టీ డీఎన్ఏలోనే ఉందని ధ్వజమెత్తారు. "గత ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఉన్న పార్టీలను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారు. పులివెందులలో కనీసం నామినేషన్ వేయనీయని పరిస్థితి కల్పించారు. కానీ నేడు కుప్పం, పిఠాపురం, పులివెందులలో కూడా వైసీపీ సహా అన్ని పార్టీలు స్వేచ్ఛగా నామినేషన్లు వేశాయి. ఇదే ప్రజాస్వామ్యానికి, నియంతృత్వానికి ఉన్న తేడా" అని చంద్రబాబు వివరించారు. గతంలో అధికార దుర్వినియోగంతో స్థానిక ఎన్నికల్లో అడ్డగోలుగా ఏకగ్రీవాలు చేయించుకున్నారని సీఎం ఆరోపించారు. వారి హయాంలో 24 శాతం ఎంపీటీసీ, 19 శాతం జెడ్పీటీసీ స్థానాలు ఏకగ్రీవమయ్యాయని, అదే 2014లో తమ ప్రభుత్వ హయాంలో ఎంపీటీసీ ఏకగ్రీవాలు 2 శాతం, జెడ్పీటీసీలు కేవలం 0.09 శాతంగానే ఉన్నాయని గణాంకాలతో సహా వివరించారు. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థుల ఇళ్లల్లో దొంగతనంగా మద్యం బాటిళ్లు పెట్టించి, వారిని అనర్హులుగా ప్రకటించేందుకు ప్రత్యేక చట్టం కూడా తెచ్చారని గుర్తుచేశారు. హింస ఏ రూపంలో ఉన్నా అభివృద్ధికి ఆటంకమని చంద్రబాబు అన్నారు. "ఫ్యాక్షనిజం కారణంగా రాయలసీమ 70 ఏళ్లు నష్టపోయింది. నక్సలిజం వల్ల ఎందరో మంచి నాయకులను కోల్పోయాం. నాడు నక్సలిజం వదిలి జనజీవన స్రవంతిలో కలవాలని మేం పిలుపునిస్తే, సీతక్క వంటి వారు రాజకీయాల్లోకి వచ్చారు. హింసను నా జీవితంలో ఎప్పుడూ ప్రోత్సహించలేదు.. నా జీవితంలోనూ హింస లేదు.. కానీ నేరస్థులను, రౌడీలను చూసి పారిపోను. వారిని అణచివేస్తే కక్ష పెట్టుకుంటారని తెలుసు, కానీ ఆ బెదిరింపులకు భయపడను" అని స్పష్టం చేశారు. వైఎస్ వివేకానంద రెడ్డిని హత్య చేసి ఆ నెపాన్ని తనపై నెట్టారని, ఇప్పుడు కూడా గొడ్డలి పార్టీ చేస్తున్న హింసకు తనను బాధ్యుణ్ణి చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాబోయే 20 ఏళ్లు రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత కీలకమని, అనుభవజ్ఞుడైన రాజకీయ నాయకుడిగా ప్రజలకు వాస్తవాలు వివరించడం తన బాధ్యత అని చంద్రబాబు తెలిపారు. ప్రజాస్వామ్య పునాదులను పటిష్టం చేసేందుకు, హింసను అరికట్టేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత..
ప్రభుత్వానికి హెచ్చరిక

హైదరాబాద్: తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నవంబర్ నెలాఖరు నాటికి ప్రాణహిత నీటిని మళ్లించేందుకు వెంటనే కాఫర్‌డ్యామ్‌ను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో కన్నెపల్లి పంప్‌హౌస్ వద్దే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కరవు పరిస్థితుల్లోనూ అందుబాటులో ఉన్న నీటిని రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆమె విమర్శించారు. మేడిగడ్డను ఒక భూతంగా చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచించారు. తమ పార్టీ కేవలం విమర్శించడానికే పరిమితం కాలేదని, ప్రభుత్వానికి పరిష్కార మార్గాలు కూడా సూచిస్తోందని తెలిపారు. టీవీల్లో కనిపించడం కోసం కాకుండా, ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలనే ఉద్దేశంతోనే తాము పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం తమ సూచనలను సీరియస్‌గా తీసుకుని రైతుల ప్రయోజనాల కోసం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ధ్వంసం చేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టండి..

అమరావతి: ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని, వారిని ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తిరుపతి జిల్లా, పుల్లంపేట మండలం అనంతసముద్రం-పాపక్కగారిపల్లె గ్రామాల మధ్య కొత్తగా నిర్మించిన రోడ్డును వైసీపీ నేత ధ్వంసం చేసిన ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని, ధ్వంసమైన రోడ్డుకు అయిన ఖర్చును వారి నుంచే వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో భాగంగా వారం రోజుల క్రితమే రూ.4.75 కోట్ల వ్యయంతో ఈ గ్రావెల్ రోడ్డును నిర్మించారు. అయితే, వైసీపీకి చెందిన సుబ్బారెడ్డి అనే వ్యక్తి, వెంకటసుబ్బారెడ్డి అనే మరో వ్యక్తి సహాయంతో ట్రాక్టర్‌తో రోడ్డును దున్ని సుమారు 100 మీటర్ల మేర ధ్వంసం చేశారు. గ్రామస్థులు అందించిన సమాచారంతో అధికారులు ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సోమవారం ఈ విషయంపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. ప్రజల సౌకర్యార్థం ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం క్షమించరాని నేరమని ఆయన అన్నారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వైసీపీ నేత సుబ్బారెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ధ్వంసం వల్ల కలిగిన నష్టాన్ని అంచనా వేసి, నిందితులపై రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించి ఆ మొత్తాన్ని వారి నుంచే రాబట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ దుర్మార్గపు చర్యకు పాల్పడిన వ్యక్తులతో పాటు వారి వెనుక ఉన్న శక్తులను కూడా చట్టం ముందు నిలబెట్టాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. నిందితులను ఈరోజు సాయంత్రంలోగా అరెస్టు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తామని అధికారులు ఉప డిప్యూటీ సీఎంకు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే వారి వివరాలను ప్రజలందరికీ తెలిసేలా బహిర్గతం చేయాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు.

అల్లూరి ఏజెన్సీలో 50 నుంచి
60 శాతం స్థానాల్లో పోటీ చేస్తాం: నాగబాబు

అమరావతి: జనసేన పార్టీ ఎమ్మెల్సీ, ఏపీ గ్రీన్ సొసైటీ చైర్మన్ కొణిదెల నాగబాబు రాబోయే ఎన్నికల సీట్లపై కీలక వ్యాఖ్యలు చేశారు. అల్లూరి ఏజెన్సీ ప్రాంతంలోని దాదాపు 50 నుంచి 60 శాతం సీట్లలో జనసేన పోటీ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అరకులో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగబాబు, పార్టీ శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. జనసేన పార్టీకి అరకు ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందని, గిరిజనుల సమస్యల పరిష్కారానికి తమ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంపై పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారని, మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ఇప్పటికే కోట్లాది రూపాయలతో పవన్ పునాదులు వేశారని గుర్తుచేశారు. గిరిజనుల పురోగతికి ఇంకా ఎంతో చేయాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మిత్రపక్షాల మధ్య సీట్ల సర్దుబాటుపై చర్చలు జరుగుతున్న నేపథ్యంలో, ఏజెన్సీ ప్రాంతంలోని సీట్లపై నాగబాబు చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ ప్రకటనతో ఏజెన్సీలో సీట్ల పంపకాలపై జనసేన తన వైఖరిని పరోక్షంగా స్పష్టం చేసినట్లుగా భావిస్తున్నారు.

రోడ్డు వేస్తే ట్రాక్టర్ తో దున్నేశారు..
ఇదేం పైశాచిక ఆనందం?: చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యర్థి పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ ప్రభుత్వం వేసిన రోడ్డును కొందరు ట్రాక్టర్‌తో దున్నేశారని, ఇది వారి పైశాచిక ఆనందానికి, ఉన్మాదానికి నిదర్శనమని తీవ్రంగా మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఉండవల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఈరోజు టీవీలో చూశాను. మేం రోడ్లు వేస్తే, ఆ రోడ్డును ట్రాక్టర్‌తో దున్నేశారు. ఇది భరించలేక చేస్తున్నారా, లేక ఉన్మాదమో, పైశాచిక ఆనందమో నాకు అర్థం కావడం లేదు" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఓవైపు తాము అభివృద్ధి, జవాబుదారీ పాలన అందిస్తుంటే, మరోవైపు కొందరు విధ్వంసానికే ప్రాధాన్యమిస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం 55 రకాల సేవలను అందిస్తోందని, ఆర్టీసీ బస్సులు, ఆసుపత్రులు, అన్నా క్యాంటీన్లు, రేషన్ షాపుల వరకు ప్రతి సేవపైనా ప్రజల అభిప్రాయం తీసుకుంటున్నామని తెలిపారు. ఐవీఆర్ఎస్, క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్‌బ్యాక్ సేకరించి, అధికారుల పనితీరును సమీక్షిస్తున్నామని అన్నారు. నియోజకవర్గ స్థాయి సమావేశాల్లో అధికారుల ముందే వారి పనితీరుపై ప్రజల అభిప్రాయాలను చదివి వినిపిస్తూ, తప్పు చేస్తే సహించేది లేదని హెచ్చరిస్తున్నామని, ఇంతకంటే జవాబుదారీతనం ఎక్కడా ఉండదని స్పష్టం చేశారు. రాజకీయ విధ్వంసం కారణంగా కోల్పోయిన 'బ్రాండ్ ఏపీ'ని మళ్లీ పునరుద్ధరించి, పెట్టుబడులకు రాష్ట్రాని నంబర్ వన్ గమ్యస్థానంగా తీర్చిదిద్దామని చంద్రబాబు అన్నారు. గత రెండున్నర ఏళ్లలో రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, ఇవి పూర్తయితే 20 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రెండేళ్లలో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా త

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెడ్డి

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ, వాహన పూజలు.

జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరుపున విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్మూడ్ రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజలు, ఎం.టి. విభాగంలో వాహన పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేక పూజలు నిర్వహించి, జిల్లా ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు విద్య, ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ విజయపథంలో ముందుకు సాగాలని కోరుకున్నారు. ప్రజలందరూ పరస్పర ప్రేమాభిమానాలతో, సోదరభావంతో పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్మూడ్ రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ నిర్వహించి, విధి నిర్వహణలో కీలక పాత్ర పోషించే ఆయుధాలకు సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. శక్తికి, ధైర్యానికి, విజయానికి ప్రతీకగా నిలిచే దుర్గామాతను ప్రార్థిస్తూ, పోలీస్ సిబ్బంది ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ఎం.టి. విభాగంలో పోలీస్ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, అత్యవసర సమయాల్లో సత్వర సేవలు అందించడంలో పోలీస్ వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు.విజయదశమి పండుగ పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు కూడా సుఖసంతోషాలు, ఆరోగ్యం, విజయాలను అందించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.ప్రజల సహకారంతో నల్లగొండ జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టంగా కొనసాగిస్తూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్పీ సీఐ నాగరాజు, డీసీఆర్బీ సీఐ శ్రీను నాయక్, నల్లగొండ వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్ఐలు సంతోష్, శ్రీను, నరసింహ, సురప్ప నాయుడు, హరిబాబు, కళ్యాణ్ రాజ్ తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తోటి ఉద్యోగి కుటుంబానికి టీఎన్జీఓఎస్

నల్గొండ జిల్లా సంఘం అండ ఆర్థిక సహాయం అందజేత

నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : చండూరు మండలం పుల్లెముల గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి శ్రీపతి అంజయ్య మృతి చెందడం పట్ల నల్గొండ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్, టీఎన్జీఓఎస్ జిల్లా అధ్యక్షులు నాగిళ్ల మురళి గారు, జిల్లా కార్యదర్శి శేఖర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అంజయ్య పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి అండగా నిలుస్తూ టీఎన్జీఓఎస్ నల్గొండ జిల్లా సంఘం తరపున రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఉద్యోగుల కష్టసుఖాల్లో తోడుగా నిలవడమే సంఘం ప్రధాన లక్ష్యమని, బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.అదేవిధంగా, నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రావు , అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి, మృతుడు శ్రీపతి అంజయ్య కుటుంబానికి న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని టీఎన్జీఓఎస్ నాయకత్వం విజ్ఞప్తి చేసింది. కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వ నిబంధనలు, అర్హతల మేరకు కుటుంబ సభ్యుల్లో ఒకరికి అవుట్‌సోర్సింగ్ లేదా ఇతర తగిన ఉద్యోగ అవకాశం కల్పించి ఆ కుటుంబానికి భరోసా కల్పించాలని కోరింది.ఈ కార్యక్రమంలో చండూరు ఎంపీడీఓ , కనగల్ ఎంపీడీఓ , పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.తోటి ఉద్యోగి కుటుంబానికి అండగా నిలిచిన టీఎన్జీఓఎస్ నల్గొండ జిల్లా సంఘం నాయకత్వం మానవతా దృక్పథాన్ని పలువురు అభినందించారు.మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

పోలీస్ ఆయుధ పూజలు - ప్రజల రక్షణే లక్ష్యమన్న ఎస్పీ శబరీష్

లోకల్ గైడ్ అక్టోబర్,19, మహబూబాబాద్ : విజయదశమి వేడుకల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఆయుధ పూజలు, వాహన పూజలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్మూడ్ రిజర్వ్ విభాగంలో ఆయుధాలకు, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ (ఎం.టి.) విభాగంలో పోలీస్ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్ తన సతీమణి స్నేహా శబరీష్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విజయదశమి ధర్మానికి, ధైర్యానికి, విజయానికి ప్రతీక అని, దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల రక్షణే లక్ష్యంగా ఆయుధాలకు పూజలు నిర్వహించామని, పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో మరింత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. పోలీస్ వాహనాలను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుతూ, నేరాల నియంత్రణ, అత్యవసర సేవల్లో సమర్థవంతంగా వినియోగించాలని సిబ్బందికి సూచించారు. ప్రజల సహకారంతో జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షిస్తూ మెరుగైన పోలీస్ సేవలు అందిస్తామని తెలిపారు. ఈ పూజా కార్యక్రమం పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, విజయాలను తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు.

బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపిన మహిళా ఉద్యోగులు - న్యాయం చేయాలని డిమాండ్

లోకల్ గైడ్ అక్టోబర్ 19 మహబూబాబాద్ : చీనీవీ ఉద్యోగుల నిరవధిక సమ్మె ఏడవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు ధర్నా ప్రాంగణంలో బతుకమ్మ ఆడుతూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. బతుకమ్మ ఆట ద్వారా తమ సమస్యలను, ఆవేదనను వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తమ గోడును ఆలకించి న్యాయం చేయాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, ఉద్యోగులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. “మా హక్కుల సాధన కోసం మా పోరాటం ఆగదు -- మా ఐక్యతే మా బలం” అని ఉద్యోగులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమాకర్, శ్రీకాంత్, చందు, వినోద్, లక్ష్మణ్, రాజ్ కుమార్, సౌమిత్, జ్యోతి, భాగ్యమ్మ, అరుణ జ్యోతి, కటాక్షమి, శేషాద్రి, హిమాకర్, నితిన్, వెంకటేష్, నవీన్ తదితర చీనీవీ ఉద్యోగులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న ఆదివాసీలు

గ్రామస్థాయి నుంచి ఆదివాసి కమిటీల బలోపేతం

ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆదివాసీ చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : ఆదివాసీలు కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా వెన్ను దన్నుగా ఉంటారని ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆదివాసీ చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు.నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సంఘటన్ సృజన్ లో భాగంగా రాష్ట్రస్థాయి ఆదివాసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఆదివాసీలను బలోపేతం చేసే దిశగా సంఘటన్ సమావేశం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.సమావేశానికి రాష్ట్రంలోని ఆదివాసీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారని పేర్కొన్నారు. వీరిని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు పంపించి 33 జిల్లాలలో జిల్లా కమిటీలను ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ఈ కమిటీలు కృషి చేస్తాయని పేర్కొన్నారు.గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కమిటీలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రానున్న హైదరాబాద్-రంగారెడ్డి, ఖమ్మం-వరంగల్- హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో సామ రామ్మోహన్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డిల గెలుపు కోసం కృషి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ముందుకు పోతున్నామని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 75 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని విమర్శించారు. బిజెపి మతాల పేరుతో రాజకీయం చేస్తుందని ఆరోపించారు. ఈ రెండు పార్టీల వలన ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా సంక్షేమ పథకాలతో ముందుకు పోతుంటే ప్రతిపక్షాలు గ్లోబల్ ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ బడ్జెట్ 26 వేల కోట్లు ఉండగా ఇప్పుడు 36వేల కోట్లకు చేరిందని అన్నారు. అయినప్పటికీ ఆ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఏ అభివృద్ధి చేసినా అది కాంగ్రెస్ ప్రభుత్వం వలనే సాధ్యమైందని అన్నారు. ఈనెల 23న సీఎం రేవంత్ రెడ్డి తో ఆదివాసి సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన దిశా నిర్దేశకం చేస్తారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆదివాసి వైస్ చైర్మన్ లింగం నాయక్, హనుమంతు నాయక్, మోహన్ ,గణేష్, శ్రీనివాస్, చంద్రకళ, మల్లికార్జున్, మల్లీశ్వరి నాయక్, కోట్య నాయక్, తిరుమల నాయక్, తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ ఘటనల్లో నిందితులను పట్టుకోవడంలో కాటారం సీఐ దిట్ట

అత్యాధునిక సాంకేతికత, పక్కా ప్రణాళికతో కేసుల ఛేదింపు

శాంతి భద్రతల పరిరక్షణలో సత్తా చాటుతున్న వైనం

లోకల్ గైడ్, కాటారం : కాటారం సబ్-డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో కాటారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దిట్ట అని పేరు తెచ్చుకున్నారని పోలీసు వర్గాలు, స్థానిక ప్రజలు కొనియాడుతున్నారు. ఎలాంటి క్రైమ్ ఘటన జరిగినా వెంటనే స్పందించడం, పక్కా ప్రణాళికతో దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకోవడంలో ఆయన ప్రత్యేక శైలి కనిపిస్తుందని అంటున్నారు.

ఆధారాల సేకరణలో పక్కా ప్రణాళిక..

ఏదైనా నేరం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకోవడం, ఆధారాలను శాస్త్రీయంగా సేకరించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుల కదలికలను గుర్తించడం ఆయన ప్రత్యేకతగా చెబుతున్నారు.

సంచలన కేసుల ఛేదింపులో సత్తా...

గతంలో సంచలనం సృష్టించిన భూ వివాద హత్య కేసు, కాటారం మండలంలో జరిగిన చిగురు గణేష్ పై హత్యాయత్నం కేసులో నిందితులను తక్కువ సమయంలోనే పట్టుకుని శభాష్ అనిపించుకున్నారు. పాత నేరస్తులపై నిఘా, నిత్యం పెట్రోలింగ్, ప్రజల నుండి సమాచార సేకరణతో ఆ కేసులను త్వరితగతిన పరిష్కరించారు.

జడల అశోక్ కేసులో 20 మందిపై విచారణ

తాజాగా మహాముత్తారం మండలం అజంనగర్ శివారు నిమ్మగూడెం అడవిలో జరిగిన జడల అశోక్ మృతి ఘటన పోలీసులకు సవాల్ గా మారింది. పోడు భూముల విషయంలో అడవికి వెళ్లిన క్రమంలో వేటగాళ్లు అమర్చిన విద్యుత్ వైర్లకు తగిలి అశోక్ మృతి చెందడం, ఆ తర్వాత మృతదేహాన్ని నిందితులు మాయం చేయడంతో కేసు మిస్టరీగా మారింది. అయితే సీఐ దాదాపు 20 మంది అనుమానితులను విచారించి, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ ను రంగంలోకి దించి అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టి మృతదేహం ఆచూకీని కనుగొని కేసును ఛేదించారు.

అక్రమాలపై ఉక్కుపాదం...

గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచి అక్రమంగా తరలిస్తున్న వారిని పట్టుకోవడంతో పాటు, యువత చెడుదారి పట్టకుండా స్కూళ్లు, కాలేజీల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఆలయాల్లో, ఇళ్లల్లో జరిగిన చోరీ కేసులను సీసీ ఫుటేజీ, వేలిముద్రల ఆధారంగా ఛేదించి, చోరీ సొత్తును బాధితులకు అప్పగించారు. అక్రమ ఇసుక, అక్రమ మద్యంపై దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన...

విద్యార్థుల్లో ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రత, డ్రగ్స్ వల్ల అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నారు. పెరుగుతున్న సైబర్ మోసాలపై ప్రత్యేక దృష్టి సారించి రైతులు, మహిళలు, యువత కూశా మోసాలు, లోన్ యాప్ మోసాలు, ఫేక్ కాల్స్ బారిన పడకుండా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్ కు కాల్ చేయాలని సూచిస్తున్నారు. సెల్ ఫోన్ టవర్ లొకేషన్, సీసీ ఫుటేజీ, కాల్ డేటా వంటి అత్యాధునిక సాంకేతికతతో పక్కా ఆధారాలతో కేసులను కోర్టులో నిలబెట్టడంలో సక్సెస్ అవుతున్నారని, ఆయన పనితీరుతో కాటారం సబ్-డివిజన్ లో నేరాల రేటు తగ్గిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,

సేవలకు ప్రశంసలు...

కాటారం నుండి బదిలీపై వెళ్లిన సీఐ ఈ. నాగార్జున రావు సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్న ఆయన బదిలీ పట్ల కాటారం ప్రజలు, పోలీసు సిబ్బంది అభిమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడుతూ, కొత్త ప్రాంతంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నారు.

రామకృష్ణ అన్న ఆధ్వర్యంలో అట్టహాసంగా బతుకమ్మ సంబరాలు

కుటుంబ సభ్యులతో కలిసి కన్నుల పండువగా వేడుకలు.. బతుకమ్మ పాటలు, దాండియా నృత్యాలతో మార్మోగిన ప్రాంగణం

సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ వేడుకలు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను రామకృష్ణ అన్న ఆధ్వర్యంలో ఆయన కుటుంబ సభ్యులు అత్యంత వైభవంగా, అట్టహాసంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, మహిళలు, ఆడబిడ్డలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో బతుకమ్మ సంబరాలు కన్నుల పండువగా సాగాయి. పూల పండుగ ప్రత్యేకతను చాటుతూ, తెలంగాణ ఆడపడుచుల సంప్రదాయాలకు అద్దం పట్టేలా నిర్వహించిన ఈ వేడుకలు అందరిలో ఆనందోత్సాహాలను నింపాయి. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, మహిళల ఆటపాటలు, కోలాహలంతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది.రామకృష్ణ అన్న కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ రకాల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను మధ్యలో ఉంచి, వాటి చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ, లయబద్ధంగా అడుగులు వేస్తూ సంబరాలు జరుపుకున్నారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుచేసుకుంటూ మహిళలు ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఆటపాటలతో హోరెత్తిన బతుకమ్మ సంబరాలు బతుకమ్మ పాటలతో వేడుకల ప్రాంగణం మార్మోగింది. మహిళలు బృందాలుగా ఏర్పడి బతుకమ్మ పాటలు పాడుతూ సంప్రదాయ నృత్యాలు చేశారు. పండుగలోని ఆధ్యాత్మికతను, ప్రకృతితో ముడిపడిన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా పూల బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో కొలుస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయులు ఒకేచోట చేరి ఆనందాన్ని పంచుకోవడంతో వేడుకలు మరింత ప్రత్యేకంగా మారాయి.బతుకమ్మ పండుగ కేవలం పూలను పేర్చి పూజలు చేసే వేడుక మాత్రమే కాకుండా, మహిళల ఐక్యతకు, కుటుంబ బంధాలకు, సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఈ సంబరాలు మరోసారి చాటిచెప్పాయి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ వేడుకల్లో భాగస్వాములై ఉత్సాహంగా గడిపారు. మహిళలు తమ సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేస్తూ, బతుకమ్మ పాటల ద్వారా తెలంగాణ వైభవాన్ని చాటిచెప్పారు.దాండియా నృత్యాలతో ప్రత్యేక ఆకర్షణబతుకమ్మ సంబరాల్లో భాగంగా నిర్వహించిన దాండియా నృత్యాలు వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చాయి. మహిళలు ఉత్సాహంగా దాండియా ఆడుతూ సందడి చేశారు. సంప్రదాయ బతుకమ్మ పాటలతో పాటు దాండియా నృత్యాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంగీతానికి అనుగుణంగా లయబద్ధంగా అడుగులు వేస్తూ మహిళలు చేసిన నృత్యాలు అక్కడికి వచ్చిన వారిని ఆకట్టుకున్నాయి. పండుగ వాతావరణం అంతటా ఆనందం, ఉత్సాహం వెల్లివిరిసింది.ఈ సందర్భంగా బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యులు, ఆత్మీయులు సుఖసంతోషాలతో ఉండాలని, అందరికీ అమ్మవారి ఆశీస్సులు లభించాలని భక్తులు ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పలువురు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం మహిళలు సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ సంబరాలను కొనసాగిస్తూఒకరికొకరుశుభాకాంక్షలుతెలుపుకున్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మతెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెప్పే పండుగల్లో బతుకమ్మకు విశిష్టమైన స్థానం ఉంది. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను దేవతా స్వరూపంగా భావించి మహిళలు జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంతో విడదీయలేని అనుబంధాన్ని కలిగి ఉంది. బతుకమ్మ వేడుకల ద్వారా మహిళలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకుంటూ, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతోఆత్మీయతనుపంచుకుంటారు.రామకృష్ణ అన్న ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు కూడా ఇదే స్ఫూర్తిని చాటిచెప్పాయి. కుటుంబ సభ్యులు, ఆడబిడ్డలు, భక్తులు, ఆత్మీయుల భాగస్వామ్యంతో వేడుకలు ఘనంగా సాగాయి. సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ, భక్తి భావంతో పాటు ఆటపాటలు, నృత్యాలతో నిర్వహించిన ఈ వేడుకలు పాల్గొన్న వారందరికీ మధురానుభూతులను అందించాయి.మొత్తంగా రామకృష్ణ అన్న కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని ప్రతిబింబిస్తూ, ఆడబిడ్డల ఆనందోత్సాహాల నడుమ అంగరంగ వైభవంగా ముగిశాయి. పూల సోయగాలు, బతుకమ్మ పాటలు, దాండియా నృత్యాలు, ప్రత్యేక పూజలతో ఈ వేడుకలు అందరి మనసులను ఆకట్టుకున్నాయి.

భగవాన్ దాస్ కాలనీలో పెన్షనర్ల సంఘం నాయకులకు ఘన సత్కారం

భద్రాచలం, అక్టోబర్ 19 : లోకల్ గైడ్ న్యూస్ : సద్దుల బతుకమ్మ వేడుకల ముగింపు సందర్భంగా ఆదివారం రాత్రి భద్రాచలంలోని భగవాన్ దాస్ కాలనీలో శరన్నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి. ప్రసాద్‌లను మహిళా కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు ఘనంగా సత్కరించారు. అమ్మవారి కండువాలు, శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా కుంజా ధర్మారావు, కుంజా సంతోష్, ముగడ హరనాథ్, 17వ వార్డు సభ్యురాలు సున్నం భూలక్ష్మి, భూక్య రంగా, భూక్య పండు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అసోసియేషన్ డివిజన్ కమిటీ నాయకులు డి. కృష్ణమూర్తి, చంద్ర సుబ్బయ్య చౌదరి, టి. శివప్రసాద్, గోర్స మురళీకృష్ణ, పంపన సత్యనారాయణ, ఎం. హరినాథ్‌లను సైతం శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం కుంజా సంతోష్ మాట్లాడుతూ, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి తోడ్పడటంతో పాటు వృద్ధాశ్రమాల్లోని వృద్ధులకు, అనాథలకు అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. శ్రీరామనవమి, ముక్కోటి తదితర పర్వదినాల సందర్భంగా సుదూర ప్రాంతాల నుంచి భద్రాచలానికి వచ్చే భక్తులకు పులిహోర, మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లు, పుచ్చకాయ ముక్కలు, వడపప్పు, పానకం పంపిణీ చేస్తూ సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగించాలని కోరారు. తమను ఘనంగా సత్కరించిన మహిళా మండలి కమిటీ సభ్యులకు, కుంజా ధర్మారావు, కుంజా సంతోష్ తదితర పెద్దలకు అసోసియేషన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, మహిళా మండలి కమిటీ సభ్యులతో పాటు ఫారెస్ట్ శాఖకు చెందిన రామకృష్ణ, హరిబాబు, కాంగ్రెస్ నాయకులు జిందా, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రెండెన్న

పేద విద్యార్థిని ఉన్నత చదువులకు దాతల సహకారంతో మీకోసం మేమున్నాం టీం ఆర్థిక సాయం

చర్ల, లోకల్ గైడ్ న్యూస్ : ప్రతిభ కలిగిన పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థికంగా అండగా నిలవాలనే లక్ష్యంతో 'మీకోసం మేమున్నాం టీం' సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. చర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన కెంబసర్తి నర్సింహారావు, నాగమణి దంపతుల కుమార్తె హర్షితకు ఉన్నత చదువుల కోసం దాతలు మరోసారి ఆర్థిక సహాయం అందించారు. హర్షిత 2024--25 విద్యా సంవత్సరంలో చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి 1000 మార్కులకు 894 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అనంతరం బీఎస్సీ నర్సింగ్ కోర్సులో చేరిన ఆమెకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో 'మీకోసం మేమున్నాం టీం'ను ఆశ్రయించింది. దీంతో లయన్ నీలి ప్రకాష్ స్పందించి నాలుగేళ్ల గ్రాడ్యుయేషన్ ఫీజులో తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా 2025--26 విద్యా సంవత్సరానికి రూ.30,000 ఆర్థిక సహాయం అందించారు. తాజాగా 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి డాక్టర్ గూడూరి సుదర్శన్ రూ.10,000, ఆలెం రాజు వర్మ రూ.10,000, పరుచూరి అర్జున్ రూ.3,500 చొప్పున మొత్తం రూ.23,500 ఆర్థిక సహాయం అందించారు. ఈ మొత్తాన్ని సోమవారం ఉదయం 11 గంటలకు ఎంఈఓ పరిటాల వెంకట రమణ చేతుల మీదుగా హర్షితకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎంఈఓ పరిటాల వెంకట రమణ మాట్లాడుతూ, ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకు వస్తున్న దాతలను అభినందించారు. ఇలాంటి ప్రజోపయోగ సేవా కార్యక్రమాలను మరిన్ని చేపట్టి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జవ్వాది సతీష్, దొడ్డి సూరిబాబు, బీవీ ప్రతాప్, కవ్వాల రాము, రామ్మోహన్, విద్యార్థిని తల్లిదండ్రులు, గుద్దేటి బాలు తదితరులు పాల్గొన్నారు.

యశోద ఫౌండేషన్ ఆశ్రమ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ : సమాజంలో ఆదరణకు నోచుకోని వృద్ధులు, అనాథలు, దివ్యాంగులకు ఆశ్రయం కల్పించడం గొప్ప సేవా కార్యక్రమమని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. భద్రాచలం పట్టణంలోని కొత్త ఎల్పీఎస్ కార్యాలయం ఎదురుగా, కర్ర డిపో వద్ద యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆశ్రమ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సోమవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే అభినందించారు. మానవత్వం, సేవాభావంతో సమాజంలోని నిరుపేదలు, అభాగ్యులకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆశ్రయం అవసరమైన వృద్ధులు, అనాథలు, దివ్యాంగులకు అండగా నిలుస్తూ ఇటువంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం

-- ముఖ్యమంత్రి సహాయ నిధితో బాధిత కుటుంబాలకు భరోసా

లోకల్ గైడ్ అక్టోబర్ 19 మహబూబాబాద్ : మహబూబాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ మాట్లాడుతూ... "పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోంది. వైద్యం కోసం అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం వారికి ఎంతో ఊరటనిస్తుంది. అర్హులైన ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వ పథకాలు, సంక్షేమ ఫలాలు చేరాలనే లక్ష్యంతో మా ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రజల కష్టాలను గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా సహాయం అందించడం ప్రజా ప్రభుత్వ బాధ్యత. మహబూబాబాద్ పట్టణ అభివృద్ధితో పాటు పట్టణ ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే మురళి నాయక్ , ఎంపీ శ్రీ బలరాం నాయక్ గారితో కలిసి నిరంతరం కృషి చేస్తాం. పట్టణంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ, వారికి అందాల్సిన ప్రయోజనాలు చేరేలా మా వంతు బాధ్యతగా పనిచేస్తాం" అని చైర్ పర్సన్ పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్యా దాల్ సింగ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్లు, నీరుటి లక్ష్మీనారాయణ, బొల్లు రాజు, సాల్వాయి దిలీప్, గాడి పెళ్లి చరణ్, మహబూబాబాద్ మండల అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, గూడూరు మండల అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు చిట్టి వెంకన్న గౌడ్, జిల్లా నాయకులు ఎడ్ల రమేష్, మాజీ కౌన్సిలర్లు పట్టణ నాయకులు వివిధ మండల నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు మహిళా మణులు తదితరులు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు...

నల్లగొండ జిల్లాలో విద్యుత్ శాఖలో నిర్మూలించాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. .లోకల్ గ్రేట్ : అందరి సహకారంతో నల్గొండ జిల్లాలో వెట్టిచాకిరి నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కార్మిక శాఖ ఆధ్వర్యంలో "అసంఘటిత రంగ కార్మికుల పై రూపొందించిన స్వేచ్ఛ రథాన్ని" జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ వెట్టిచాకిరి, బానిసత్వం అనేది అనాదిగా వస్తున్న సామాజిక రుగ్మత అని అన్నారు. వెట్టి చాకిరి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ప్రచార రథాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనుందని, ఈ ప్రచార రథాలు 20 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, సంతలు, గ్రామ చావడీలు ,జనసమ్మర్ధం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో వెట్టిచాకిరి, బానిసత్వం నిర్మూలన పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. వెట్టిచాకిరిని నిర్మూలించే విషయమై కళాకారులు పాటలు, దృశ్య రూపకాలు, కరపత్రాలు, గోడపత్రికల రూపంలో అందరికీ విస్తృతంగా తెలియజేస్తారని తెలిపారు. జిల్లా ప్రజలు వెట్టి చాకిరి పట్ల జాగరూకులై ఉండాలని, జిల్లాలో వెట్టి చాకిరి పేరు వినపడకుండా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వెట్టిచాకిరి పై ఎవరి కైనా సమాచారం తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 08069434343 ఓ కు తెలియజేయాలన్నారు. వెట్టి చాకిరి, బానిసత్వ నిర్మూలనకు కార్మిక,రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, తదితర శాఖల సమన్వయం ముఖ్యమని, అందరి సహకారంతో వెట్టిచాకిరి నిర్మూలనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, కార్మికశాఖ ఉప కమీషనర్ చంద్రశేఖర్ గౌడ్, సహాయ కమిషనర్లు పి .అరుణ, సయ్యద్ మొయిజుద్దీన్, జిల్లా సంక్షేమ అధికారి లావణ్య, ఏ హెచ్ టి యు అంజలి, సిడబ్ల్యుసి చైర్మన్ చింతా కృష్ణ, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి గణేష్, కోఆర్డినేటర్ మహేష్, తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్టిచాకిరి నిర్మూలనపై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.

ఒకే ప్రాణం ఒకే ఆరోగ్యం ఒకే వైద్యం

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి) : ఒకే ఆరోగ్యం (వన్ హెల్త్) అనగా మానవులు, జంతువులు మరియు పర్యావరణ ఆరోగ్యం ఒకదానికొకటి అనుబంధంగా సన్నిహిత సంబంధ కలిగి ఉన్నాయని తెలిపే సమగ్ర ఆరోగ్య విధానం మనుషుల ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా జంతువుల ఆరోగ్యం, పర్యావరణ పరిస్థితులు మరియు వాటి పరస్పర సంబంధాలను పరిగణలోకి తీసుకొని ఆరోగ్య సమస్యలను పరిష్కరించడం వన్ హెల్త్ యొక్క ప్రధాన ఉద్దేశం.వన్ హెల్త్ భావనకు వన్ మెడిసిన్ (ఒకే వైద్యం) అనే విధానము ముఖ్య పునాది. వన్ మెడిసిన్ ద్వారా మనుషులు మరియు జంతువులకు వ్యాపించే వ్యాధులు వాటి కారణాలు మరియు చికిత్సల మధ్య సంబంధాన్ని గుర్తించారు. ఈ భావన మరింత విస్తరించి మానవ ఆరోగ్యం మరియు జంతు ఆరోగ్యంతో పాటు పర్యవరన ఆరోగ్యానికి కూడా కలుపుకొని ఈ సమగ్ర విధానామే వన్ హెల్త్ భావనగా మారింది. జంతువుల ద్వారా దోమలు, ఈగలు , నత్తలు, జలగలు, నల్లులు, పేలు వంటి వివిధ కీటకల ద్వారా మనుషులకు వివిధ రకాల వ్యాధులు సంక్రమిస్తాయి. వాటిలో ముఖ్యంగా కుక్కలు, పిల్లులు, కోతులు ద్వారా రేబిస్, ఎలుకల ద్వారా ప్లేగు, పందుల ద్వారా స్వైన్ ఫ్లూ, గబ్బిలాల ద్వారా నిఫా, జంతువుల మూత్రం ద్వారా లెప్టో స్పైరాసిస్, కొన్ని రకాల మైక్రో బాక్టీరియా ల ద్వారా క్షయ, దోమల ద్వారా మలేరియా, ఫైలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ , కాలాజర్ లాంటి వ్యాధులు. నీటి కాలుష్యం, ఆహార కాలుష్యం, వాయు కాలుష్యం, భూమి కాలుష్యం వంటి పర్యావరణ కాలుష్యాలు ద్వారా టైఫాయిడ్, కలరా, డయేరియా, శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్, ఆస్తమా, బ్రాంకైటిస్ ,పి సి ఓ డి , స్కిన్, లివర్, కిడ్నీ , ఫంగస్ సంబంధిత వ్యాధులు వ్యాప్తిస్తాయి.బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ వంటి సూక్ష్మజీవుల వల్ల కలిగే వ్యాధులను వాటిని నియంత్రించడానికి ఉపయోగించే మందులకు స్పందించకపోవడం ముఖ్యంగా యాంటీబయాటిక్ రెసిడెన్సి ఒక తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా మారింది. అలాగే సామూహిక రోగ నిరోధక శక్తి (హర్డ్ ఇమ్యూనిటీ) ఒకే సమయంలో ఎక్కువమంది ప్రజలకు ఒకే అంటూ వ్యాధికి వ్యతిరేకంగా శక్తి ఏర్పడడం అంటే సాధారణంగా ముందస్తు జాగ్రత్తగా భవిష్యత్తులో వ్యాధి సోకకుండా తీసుకుని టీకాలు లేదా గతంలో వచ్చిన ఇన్ఫెక్షన్ వ్యాధి తగ్గిన తర్వాత ఏర్పరచుకునే రోగ నిధులకు శక్తి పెంపొందించుకోకవడం వలన భవిష్యత్తులో వచ్చే మహమ్మారులను తట్టుకోనే శక్తి ఏర్పడడం.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పరిధిలోని అలాగే పశుసంరక్షణ శాఖ మరియు పర్యావరణ పరిరక్షణ సంస్థలు వివిధ రకాల పరిశోధనలు మరియు వ్యాధి నిరోధకత నియంత్రణ పద్ధతులను నిరంతరం పరిశీలిస్తున్నాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పరిధిలోని సంస్థలు వాటి యొక్క కార్యక్రమాలు వన్ హెల్త్ కు ఎన్నో విధాలుగా కృషి చేస్తున్నాయి. నేషనల్ వన్ హెల్త్ ప్రోగ్రాం ఫర్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ జినోసిస్:- ఈ కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులను గుర్తించడం, పర్యవేక్షించడం, నియంతించడమే లక్ష్యంగా పనిచేస్తుంది. భారతదేశంలో వన్ హెల్త్ విధానాన్ని అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం వివిధ రకాల కార్యక్రమాలు వివిధ సంస్థల ద్వారా మానవ ఆరోగ్యాన్ని , జంతువుల ఆరోగ్యాన్ని, పర్యావరణ సమతుల్యాన్ని సమన్వయం చేస్తుంది.నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ సంస్థ వివిధ రకాల వ్యాధుల వ్యాప్తి పర్యవేక్షణ అలాగే ఇంటిగ్రేటెడ్ డిసీజ్ నిఘా పోగ్రామ్ దేశవ్యాప్తంగా అంటూ వ్యాధులపై నిఘా ఉంచి వ్యాధుల వ్యాప్తి ముందుగానే గుర్తించేందుకు సహాయపడుతుంది నేషనల్ అనిమల్ డిసీస్ కంట్రోల్ ప్రోగ్రాం పశువుల్లో ముఖ్యమైన వ్యాధులైన కాలి, మూతికి సంబంధించిన వ్యాధులు మరియు బ్యాక్టీరియా, వైరస్ సంబంధిత బ్రూసెల్లోసిస్, ఆంత్రాక్స్, లంపి స్కిన్ డిసీజ్, గాలికుంటు వ్యాధి, పక్షుల్లో ఫ్లూ ముందుగానే గుర్తించి నివారించు టకు, నియంత్రణకు టీకాలు వేసి వ్యాధి ప్రబలకుండా అనేక చర్యలు చేపడుతుంది అలాగే



పాలు, మాంసం ద్వారా మనుషులకు ఇతర జంతువులకు వ్యాధులు సంక్రమించకుండా పర్యవేక్షణ చేస్తుంది. పశువుల మరణాలు, వ్యాధుల వలన జరిగే ఆర్థిక నష్టం తగ్గించి, రైతులకు ఆర్థిక భద్రత పెంపొందించి వారి జీవనోపాదనను కాపాడుతుంది.వన్ హెల్త్ అండ్ జునోసిస్ ప్రోగ్రాం మానవ, పశు ఆరోగ్య విభాగాల మధ్య సమన్వయంను పెంచి, జంతు సంబంధిత వ్యాధుల వ్యాప్తిని ఎదుర్కొనుటకు, అరికట్టుటకు పనిచేస్తుంది. అలాగే పిఎం ఆయూస్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ వ్యాధుల పర్యవేక్షణ, ప్రజారోగ్య మౌలిక వసతులు మరియు మహమ్మారి వ్యాధుల నిర్మూలన సన్నద్ధతులను బలోపేతం చేయడంలో పనిచేస్తుంది. ఇంటిగ్రేటెడ్ డిసీస్ సర్వే లైన్స్ ప్రోగ్రాం (ఐడిఎస్పి) అనేది భారతదేశంలో అంటువ్యాధులు మరియు ఇతర ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరోగ్య నిఘా కార్యక్రమం. ఇది ఎన్ హెచ్ ఎమ్ ప్రోగ్రాంలో భాగంగా పనిచేస్తుంది. వ్యాధులు ప్రభులే ముందు వచ్చే ముందస్తు హెచ్చరిక సంకేతం, వ్యాధులను గుర్తించడం, సకాలంలో స్పందించడం, రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ ద్వారా తక్షణమే చర్యలు చేపట్టడం, డేటా సేకరణ, ప్రజారోగ్యానికి సంబంధించిన సమాచారాన్ని, అనుమానాస్పద కేసులను, అంచనా వేసిన కేసులు, ప్రయోగశాల నిర్ధారణ కేసులు అనే మూడు పద్ధతుల ద్వారా సేకరించడం ముందస్తు హెచ్చరిక వ్యవస్థ, స్థానిక ప్రాంతీయ, దేశీయ మరియు ప్రపంచ స్థాయిలలో మానవులు జంతువులు వ్యాధులు వ్యాప్తిని ముందే గుర్తించడానికి రియల్ టైం డేటా సేకరించడానికి మరియు ఎర్లీ మార్నింగ్ సిగ్నల్స్ ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ ప్లాటుఫారం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నిజ సమయంలో పర్యవేక్షించి, ఇలాంటి అంటువ్యాధులు మహమ్మారిగా మారకముందే హెచ్చరికలు జారీ చేస్తారు. అంతర శాఖల సమన్వయం, సంబంధాల ద్వారా మానవ వైద్య రంగాన్ని, పశు వైద్య మరియు పర్యావరణ పరిరక్షణ రంగాన్ని ఒకే వేదికపై తీసుకురావడం చేస్తుంది. మధ్యప్రదేశ్లో పశు జన్య యుద్ధ అభ్యాస్ పేరుతో జంతువు ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, జూనోటిక్ వ్యాధుల వ్యాప్తిని ఎదుర్కొనే జాతీయస్థాయి మ్యాక్ డ్రిల్ కూడా నిర్వహించారు. కేరళలో నిఫా అవుట్ బ్రేక్ సమయంలో మానవులు, గబ్బిలాలు మరియు పందులపై ఒకేసారి సర్వే లైన్స్ నిఘా నిర్వహించడం వన్ హెల్త్ విధానానికి మంచి ఉదాహరణ, కొన్ని అంటువ్యాధులు జంతువుల నుంచి మనుషులకు రావచ్చు, కలుషిత నీరు, ఆహారం వలన మనుషులతో పాటు జంతువులు అనారోగ్యం పాలు కావచ్చు, అడవుల నాశనం, వాతావరణ మార్పులు జీవన వైవిధ్యం తగ్గడం వంటి పర్యావరణం మార్పులు కూడా వ్యాధులు వ్యాప్తి పై ప్రభావం చూపుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు ప్రపంచ జంతువు ఆరోగ్య సంస్థ సూత్రాల ఆధారంగా దేశవ్యాప్తంగా వ్యాధి నిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయి. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ మరియు ఇతర పరిశోధన సంస్థలు జంతు మానవ ఆరోగ్య సంబంధిత వ్యాధులపై పరిశోధన చేసి టీకాలు మరియు నిర్ధారణ పరీక్షలు అభివృద్ధికి తోడ్పడుతున్నాయి.ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ మిషన్ భారత దేశ ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాలైన ల్యాబ్ లను మరియు హాస్పిటల్ బ్లాక్ లను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన అతి పెద్ద కార్యక్రమం. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఆరోగ్య మందిరాలు నిర్మించడం బ్లాక్, పబ్లిక్ యూనిట్ ద్వారా వ్యాధులకు గుర్తింపు కోసం నిఘా నిర్వహించడం, ఇంటిగ్రేటెడ్ హెల్త్ ల్యాబ్స్ లో రోగ నిరోధక పరీక్షలు ఉచితంగా నిర్వహించడం, 5 లక్షల జనాభా కంటే ఎక్కువ ఉన్న జిల్లాలలో అత్యవసర చికిత్సల కోసం రోగ నిర్ధారణ పరీక్షలు సులభతరం చేయుటకు సమగ్ర ల్యాబ్ లను మరియు ప్రత్యేక క్రిటికల్ హాస్పిటల్ లను ఏర్పాటు చేశారు.జునాటిక్ వ్యాధుల నియంత్రణలో భాగంగా జంతువుల నుంచి మనుషులకు వ్యాపించే వ్యాధులు ముందుగానే గుర్తించి అరికట్టడం, మనుషుల వల్ల జంతువులకు కలిగే ప్రమాదాలను తగ్గించడం, వచ్చే వ్యాధులను తగ్గించడం, సంయుక్త చర్యలో భాగంగా మానవ, జంతు వైద్యులు, పర్యావరణ శాస్త్రవేత్తలు సామాజిక శాస్త్రవేత్తలు, ఎన్జీవోలు మరియు ప్రభుత్వ సంస్థలు కలిసి సమగ్రంగా పనిచేయడం. కోవిడ్ 19 వంటి మహమ్మారి ల నుండి మనుషుల ఆరోగ్యం మాత్రమే కాకుండా జంతువులు మరియు పర్యావరణం కూడా సంబంధం కలిగి ఉన్నాయి. భవిష్యత్తులో కొత్త మహమ్మారులను, అటువ్యాధులను ముందుగానే గుర్తించి నివారించడం, అరికట్టడం మరియు ఆరోగ్యకరమైన పర్యావరణం పరిరక్షించుకోవడం చాలా ముఖ్యమైనది. మానవ ఆరోగ్యం ఒకటే ప్రపంచంలో సామాజిక ఆరోగ్యము కాదు మానవులు, జంతువులు, పక్షులు, వృక్షాలు అనేక జీవావరణంతో పాటు పర్యావరణ ఆరోగ్యం పరిరక్షణ ఉన్నప్పుడే మానవుల ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు.మానవ, జంతు, పర్యావరణ శాఖల మధ్య తగిన సమన్వయం లేకపోవడం గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సదుపాయాల కొరత, పర్యావరణ కాలుష్యం, స్థానిక సంస్థలు భాగస్వామ్యంలో లోపాలు, వాతావరణ మార్పులు, యాంటీబయోటిక్స్ దుర్వినియోగం, అడవుల నాశనం, జీవవైవిధ్యం తగ్గడం, ప్రజల్లో ఆరోగ్య అవగాహన లోపం మరియు అత్యవసర ఆరోగ్య పరిస్థితిలో ముందస్తు సిద్ధత లేకపోవడం వంటివి వన్ హెల్త్ అందించడంలో ఆటంకాలే.ప్రభుత్వ కార్యక్రమాలు ఎంత బలంగా ఉన్నా వాటిని గురించి ప్రజలలో అవగాహన లేకపోవడం, వాటి ఉద్దేశం ప్రజలకు తెలియకుండా, ప్రజల బాధ్యత లేకుండా ఆశించిన ఫలితాలు సాధ్యం కావు. ప్రజలలో ఆరోగ్యం పై అవగాహన, శ్రద్ధ, బాధ్యత కల్పించకపోతే ఎన్ని కార్యక్రమాలు చేసిన వృధానే అవుతుంది. మానవ, పశు, పర్యావరణ శాఖల మధ్య సమగ్ర అవగాహన సామంతర వేగం పంచుకునే వ్యవస్థ ఏర్పాటు చేయించాలి. చికిత్స కన్నా నివారణ ముఖ్యం అనే ఉద్దేశం ప్రజలలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాడమే ముఖ్యం." వెంకటేశ్వర్లు జడిగే ప్రాజెక్ట్ అసోసియేట్ ఏఎన్ఆర్ఎఫ్ ఫెయిర్ ప్రాజెక్టుఏఎన్ఆర్ఎఫ్ ఫెయిర్ ప్రాజెక్ట్ , ఉస్మానియా యూనివర్సిటీ, ప్రాజెక్టు అసోసియేట్స్ ఎ ఎన్ ఆర్ ఎ పెయిర్ ప్రాజెక్టు ఉస్మానియా యూనివర్సిటీ

ఆరుతడి పంటల సాగు ఎల్ నినో, వర్షాభావ పరిస్థితుల్లో.

పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న,

లోకల్ గైడ్ అక్టోబర్ 19 : మహబూబాబాద్ జిల్లా జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ మిషన్ వైవిధ్యం - యాసంగి లో ఆరుతడి పంటల సాగు సీరోల్ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ x:ూ.ూ., ఆదేశాల ప్రకారం, మిషన్ వైవిధ్యం - యాసంగి లో ఆరుతడి పంటల సాగు - ఎల్ నినో, వర్షాభావ పరిస్థితుల్లో బోర్లు, బావులు కింద నిత్య ఆదాయం ఇచ్చే మార్కెట్ డిమాండ్ ఉన్న ఆరుతడి పంటలు అయిన ఆయిల్ పామ్, కోకో, వక్క, జాజికాయ, మిరియాలు, కొబ్బరి, కూరగాయలు, ఉల్లి, పండ్ల తోటలు, పూలు, మల్బరీ, మునగ, మొదలైన ఆరుతడి పంటలు సాగు చేయాలి. మహబూబాబాద్ జిల్లాలో ఆరుతడి పంటలు అయిన ఆయిల్ పామ్, కూరగాయలు, ఉల్లి, పండ్ల తోటలు, పూలు, మల్బరీ, మునగ, మొదలైన ఆరుతడి పంటలు సాగు చేస్తూ ఎకరానికి లక్ష రూపాయలు పైగా ఆదాయాన్ని మన రైతులు పొందుతున్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా "పంట మార్పిడి" చేసి ప్రతీ మండలంలో అన్ని రకాల కూరగాయలు, ఆయిల్ పామ్, పండ్ల తోటలు, పూల తోటలు, మల్బరీ, చిరు ధాన్యాలు, అపరాలు, నూనె గింజలు వంటి పలు పంటలతో పాటు నూతన పంటలైన ఔషధ మరియు సుగంధ తైల పంటలు కొబ్బరి, కోకో, అవకాడో పంటల సాగుతో అధిక ఆదాయం.అవసరానికి తగ్గట్టుగా పంటలు సాగు చేయాలి. పంట మార్పిడి నీ పాటించాలి ప్రతి గ్రామంలో బోర్లు బావులు కింద 50 ఎకరాలలో ఆదాయం ఇచ్చే మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ ఫామ్, కూరగాయలు పండ్లు పూలు, మల్బరీ, ఉల్లి,

నూనె గింజలు, చిరుధాన్యాలు,మొదలైనవి సాగు చేయాలి.సేంద్రియ పద్ధతులు, ప్రకృతి సేద్యం చేయాలి. ప్రజలు రోజు వారీగా తినే కూరగాయలను ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, రైతులు పి.సురేందర్ రెడ్డి, ఎం. మురళి, ఎం. జ్యోతి, ఫీల్డ్ అధికారులు నాగరాజు,అగస్టిన్, తదితరులు పాల్గొన్నారు (జినుగు మరియన్న), జిల్లా ఉద్యాన డపట్టుపరిశ్రమ అధికారి మహబూబాబాద్ తెలిపారు.

మాదారం చెరువు పరిశుభ్రతకు సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ తక్షణ చర్యలు!

బతుకమ్మ వేడుకల అనంతరం చెత్త తొలగింపునకు ఆదేశాలు..

పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్న ఇందిరమ్మ డైరెక్టర్ నరేష్ కుమార్



కారేపల్లి, అక్టోబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్): గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ మాదారం చెరువును శుభ్రం చేయించేందుకు సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ తక్షణ చర్యలు చేపట్టారు. బతుకమ్మ వేడుకల అనంతరం చెరువులో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. దీంతో పంచాయతీ సిబ్బంది, మల్టీపర్పస్ వర్కర్లు పారిశుద్ధ్య పనులు చేపట్టి చెరువును శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ డైరెక్టర్ నరేష్ కుమార్ స్వయంగా పాల్గొని సహాయక చర్యలు చేపట్టారు. చెరువులో పేరుకుపోయిన చెత్తను పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఎప్పటికప్పుడు తరలించారు. చెత్త కుళ్లిపోవడం వల్ల కాలుష్యం వ్యాపించడంతో పాటు ప్రజలు అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్య

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రెండెన్న

బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి జీవనాడి!

మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

సామాజిక ఐక్యతకు, మహిళల గౌరవానికి పండుగలు వేదికలు కావాలి.. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

టేకులగూడెంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.. మహిళలకు ప్రోత్సాహక బహుమతుల అందజేత

కారేపల్లి, అక్టోబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్): బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి జీవనాడి అని, తెలంగాణ నేలతో, ప్రకృతితో ముడిపడిన ఈ పండుగను సామాజిక ఐక్యతకు, మహిళల గౌరవానికి వేదికగా మలుచుకోవాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు. బతుకమ్మ అంటే కేవలం పూల పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల జీవన వైవిధ్యానికి, మహిళల సామూహిక శక్తికి, ప్రకృతితో మనిషికున్న అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు. సింగరేణి మండలం టేకులగూడెంలో ఆదివారం రాత్రి గ్రామ సర్పంచ్ గుమ్మడి సందీప్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ఉస్మానియా యూనివర్సిటీ లా కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ ముఖ్య వక్తలుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగలో తెలంగాణ జానపద సంప్రదాయాలు, భాష, యాస, వ్యవసాయ జీవన నేపథ్యం, మహిళల ఆత్మగౌరవం అంతర్లీనంగా ఉన్నాయని వివరించారు. తరతరాలుగా వస్తున్న ఈ విశిష్ట సంస్కృతిని పరిరక్షించి, భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించి, పరస్పర గౌరవం, సోదరభావాన్ని బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. నేటి కాలంలో బతుకమ్మను కేవలం సంప్రదాయ వేడుకగా కాకుండా ప్రకృతి పరిరక్షణ, మహిళల గౌరవం, తెలంగాణ జానపద సంస్కృతితో అనుసంధానించి జరుపుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. పర్యావరణానికి హాని కలిగించని సహజ పూలు, పదార్థాలను వినియోగించాలని, చెరువులు, కుంటలు కాలుష్యానికి గురికాకుండా సంరక్షించాలని సూచించారు. జానపద పాటలు, పూల ఆరాధన, వ్యవసాయ జీవన నేపథ్యాన్ని ప్రతిబింబించే బతుకమ్మ సంప్రదాయాన్ని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం గ్రామంలో బతుకమ్మలను పేర్చి వేడుకల్లో పాల్గొన్న మహిళలను అభినందిస్తూ ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిక్కసాని భాస్కరరావు, వార్డు సభ్యులు దోమల సీత, కోడం రమణ, మూడు లలిత, గుమ్మడి నరసింహారావు, మూతి సుబ్బారావు, గొగ్గల కృష్ణ, గ్రామ ఉద్యోగులు గుమ్మడి సమ్మయ్య, జోగ కవిత, పూనెం సక్కుబాయి, ఈసం పారిజాతం, గ్రామ పెద్దలు గుమ్మడి ఎర్రయ్య, కోడెం సీతారాములు, మూతి రామారావు, గొగ్గల రామారావు, బానోత్ మోహన్ తదితరులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

శాంతినగర్ దుర్గాదేవి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

భక్తులకు అన్నప్రసాదం అందించిన కాంగ్రెస్ నాయకులు..

మిరియాల ప్రీతమ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అక్టోబర్ 19, శేరిలింగంపల్లి – మదీనగూడ డివిజన్ పరిధిలోని శాంతినగర్ లో గల దుర్గాదేవి అమ్మవారి సన్నిధిలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా మిరియాల ప్రీతమ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించి సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాల వేళ ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు .ఆధ్యాత్మిక చింతనతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, మానవత్వాన్ని, సేవాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భక్తిభావంతో పాటు సేవాగుణం కలిగిన ఇలాంటి కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జ్వాలా సింగ్, రవి, వంశి, త్రిలోచన్, స్థానిక భక్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పఠాన్‌చెరు గడ్డపై పేదల పెన్నిధి..గాలి అనిల్ కుమార్

ఉద్యమకారుడి నుంచి ప్రజా నాయకుడిగా ఎదుగుదల–రాబోయే రోజుల్లో –ఉన్నత పదవులు అధిరోహించాలని.. ప్రజల ఆకాంక్ష

పఠాన్‌చెరు, అక్టోబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్ కు చెందిన గాలి అనిల్ కుమార్ పేరు చెబితేనే పఠాన్‌చెరులో ఒక నమ్మకం, ఒక భరోసా. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ పుట్టిన నాటి నుంచి కేసీఆర్ వెంట నడిచిన ఉద్యమకారుడిగా, నిబద్ధత కలిగిన తెలంగాణ బిడ్డగా ఆయన ప్రస్థానం మొదలైంది. ఉద్యమ సమయంలో ఎంతో మంది యువకులు రోడ్ల మీదకు వచ్చినా, గాలి అనిల్ కుమార్ లాంటి నాయకులు అరుదు. మృదు స్వభావి, ఎవరైనా 'అన్నా' అని పిలిస్తే 'నేనున్నా' అని ముందుకు వచ్చే మనస్తత్వం ఆయన సొంతం. పదవులు, హోదాల కంటే ప్రజా సేవకే ప్రాధాన్యం ఇచ్చిన వ్యక్తి. పేదల పాటి పెన్నిధిగా, అనాథలకు అండగా నిలిచిన చేతులు ఆయనవి. అమీన్‌పూర్ డివిజన్‌తో పాటు పఠాన్‌చెరు నియోజకవర్గం వ్యాప్తంగా ఎంతో మంది నిరుపేదలకు, విద్యార్థులకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తన వంతు సహాయం చేస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా అందరినీ ఆదుకునే గుణం వల్లే ఆయనకు ప్రజల్లో విశేష ఆదరణ ఉంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సేవలందిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత కూడా ఆయనలోని ఉద్యమ స్ఫూర్తి, సేవా దృక్పథం ఏ మాత్రం తగ్గలేదు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పఠాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా గాలి అనిల్ కుమార్ బరిలో ఉంటారని, గెలుపు ఖాయమని నియోజకవర్గ ప్రజలు బలంగా నమ్ముతున్నారు. పఠాన్‌చెరుకు కావలసింది ఇలాంటి నాయకుడే అని, అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమపాళ్లలో ముందుకు తీసుకెళ్లగల సత్తా ఆయనకే ఉందని ప్రజలు అంటున్నారు. పఠాన్ చేరు ప్రజలు, మేధావులు, విశ్లేషకులు అభిప్రాయం గాలి అనిల్ కుమార్ ఒక సాధారణ నాయకుడు కాదు, ఒక ఉద్యమకారుడు, ఒక సేవకుడు, ఒక భవిష్యత్తు నాయకుడు. ఉద్యమంలో నిబద్ధత, సేవలో నిజాయితీ, ప్రజల్లో మమేకమయ్యే తత్వం ఉన్న నాయకులు చాలా అరుదు. అలాంటి నాయకుడిని పార్టీ, ప్రభుత్వం సరైన రీతిలో వినియోగించుకోవాలి. రాబోయే రోజులలో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, పఠాన్‌చెరుతో పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ప్రజలు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

ఘనంగా దుర్గా మాత పూజలు

పూజలో పాల్గొన్న కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు

నారాయణపేట అక్టోబర్ 19:నారాయణపేట జిల్లా వ్యాప్తంగా దుర్గాష్టమి నీ పురస్కరించుకుని దుర్గా మాత పూజలు ఘనంగా నిర్వహించారు.అమ్మవారికి అఖండ దీపం వెలిగించి మూగజీవాలను బలిచ్చి నైవేద్యం సమర్పించారు.ప్రధానంగా నారాయణ పేట ప్రాంతంలోని నారాయ ణపేట జిల్లా కేంద్రం, చుటూ పక్కల గ్రామాల్లో ఖత్రి, పద్మశాలి,స్వకుల శాలి, కటిక కులస్తులు దుర్గా నవ రాత్రి ఉత్సవాలు అమ్మవా రిని ఆరాధ్య దైవంగా భావించి పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా ప్రజలంతా సుఖ సంతో షాలతో వర్ధిల్లాలని వేడుకు న్నారు.నారాయణపేట లో జరిగిన దుర్గా మాత పూజ లో కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామా జీ,గాయత్రి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా ప్రజలకు దసరా పండుగ విజయదశమి శుభాంక్షలు తెలిపారు.

టీజీపీఎస్సీ పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి

టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం

అక్టోబర్ 24న అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-), అక్టోబర్ 26న అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పరీక్షలు

పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్‌కు అనుమతి లేదు

ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న ఇన్విజిలేటర్‌ను నియమించాలి

విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా, అభ్యర్థులకు త్రాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించాలి

పరీక్షల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన టీజీఎస్పిసి చైర్మన్

ఖమ్మం, అక్టోబర్ 19: లోకల్ గైడ్ : తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిలో ఉద్యోగ నియామకాల కోసం టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అక్టోబర్ 24, 26 తేదీల్లో నిర్వహించనున్న పరీక్షలకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, అభ్యర్థుల తనిఖీలు, సాంకేతిక సదుపాయాలు, విద్యుత్ సరఫరా, ఇతర మౌలిక వసతులపై టీజీపీఎస్సీ చైర్మన్ అన్ని జిల్లాల కలెక్టర్లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, అదనపు డిసీపీ రామానుజన్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ సుమారు ఏడాదిన్నర విరామం అనంతరం ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలు మళ్లీ ప్రాధాన్యత సంతరించుకున్నాయని, ఇకపై వరుసగా పలు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలకు దేశవ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యత ఉందని, చిన్నపాటి పొరపాటు జరిగినా పెద్ద సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరిధిలో అక్టోబర్ 24న అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-), అక్టోబర్ 26న అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పోస్టులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు . ఎన్నికలను ఎంత బాధ్యతాయుతంగా నిర్వహిస్తామో, ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలను కూడా అంతే బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో జిల్లా కలెక్టర్లదే కీలక బాధ్యత అని, ప్రతి అధికారి తనకు అప్పగించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో చిన్నపాటి లోపం జరిగినా అది మొత్తం యంత్రాంగం వైఫల్యంగా పరిగణించబడుతుందని తెలిపారు.

ప్రశ్నపత్రాల భద్రతకు పటిష్టమైన సాంకేతిక చర్యలు:

ప్రశ్న పత్రాల లీకేజీకి ఎలాంటి అవకాశం లేకుండా టీజీపీఎస్సీ అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోందని చైర్మన్ తెలిపారు. పరీక్షకు కొద్ది గంటల ముందు మాత్రమే ప్రశ్నపత్రాలను ఖరారు చేసే విధానాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. అభ్యర్థుల పరీక్ష సమయం లోనే ప్రశ్నపత్రాన్ని మొదటిసారిగా చూసేలా అవసరమైన సాంకేతిక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. కమిషన్‌కు చెందిన వ్యక్తులు సహా మరెవరూ అభ్యర్థి కంటే ముందుగా ప్రశ్నపత్రాన్ని చూసే అవకాశం లేకుండా సాంకేతిక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షల్లో అభ్యర్థులకు ప్రశ్నపత్రం మొత్తం ఒకేసారి కనిపించదని, కొన్ని ప్రశ్నలను మాత్రమే చూసే అవకాశం ఉంటుందని వివరించారు. పరీక్షలోని ప్రశ్నలు బయటకు వెళ్లకుండా సాంకేతిక భద్రతా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు:

పరీక్షా కేంద్రాల్లో పోలీసు బందోబస్తు, అభ్యర్థుల తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని చైర్మన్ ఆదేశించారు. అభ్యర్థులతో పాటు పరీక్షల నిర్వహణలో విధులు నిర్వహించే సిబ్బంది, ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు, తనిఖీ కోసం వచ్చే అధికారులు సైతం సెల్‌ఫోన్లు తీసుకు రాకూడదని స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్‌కు మాత్రమే నిర్దేశిత నిబంధనల ప్రకారం సెల్‌ఫోన్ వినియోగానికి సంబంధించిన వెసులుబాటు ఉంటుందని, ఆ వినియోగం కూడా పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలో ఇతరులతో ఏదైనా సమాచారం పంచుకోవాల్సి వస్తే చీఫ్ సూపరింటెండెంట్ ద్వారానే మాట్లాడాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఎవరు కూడా సెల్‌ఫోన్లు వినియోగించకుండా కఠినంగా పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్‌ను నియమించాలని, ఇన్విజిలేటర్లకు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఇన్విజిలేటర్లు సెల్‌ఫోన్లు తీసుకురావడం లేదా వినియోగించడం చేయకూడదని తెలిపారు.

పరీక్షల నిర్వహణకు నిరంతర విద్యుత్ సరఫరా:

పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం తలెత్తకుండా సంబంధిత శాఖలు ముందస్తు చర్యలు చేపట్టాలని చైర్మన్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, విద్యుత్ కోతలు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని ముందుగానే గుర్తించి నియమించాలని, పరీక్షా కేంద్రాల్లో కంప్యూటర్లు, ఇతర సాంకేతిక పరికరాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి:

పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు చైర్మన్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు కనీసం గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఉదయం 9-30, మధ్యాహ్నం 2-00 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ నిబంధనపై అభ్యర్థులకు ముందుగానే అవగాహన కల్పించేలా పత్రికలు, ఇతర మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రస్తుతం బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేస్తున్నామని, రానున్న నెలల్లో ముఖ గుర్తింపు విధానాన్ని కూడా వినియోగించనున్నట్లు తెలిపారు.

అభ్యర్థుల తనిఖీలకు ప్రత్యేక ఏర్పాట్లు:

పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థుల తనిఖీలకు అవసరమైన సిబ్బందిని నియమించాలని చైర్మన్ సూచించారు. మహిళా అభ్యర్థుల తనిఖీల కోసం మహిళా పోలీసులను ప్రత్యేకంగా అందుబాటులో ఉంచాలని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఫ్రిస్కింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, అనుమతిలేని వస్తువులు పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి అవసరమైన రవాణా ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అస్వస్థతకు గురైన అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలోనే ప్రాథమిక చికిత్స పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రాన్ని విడిచి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. పరీక్ష సమయంలో ఏ అభ్యర్థి అయినా అస్వస్థతకు గురైతే పరీక్షా కేంద్రంలోనే ప్రాథమిక చికిత్స అందించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి మానవీయ మినహాయింపులకు అవకాశం ఇవ్వకూడదని, నిబంధనలను అందరికీ సమానంగా అమలు చేయాలని సూచించారు.

పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ర్యాలీలు, ధర్నాలకు అనుమతి లేదు:

పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ధర్నాలు, ర్యాలీలు, రాజకీయ, ప్రాంతీయ లేదా ఇతర సభలకు అనుమతులు ఇవ్వకూడదని చైర్మన్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం నియామక పరీక్షల పారదర్శక నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించిందని, అభ్యర్థుల్లో టీజీపీఎస్సీపై నమ్మకం పెరిగేలా పరీక్షలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పరీక్షకు 7 కేంద్రాల్లో మొదటి రోజు 1,554 మంది అభ్యర్థులు, రెండో రోజు 1,335 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్ చొప్పున కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న సిబ్బందిని గుర్తించి నియమించనున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లను గుర్తించాలని, ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్ చొప్పున కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న సిబ్బందిని నియమించాలని సూచించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అభ్యర్థుల తనిఖీలను పకడ్బందీగా నిర్వహించాలని, మహిళా అభ్యర్థుల తనిఖీలకు మహిళా పోలీసులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి వస్తువులు వెళ్లకుండా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి విద్యుత్ అంతరాయం తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. సెల్‌ఫోన్ల వినియోగంపై కఠినమైన నియంత్రణ ఉండాలని ఆదేశించారు. సెల్‌ఫోన్లను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించకుండా కఠినంగా అమలు చేయడం ద్వారా అనేక సమస్యలను నివారించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో పాల్గొనే ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలని, విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలనే విషయాన్ని మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష ప్రారంభ సమయానికి అరగంట ముందుగానే గేట్లు మూసివేయనున్న విషయాన్ని ముందుగానే అభ్యర్థులకు తెలియజేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీటి సదుపాయం కల్పించాలని, అవసరమైన వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అక్టోబర్ 24, 26 తేదీల్లో నిర్వహించనున్న పరీక్షలను ఎలాంటి అవకతవకలకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీఓ ఏ. శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ ఇ శ్రీనివాసా చారి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఆయుష్ మిషన్ క్రింద 7 పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం.....

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం జిల్లాలో ఆయుష్ విభాగంలో వివిధ పోస్టుల భర్తీ

అక్టోబర్ 26 వరకు దరఖాస్తుల స్వీకరణ

దరఖాస్తులను ఐడీఓసీ ఇన్‌వార్డ్ సెక్షన్‌లో అందజేయాలి

ఖమ్మం, అక్టోబర్-19: లోకల్ గైడ్,: ఖమ్మం జిల్లాలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయుష్ ఆధ్వర్యంలో జాతీయ ఆయుష్ మిషన్ క్రింద పబ్లిక్ హెల్త్ ప్రోగ్రామ్స్ నిర్వహణకు వివిధ పోస్టుల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం 7 పోస్టులను భర్తీ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో పీజీ అర్హత కలిగిన ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టు ఒకటి, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టులు మూడు, డైటీషియన్ పోస్టు ఒకటి, సైకోసోషల్ కౌన్సెలర్ పోస్టు ఒకటి, యోగా ప్రొఫెషనల్ పోస్టు ఒకటి ఉన్నాయని తెలిపారు.పోస్టులను బట్టి నెలకు రూ. 60,000 చొప్పున పీజీ అర్హత కలిగిన ఆయుష్ మెడికల్ ఆఫీసర్‌కు, రూ. 40,000 చొప్పున ఆయుష్ మెడికల్ ఆఫీసర్‌కు, రూ. 20,000 చొప్పున డైటీషియన్‌కు, రూ. 28,000 చొప్పున యోగా ప్రొఫెషనల్‌కు వేతనం చెల్లించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సైకోసోషల్ కౌన్సెలర్‌కు ఒక్కో సెషన్‌కు రూ. 500 చొప్పున చెల్లిస్తారని, సంవత్సరానికి కనీసం 200 విజిట్లు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.పీజీ అర్హత కలిగిన ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టుకు ఆయుర్వేద, యునాని, హోమియోపతి లేదా నాచురోపతిలో పీజీ డిగ్రీ కలిగి ఉండాలని తెలిపారు. ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టుకు సంబంధిత ఆయుష్ వైద్య విధానంలో డిగ్రీతో పాటు నాలుగున్నర సంవత్సరాల కోర్సు, ఒక సంవత్సరం ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి ఉండాలని, డైటీషియన్ పోస్టుకు బి.ఎస్సీ న్యూట్రిషన్ డిగ్రీ, సైకోసోషల్ కౌన్సెలర్ పోస్టుకు మాస్టర్ ఇన్ సోషల్ వర్క్ (మీఎస్‌డబ్ల్యూ) పీజీ డిగ్రీ ఉండాలని తెలిపారు. యోగా ప్రొఫెషనల్ పోస్టుకు నాచురోపతిలో డిగ్రీ లేదా నాచురోపతి అండ్ యోగిక్ సైన్సెస్‌లో డిప్లొమా కలిగి ఉండాలని పేర్కొన్నారు.తేదీ: 01.07.2026 నాటికి అభ్యర్థుల కనీస వయస్సు 18 సంవత్సరాలు, గరిష్ఠ వయస్సు 44 సంవత్సరాలు ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు ఐదు సంవత్సరాలు, దివ్యాంగ అభ్యర్థులకు పది సంవత్సరాల వయో పరిమితి సడలింపు ఉంటుందని పేర్కొన్నారు. అర్హత పరీక్షలో సాధించిన మార్కులకు 90 శాతం వెయిటేజీ, వయస్సు ఆధారంగా మరో 10 మార్కులు కేటాయించి మెరిట్ జాబితా రూపొందిస్తారని తెలిపారు.రోస్టర్ పాయింట్లకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్, పీజీ అర్హత కలిగిన ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టుకు ఓపెన్ కేటగిరీ (రాజ) రోస్టర్ పాయింట్ కేటాయించినట్లు తెలిపారు. ఆయుష్ మెడికల్ ఆఫీసర్ మూడు పోస్టులకు వరుసగా ఓపెన్ కేటగిరీ (రాజ), ఎస్సీ గ్రూప్-×× (

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెడ్డి

గేట్ కారేపల్లి బతుకమ్మ సంబరాల్లో తోటకూరి పిచ్చయ్య దాతృత్వం.. ఆడబిడ్డలతో కలిసి బతుకమ్మ ఆడి సందడి!

గ్రామ యువతకు రూ.60 వేల విలువైన డీజే సౌండ్ సిస్టమ్ అందజేత.. దప్పులు, మేళతాళాలతో పిచ్చయ్య దంపతులకు ఘన స్వాగతం!

కారేపల్లి, అక్టోబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్): గేట్ కారేపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు తోటకూరి పిచ్చయ్య గ్రామ ఆడబిడ్డలతో కలిసి బతుకమ్మ ఆడుతూ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలతో కలిసిమెలిసి బతుకమ్మ ఆడి పండుగ సందడిని మరింత పెంచారు. తోటకూరి పిచ్చయ్య ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ సెంటర్‌లో నిర్వహించిన తొమ్మిదో రోజు బతుకమ్మ సంబరాల్లో మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తోటకూరి పిచ్చయ్య గ్రామ యువతకు రూ.60 వేల విలువైన డీజే బాక్స్, యాంప్లిఫైయర్‌ను అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రామంలో యువత, మహిళల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు తన వంతు సహకారంగా సౌండ్ సిస్టమ్‌ను అందించారు. పిచ్చయ్య అందించిన సహాయానికి కృతజ్ఞతగా బతుకమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఆయన దంపతులకు డప్పులు, మేళతాళాలు, టపాసుల సందడితో ఘన స్వాగతం పలికారు. అనంతరం పిచ్చయ్య దంపతులను శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఒకవైపు గ్రామ యువతకు సౌండ్ సిస్టమ్ అందించి అండగా నిలవడం, మరోవైపు గ్రామ ఆడబిడ్డలతో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ సంబరాల్లో భాగస్వామి కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సంప్రదాయ పండుగలకు ప్రోత్సాహం అందిస్తూ గ్రామ ఐక్యతకు తోడ్పడుతున్న పిచ్చయ్య సేవలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు హనుమకొండ రమేష్, ఆళ్ల నాగేశ్వర్‌రావు, ఆశలు, జక్కుల కుమార్,గుజ్జర్లపూడి శ్రీను, ఉపసర్పంచ్ కందుల శ్రీనివాసరావు,మంద రామారావు,దుగ్గినేని రామారావు,బతుకమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ మహిళలు, యువత, గ్రామ పెద్దలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసర ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి.. పేద, మధ్యతరగతి బ్రతుకు గగనమైంది

-సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కోత, రైతుల కష్టాలు..

ప్రభుత్వం దున్నపోతు మీద వానలా వ్యవహరిస్తోంది

శేరిలింగంపల్లి, అక్టోబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి – రాష్ట్రంలో సామాన్యుడి బ్రతుకు దుర్భరంగా మారింది. బియ్యం, వంట నూనెలు, ఉల్లిగడ్డతో సహా అన్ని నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకూ ఆకాశాన్ని తాకుతున్నాయి. కిలో బియ్యం 60 నుండి 80 రూపాయలు దాటింది, వంట నూనె లీటర్ 180 రూపాయలకు చేరింది, ఉల్లిగడ్డ ధర సామాన్యుడికి కన్నీరు తెప్పిస్తోంది. పేద, మధ్యతరగతి కుటుంబాలు నెల బడ్జెట్‌ను ఎలా నెట్టుకొస్తామో అని తల పట్టుకుంటున్నాయి. జీతాలు పెరగడం లేదు, కానీ ఖర్చులు మాత్రం రెట్టింపు అవుతున్నాయి. మార్కెట్‌కు వెళితే వెయ్యి రూపాయలు క్షణంలో ఆవిరైపోతున్నాయి. కానీ ప్రభుత్వానికి మాత్రం ఈ ధరల నియంత్రణపై ఏ మాత్రం చిత్తశుద్ధి లేదు. అటు చూస్తే సాంకేతికత పేరుతో మరో సంక్షోభం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వచ్చిన తర్వాత సాఫ్ట్‌వేర్ కంపెనీలు విచ్చలవిడిగా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. గత ఆరు నెలల్లోనే రాష్ట్రంలో వేలాది మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు. చదువుకొని, లక్షలు ఖర్చు పెట్టి, ఉద్యోగం సంపాదిస్తే, ఏఐ పేరుతో ఒక్క రాత్రిలో రోడ్డున పడేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం ఎలాంటి విధానం ప్రకటించడం లేదు, ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపడం లేదు. అటు ఐటీ ఉద్యోగాలు లేక, ఇటు నిత్యవసర ధరలు భరించలేక మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నాయి. ఇక రైతుల పరిస్థితి మరీ దయనీయం. సకాలంలో కరెంటు లేదు, సాగుకు నీళ్లు లేవు. కరెంటు వస్తోందో లేదో తెలియని పరిస్థితిలో మోటార్లు కాలిపోతున్నాయి. కాలువల్లో నీళ్లు లేక, చెరువులు ఎండిపోయి వేల ఎకరాలలో పంటలు ఎండిపోతున్నాయి. రైతు పెట్టుబడి పెట్టి, నష్టపోయి, అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాడు. ప్రభుత్వం మాత్రం దున్నపోతు మీద వర్షం పడ్డట్లు వ్యవహరిస్తోంది. ఏ ఒక్క సమస్యపైనా స్పందించడం లేదు, పరిష్కారం చూపడం లేదు. ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ఐటీ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, రైతులకు నిరంతర కరెంటు, సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్న ప్రజలు. .

నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ పాఠశాల

బిడీ పోచంపల్లిలో పాఠశాల నిర్మాణానికి భూమిపూజ చేసిన జయేష్ రంజన్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి) : ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన సుమారు ఏడు వేల మంది పిల్లలకు ఆధునిక విద్యా మౌలిక వసతులు కల్పించే లక్ష్యంతో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డీ పోచంపల్లిలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ భూమిపూజ చేశారు. రౌండ్ టేబుల్ ఇండియా--ఏరియా 9 ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా ఒకటి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించనున్నారు.ఈ సందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ, వెనుకబడిన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను చేరువ చేయడంతో పాటు వారికి మెరుగైన అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం అభినందనీయమన్నారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, ఈ పాఠశాల పరిసర ప్రాంతాల్లోని పిల్లలు, వారి కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. పాఠశాల నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు.రౌండ్ టేబుల్ ఇండియా--ఏరియా 9 (2026--27) చైర్మన్ అనిరుధ్ సోంపల్లి మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు అధికంగా ఉన్నాయని, పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఈ సమస్యకు పరిష్కారంగా నిర్మిస్తున్న పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, సైన్స్, స్టెమ్ ప్రయోగశాలలు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు, గ్రంథాలయం, మరుగుదొడ్లు సహా అవసరమైన మౌలిక వసతులు కల్పించనున్నట్లు వెల్లడించారు. ఇది కేవలం పాఠశాల నిర్మాణం మాత్రమే కాకుండా వేలాది మంది పిల్లల భవిష్యత్తుకు పునాది వేస్తుందని అన్నారు. రౌండ్ టేబుల్ ఇండియా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్రీడమ్ త్రూ ఎడ్యుకేషన్' కార్యక్రమంలో భాగంగా ఈ పాఠశాలను నిర్మిస్తున్నారు. ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడంతో పాటు, సురక్షితమైన, సమ్మిళిత అభ్యాస వాతావరణాన్ని కల్పించడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం.ఈ కార్యక్రమంలో ఇమేజ్ హాస్పిటల్స్, సీవీఆర్ న్యూస్ చైర్మన్ సీవీ రావు, ప్రెస్టీల్స్ అండ్ ఫ్యాబ్రికేషన్స్ డైరెక్టర్ వనజ సోంపల్లి, రౌండ్ టేబుల్ ఇండియా--ఏరియా 9 ప్రతినిధులు అభిషేక్ అగర్వాల్, బి. లోకేశ్వర్ రెడ్డి, కౌశిక్ యక్కల, నిర్మల్ ఉప్పుగుండ్ల తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ కమిటీ చైర్ పర్సన్ గా వాకిటి లలిత



నారాయణపేట అక్టోబర్ 19:మక్తల్ నియోజకవర్గం బతుకమ్మ కమిటీ చైర్పర్సన్ గా వాకిటి లలిత ను మహిళా సంఘాల సభ్యుల పిడి వెంకట్రాములు సమ క్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా వాకిటి లలిత ను మంత్రి వాకిటి శ్రీహరి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వాకిటి లలిత మాట్లాడుతూబతుకమ్మ కమిటీ చైర్పర్సన్ గా తనను ఎన్నుకున్నందుకు ధన్యవా దాలు తెలియజేశారు. నియోజవర్గ మహిళలు బతుకమ్మ కమిటీ చైర్పర్సన్ గా తనపై పెద్ద బాధ్యతను ఉంచారని, వచ్చే ఏడాది మరింత ఘనంగా బతుక మ్మ సంబరాలను నిర్వ హించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు . బతుకమ్మ సంబరాలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు నుంచే ప్రతి పల్లె పల్లెనా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంద న్నారు. మక్తల్ పట్టణంలో మాత్రం పెద్ద ఎత్తున బతుక మ్మ సంబరాలు నిర్వహించ డం ఇది రెండోసారి అని గుర్తు చేశారు. బతుకమ్మ పండగకు అన్ని విధాలుగా సహకరిస్తున్న మంత్రి వాకి టి శ్రీహరికి ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు.

బ్రాహ్మణ శంకరావాన్ని విజయవంతం చేద్దాం.

రాష్ట్ర నాయకులు కే.భీంసేన్ రావ్

నారాయణపేట అక్టోబర్ 19: బ్రాహ్మణ ఆర్గనైజేషన్ ఫర్ సోషల్ సర్వీస్ బ్రాహ్మ ణ సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లా బ్రాహ్మణ శంకరారావం కార్యక్రమాన్ని ఈ నెల25 న జడ్చర్ల వాసవి కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 2-00 గం॥లకు ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంఘం రాష్ట్ర నాయకులు కొల్లూర్ భీంసేన్ రావ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతుబ్రాహ్మణ శంఖారావం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,బ్రాహ్మణ ఆర్గనైజే షన్ ఫర్ సోషల్ సర్వీస్ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివా సు పాల్గొంటారని తెలి పారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా జిల్లా నాయకులు అందరూపెద్ద ఎత్తున హాజరవుతున్నట్టు తెలిపారు. ఈఉమ్మడి పాలమూరు జిల్లా బ్రాహ్మణ శంఖారావం కార్యక్రమానికి నారాయణపేట జిల్లా నుంచి బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని , ముఖ్యంగా , బ్రాహ్మణ మహిళా సంఘం , భజనా మండలి సభ్యులు అంద రూ పాల్గొని నారాయణ పేట పేట జిల్లా బ్రాహ్మణ శక్తిని చాటు శంఖారావం కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని చెప్పి కోరా రు.ఈ సమావేశములో నారాయణపేట జిల్లా బ్రాహ్మణ సంఘం పెద్దలు సంగ్వార్ గోపీనాథ్ రావ్ , కంసాన్ పల్లి రఘునాథ్ రావ్ , ఆయుర్వేద వైద్యులు ఉట్కూర్ విశ్వావసు పురోహిత్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీళ్లు బంద్..

దాహార్తితో ప్రజలు మంచినీటి సరఫరాను పునరుద్ధరించా

అదనపు కలెక్టర్ కు సిపిఎం వినతి

నారాయణపేట అక్టోబర్ 19: నారాయణపేట మండలం శాసనపల్లి సంపు హౌస్ నుంచి వచ్చే మిషన్ భగీరథ నీళ్లు పూర్తిగా ఆగి పోయాయని, వారం రోజు లు గడుస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండమీది బలరాం, జిల్లా నాయకులు దస్తప్ప, నరహరిలు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనుకు సోమవారం రోజు వినతి పత్రం అందజేశారు .ఎల్ నినో ప్రభావం వలన ఎండలుమండుతున్నాయని గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఏర్పడడం వలన ప్రజలు తీవ్రంగా ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోటకొండ , చుట్టూ ఉన్న 15 గ్రామాలకు మంచినీటి సరఫరా ఆగిపోవడంతో ప్రజల తీవ్రంగా ఇబ్బందుల కు గురవుతున్నారని తెలిపారు.గ్రామంలో భూగ ర్భ జలాలు అడుగంటి పోవడం వలన బోరుబావి ద్వారా నీరు రావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. చీటికిమాటికి పైపులైను మరమ్మతు ఉందని, నీటి మోటార్లు చెడిపోయాయని అధికారులు తెలుపుతున్నా రని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు.కలెక్టర్ స్పందిస్తూ అక్కడే ప్రజావాణిలో ఉన్న మిషన్ భగీరథ అధికారు లను పిలిపించి నీటి సమస్యపై ఆరతీశారు. నీటి సరఫరాను వెంటనే చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోటూర్ మల్లేష్ , చుక్క గోవిందు, వెంకటేష్ , పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయం లో ఘనంగా ఆయుధ, వాహన పూజలు

శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీవినీత్

నారాయణపేట అక్టోబర్ 19: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించు కుని నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయం లోని ఆర్మూడ్ రిజర్వ్ విభాగంలో సోమవారం ఆయుధ పూజ, వాహన పూజలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, ప్రీతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, జిల్లా ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాల యంలోని ఆర్మూడ్ రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ నిర్వహించి, విధి నిర్వహ ణలో కీలక పాత్ర పోషించే ఆయుధాలకు సంప్రదా యబద్ధంగా పూజలు చేశారు. శక్తికి, ధైర్యానికి, విజయానికి ప్రతీకగా నిలిచే దుర్గామాతను ప్రార్థిస్తూ, పోలీస్ సిబ్బంది ప్రజల రక్ష ణ, శాంతిభద్రతల పరిర క్షలో మరింత అంకిత భావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.అదేవిధంగా పరేడ్ గ్రౌండ్ లో వాహనాల కు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, అత్యవసర సమయాల్లో సత్వర సేవలు అందించ డంలో పోలీస్ వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బం ది విధి నిర్వహణలో ఎల్ల ప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు సమర్థ వంతమైన సేవలు అందిం చాలని సూచించారు. విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయా నికి ప్రతీకగా నిలిచే పవిత్ర మైన పండుగ అని పేర్కొ న్నారు. దుర్గామాత ఆశీ స్సులతో ప్రతి ఒక్కరి జీవి తంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియా లని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు విద్య, ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ విజయ పథంలో ముందుకు సాగా లని కోరుకున్నారు. ప్రజ లందరూ పరస్పర ప్రేమా భిమానాలతో, సోదరభా వంతో పండుగను ఆనందో త్సాహాల మధ్య జరుపుకో వాలని పిలుపునిచ్చారు. విజయదశమి పండుగ పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు కూడా సుఖసంతోషాలు, ఆరో గ్యం, విజయాలను అందిం చాలని జిల్లా ఎస్పీ ఆకాం క్షించారు. ప్రజల సహకా రంతో జిల్లాలో శాంతిభద్ర తలను మరింత పటిష్టంగా కొనసాగిస్తూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య,ఆర్ ఐ విజయ్ భాస్కర్, ఎస్సై లు వెంకటేశ్వర్లు, సునీత, శివ శంకర్, శిరీష, కృష్ణ చైతన్య, ఆర్ముడు రిజర్వ్ పోలీసు లు, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'



నారాయణపేట అక్టోబర్ 19 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ము లో భాగంగా సోమవారం వారం నాటికి 109 రోజులకు చేరింది. ఎం వి చారి అన్నదానం స్పాన్సర్ చేశారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని సత్యనారా యణ స్వామి చౌరస్త వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబిం చారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ.లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలి... రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నీటిని పొదుపుగా వాడుకోవాలి

ఈర్లపూడి చెరువును పరిశీలించిన మంత్రి

ఖమ్మం, అక్టోబర్ - 19: లోకల్ గైడ్ : నీటిని పొదుపుగా, జాగ్రత్తగా వాడుకోవాలని, తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి సోమవారం రఘునాథపాలెం మండలం ఈర్లపూడి చెరువును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నాగార్జున సాగర్ జలాల ఆధారంగా, మంచుకొండ లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేసి ఈర్లపూడి చెరువును నింపడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఎల్నినో ప్రభావం తీవ్రంగా ఉన్నందున, రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉందన్నారు. అలాగే సమీప కాలంలో వర్షాలు పడే సూచనలు తక్కువగా ఉన్నందున నీటిని ఎంతో జాగ్రత్తగా, పొదుపుగా వినియోగించుకోవాలని రైతులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చెరువులోని నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ వాడుకోవాలని సూచించారు. రైతులు నీటి అవసరం చాలా తక్కువతో సాగయ్యే ఆరుతడి పంటలు సాగు చేయాలని, వరి, మొక్కజొన్న లాంటి పంటలు సాగుచేయవద్దని సూచించారు. ఎల్నినో ప్రభావంతో వర్షాలు పడకపోవడంతో పాటు, ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలు ఉన్నాయని, నీరు, కరంట్ కొరత ఏర్పడే ప్రమాదం ఉందని మంత్రి అన్నారు. ప్రజలకు, పశు పక్ష్యాదులకు త్రాగునీరు ఎంతో ముఖ్యమని, నీటిని, కరంట్ ను పొదుపుగా వాడుకోవాలని మంత్రి తెలిపారు. ఈ పర్యటనలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ విజయరమణ

పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 19 (లోకల్ గైడ్) : పెద్దపల్లి మండలం రాఘవాపూర్ (గొల్లపల్లి) గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో నూతన సీసీ రోడ్డు నిర్మాణం కోసం స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్లు, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో పెరిగే విద్యుత్ డిమాండ్‌కు కెపాసిటర్ బ్యాంకులతో పరిష్కారం

అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు అవసరాన్ని తగ్గిస్తున్న కెపాసిటర్ బ్యాంకులు

టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ వెల్లడి

ఖమ్మం, అక్టోబర్,19: లోకల్ గైడ్: విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరచడంతో పాటు వోల్టేజ్ స్థాయిలను నియంత్రించేందుకు 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో 2 ఎంవీఏఆర్, 1 ఎంవీఏఆర్ కెపాసిటర్ బ్యాంకులతో పాటు 11 కేవీ ఫీడర్ల వద్ద కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నట్లు ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి గారు తెలిపారు. ఇప్పటి వరకు క్షేత్ర స్థాయిలో 2 ఎంవీఏఆర్-62, 1 ఎంవీఏఆర్-62 కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఫీడర్లపై ఇండక్టివ్ లోడ్ అధికంగా ఉండటం వల్ల పవర్ ఫ్యాక్టర్ తగ్గే అవకాశం ఉంటుందని, కెపాసిటర్ బ్యాంకుల ఏర్పాటు ద్వారా పవర్ ఫ్యాక్టర్ మెరుగుపడటంతో పాటు విద్యుత్ ప్రవాహంలో నష్టాలను తగ్గించేందుకు అవకాశం ఉంటుందని ఎస్ఈ తెలిపారు. కెపాసిటర్ బ్యాంకుల ఏర్పాటుతో స్థిరమైన వోల్టేజ్‌తో నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు సాంకేతిక విద్యుత్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కెపాసిటర్ బ్యాంకుల ద్వారా పవర్ ట్రాన్స్‌ఫార్మర్లపై పడే భారం తగ్గి, వాటి సామర్థ్యాన్ని మరింత సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు.దీంతో అనేక ప్రాంతాల్లో పెరుగుతున్న లోడ్‌కు అనుగుణంగా వెంటనే అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని తగ్గించవచ్చనిఎస్ఈ తెలిపారు.ముఖ్యంగా ఫీడర్ చివరి ప్రాంతాల్లో వోల్టేజ్ ప్రొఫైల్ మెరుగుపడటంతో వినియోగదారులకు మరింత స్థిరమైన వోల్టేజ్ అందుతుందని వివరించారు. దీని ద్వారా విద్యుత్ పరికరాల పనితీరు మెరుగుపడటంతో పాటు సరఫరా నాణ్యత కూడా పెరుగుతుందని తెలిపారు.ఫీడర్లపై లోడ్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన ప్రాంతాల్లో కెపాసిటర్ బ్యాంకులు, వోల్టేజ్ బూస్టర్లు ఏర్పాటు చేయడం ద్వారా వోల్టేజ్ సమస్యలను తగ్గించి వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఈ తెలిపారు.

సిద్దిపేట జిల్లాలో అక్టోబర్ 22 నుంచి కుష్ఠు వ్యాధి గుర్తింపు సర్వే

ఇంటింటి సర్వేలో ప్రజలు ఆరోగ్య సిబ్బందికి సహకరించాలి: డీఎంహెచ్‌వో డాక్టర్ ధనరాజ్

సిద్దిపేట, అక్టోబర్ 19(లోకల్ గైడ్ న్యూస్) : దేశంలో 2030 నాటికి కుష్ఠు వ్యాధి నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీహెచ్ ధనరాజ్ తెలిపారు. ఇందులో భాగంగా సిద్దిపేట జిల్లాలో అక్టోబర్ 22 నుంచి నవంబర్ 4 వరకు కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 14 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి, నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు.జిల్లా లెప్రసీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ నిర్మల మాట్లాడుతూ, మైక్రోబ్యాక్టీరియం లెప్రే అనే సూక్ష్మజీవి వల్ల కుష్ఠు వ్యాధి వస్తుందని, ఇది ప్రధానంగా చర్మం, నరాలపై ప్రభావం చూపుతుందని తెలిపారు. ఈ వ్యాధి వంశపారంపర్యంగా సంక్రమించదని, సరైన చికిత్సతో పూర్తిగా నయం చేయవచ్చని వివరించారు.జిల్లాలోని అన్ని గ్రామాల్లో 273 మంది ఆరోగ్య పర్యవేక్షకుల పర్యవేక్షణలో 822 మంది ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహిస్తారని తెలిపారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలు, చేతులు, కాళ్లలో తిమ్మిర్లు లేదా మొద్దుబారడం, నొప్పి తెలియని మానని గాయాలు ఉన్నవారిని గుర్తించి నమోదు చేస్తారని పేర్కొన్నారు. అనుమానితులను పరీక్షల నిమిత్తం సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల వద్దకు పంపించి, వ్యాధి నిర్ధారణ అనంతరం చికిత్స అందిస్తారని వివరించారు.బహుళ ఔషధ చికిత్స (వీణు) ద్వారా వ్యాధి తీవ్రతను బట్టి 6 లేదా 12 నెలల

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకమల్ర రెడ్డి

ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి:

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 19 లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి 21 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో అందిన దరఖాస్తుల పరిష్కార పురోగతిని, పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించి, దరఖాస్తుదారులకు తగిన న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, సీఈఓ చందర్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు ప్రత్యేక పూజలు

ప్రభుత్వ విప్ విజయరమణ రావు

పెద్దపెల్లి జిల్లా అక్టోబర్19 (లోకల్ గైడ్) : పెద్దపల్లి పట్టణంలోని బాబా రాందేవ్ మందిరంలో దుర్గాభవానీ ఆలయంలో దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలో కొలువుదీరిన దుర్గామాత అమ్మవార్లను ప్రభుత్వ విప్ విజయరమణ రావు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచ్లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోటమైసమ్మ జాతరకు ఆబ్కారీ నిఘా..

అక్రమ మద్యం విక్రయాలపై కొరడా!

రెండు దుకాణాలపై కేసులు.. 22 మద్యం సీసాలు స్వాధీనం

కారేపల్లి, అక్టోబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్): కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలోని శ్రీ కోటమైసమ్మ ఆలయం వద్ద అక్టోబర్ 20 నుంచి ప్రారంభం కానున్న జాతర నేపథ్యంలో ఆబ్కారీ శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆలయ పరిసరాల్లోని కిరాణా దుకాణాలు, తాత్కాలిక దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్న రెండు కిరాణా దుకాణాల నిర్వాహకులపై కేసులు నమోదు చేసి, 22 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో కల్తీ మద్యం, సారాయి తయారీకి ఉపయోగించే పదార్థాలు లభించలేదని సింగరేణి మద్య నిషేధ, ఆబ్కారీ శాఖ పరిశీలకులు స్పష్టం చేశారు. ఆలయ పరిసరాల్లో కల్తీ మద్యం ఉన్నట్లు వచ్చిన ప్రచారానికి సంబంధించి తనిఖీల్లో ఎలాంటి ఆధారాలు లభించలేదని తెలిపారు. జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు ముందస్తు తనిఖీలు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. అనుమతి లేకుండా మద్యం విక్రయించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కొండాపూర్ దుర్గామాత ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు.. ఘనంగా అన్నదానం

మూలవిరాట్, పంచలోహ విగ్రహాల దాతలకు, బంగారు కళ్ళు సమర్పించిన దంపతులకు సన్మానం

లోకల్ గైడ్ కొండాపూర్, అక్టోబర్ 19: హైదరాబాద్‌లోని కొండాపూర్ ఆనంద్ నగర్ కాలనీ లో శ్రీ దుర్గామాత దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయంలోని మూలవిరాట్ అమ్మవారి విగ్రహాన్ని సమర్పించిన దాత శ్రీ నరేంద్ర జీస్తా, పంచలోహ ఉత్సవ విగ్రహాన్ని సమర్పించిన దాత కుమారి అస్మానీ అలంకృత సాగర్ అమ్మవారి విగ్రహానికి బంగారు కళ్ళని సమర్పించిన దాతలు శ్రీ రంగారావు--లక్ష్మి దంపతులను దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అమ్మవారి సేవకు విగ్రహాలను, బంగారు కళ్ళు సమర్పించి తమ భక్తిభావాన్ని, దాతృత్వాన్ని చాటుకున్న దాతల సేవలను కమిటీ సభ్యులు కొనియాడారు. దేవాలయ ఆధ్యాత్మిక వైభవానికి దాతల సహకారం ఎంతో విలువైనదని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు, స్థానిక మహిళలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు..

ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, విజయాలు నింపాలి

విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట అక్టోబర్ 19(లోకల్ గైడ్ న్యూస్) : తెలంగాణ ప్రజలకు విజయదశమి (దసరా) పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆకాంక్షించారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, ఆశయాలు, విజయాలను తీసుకురావాలని కోరుకున్నారు.తెలంగాణలో దసరా పండుగకు ప్రత్యేకమైన సాంస్కృతిక విశిష్టత ఉందని పేర్కొన్నారు. పండుగ రోజున జమ్మి చెట్టును పూజించి, జమ్మి ఆకులను బంగారంగా భావించి ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకోవడం, పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రజల ప్రత్యేక సంప్రదాయాలని తెలిపారు.పాలపిట్ట దర్శనాన్ని శుభసూచకంగా భావిస్తూ, జమ్మి ఆకుల ద్వారా ఆత్మీయతను పంచుకుంటూ బంధుమిత్రులతో ఆనందంగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, విజయాలను నింపాలని ఆకాంక్షించారు.దసరా పండుగ ప్రతి ఇంటా ఆనందోత్సాహాలను నింపాలని, రైతుల పంటలు సమృద్ధిగా పండాలని, పాడిపంటలతో పల్లెలు కళకళలాడాలని కోరుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని, దుర్గమ్మ ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు నిండాలని, ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆకాంక్షించారు.

దుర్గామాత మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ డీకే అరుణ

ఏలికట్ట అంబా భవానీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి:

పాల్గొన్న అందె బాబన్న, శ్రీ వర్ధన్ రెడ్డి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

లోకల్ గైడ్ షాద్ నగర్) : షాద్‌నగర్: దేవీ నవరాత్రుల సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో కొత్తూరు నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని, అనంతరం షాద్‌నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో గల గాయత్రి నగర్‌లో టీమ్ బ్రదర్స్ ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని సందర్శించి ఎంపీ డీకే అరుణ, షాద్‌నగర్ బీజేపీ కంటెస్టెడ్ అభ్యర్థి అందె బాబన్న, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏలికట్ట గ్రామంలోని శ్రీ అంబా భవానీమాత ఆలయాన్ని ఎంపీ డీకే అరుణ, బిజెపి నాయకులు దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ, దేవీ నవరాత్రుల పర్వదినాల్లో జగన్మాతను దర్శించుకోవడం ఎంతో ఆనందాన్ని, ఆధ్యాత్మిక ప్రశాంతతను అందిస్తుందని పేర్కొన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో తెలంగాణ రాష్ట్రం, షాద్‌నగర్ నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,వంశీకృష్ణ, దేపల్లి అశోక్ గౌడ్, పిట్టల సురేష్, అమడాపురం నరసింహ, రణధీర్ గౌడ్, గట్టు శివలింగం, చెంది మహేందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మటం రిషేక్, శ్రీనివాస చారి, గణేష్, మహేందర్ రెడ్డి, బాల్‌రెడ్డి, పసుల నరసింహ, లడ్డు, అంబటి శ్రీశైలం, అభిలాష్, భాస్కర్ పటేల్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, టీమ్ బ్రదర్స్ సభ్యులు పాల్గొన్నారు. నాయకులంతా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.

అమ్మవారికి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్

(లోకల్ గైడ్ షాద్ నగర్) : రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు చటన్‌పల్లిలో దేవి శరణం నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా చటన్‌పల్లిలో ప్రతిష్ఠించిన అమ్మవారిని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ఉత్సవాల నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ప్రారంభించారు. భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక భక్తిభావంతో పాటు సేవా స్ఫూర్తిని చాటుతున్నాయని, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. చటాన్‌పల్లిలో నవరాత్రి ఉత్సవాలు భక్తుల సందడి మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి. అమ్మవారి దర్శనం కోసం స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సి. పెంటయ్య, మురళీమోహన్, దిలీప్, మాజీ కౌన్సిలర్ చేగురి రాజేందర్ రెడ్డి, సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి, శ్రీశైలం గౌడ్, సిద్ధార్థ, జాంగారి రవి, కరుణాకర్, రవితేజ, మాధవులు యాదవ్, రాజు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, శ్రీనివాస్, విజయ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సీతారాం, చటన్‌పల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు..

తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మూత్రశాలలు ఏర్పాటు చేయాలి..

మూత్ర శాలల నిర్మాణం వందలాది ప్రజలకు ఉపయోగం

ప్రజా సమస్యలతో ప్రజా స్పేత్రం లోకి టీఆల్పీ పార్టీ.

మండల అధ్యక్షులు దర్గా వెంకటయ్య తాలూకా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ..



లోకల్ గైడ్ న్యూస్ 19 కొందుర్గ : కొందుర్గు మండల తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మూత్ర శాలలు లేక కార్యాలయానికి వచ్చే వందలాది మంది ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున ప్రజా వానిలో పిర్యాదు చేశారు మండల కేంద్రంలోని తహసిల్దారు ఆఫీసుకు ప్రతి రోజు వందలాది మంది ప్రజలు మహిళలు, వ్యాధిగ్రస్తులు, పిల్లలు అనేక అవసరాల కోసం వస్తూ కనీస అవసరం అయిన మూత్రశాలలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ చుట్టు పరిసరాలు రద్దీగా ఉండడం వలన బయటకు వెళ్ళలేక అత్యవసర పరిస్థితిని,ఆపుకోలేక తీవ్ర ఇబ్బందులకు అనారోగ్యాలకు గురవుతున్నారు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టి మూత్రశాలలు ఏర్పాటు చేయాలని మండల ప్రజావాణి అధికారులైన తహసిల్దార్ ,మీర్ అజమ్ అలీ,యం పి డి ఓ శ్రీరామ్ సర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలోమండలాధ్యక్షులు దర్గ వెంకటయ్య, తాలూకా ఉపాధ్యక్షులు మీదికేరి రాధాకృష్ణ, కాశ యాదయ్య, శేగ విద్యా సాగర్ పాల్గొన్నారు..

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ

ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్.



గండిపేట, అక్టోబర్ 17 లోకల్ గైడ్ : తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయానికి ప్రతికగా బతుకమ్మ పండుగని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు. నార్సింగి సర్కిల్ చిత్రపురి కాలనీ కాలనీలో వల్లభనేని హైమాంజలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ ...తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ సోదరభావం, పండుగ స్ఫూర్తిని పెంపొందించేలా ఈ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య సాగయాని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కార్యాలయ ఆవరణలో ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ వైస్ ప్రెసిడెంట్ ఆర్. రామకృష్ణ, చదలవాడ శ్రీనివాస్, భరత్ భూషణ్, సీఐ భూపతి, తుమ్మల ప్రసన్న కుమార్, అజయ్ తదితరులు హాజరై వేడుకల్లో పాల్గొన్నారు

శబరిమల మహా పాదయాత్రకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ రూ.50 వేల విరాళం

ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తూ శబరిమల మహా పాదయాత్ర విజయవంతం కావాలి

బీఆర్ఎస్ యువనాయకులు మురళీకృష్ణ యాదవ్

(లోకల్ గైడ్ షాద్ నగర్) : శ్రీ కలియుగవర్ధన్ శబరిమల మహా పాదయాత్ర బృందం ఆధ్వర్యంలో ఈ నెల 22-10-2026న లాల్పాహోడ్ గ్రామం నుంచి ప్రారంభం కానున్న మహా పాదయాత్రకు మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ రూ.50,000 విరాళంగా అందించారు. వేదగిరి వేద ఆంజనేయ స్వామి ఆశీస్సులతో చేపట్టనున్న ఈ మహా పాదయాత్ర విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ అంజయ్య యాదవ్ ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్థానిక మండల నాయకుల సమక్షంలో బీఆర్ఎస్ యువ నాయకులు మురళీకృష్ణ యాదవ్ పాదయాత్ర బృందానికి రూ.50 వేల నగదును అందించారు. ఈ సందర్భంగా నాయకులు అంజయ్య యాదవ్ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. భక్తి, ఆధ్యాత్మికత, స్వామివారి సేవాభావంతో చేపట్టే ఇలాంటి కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు హఫీజ్, శ్రీధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బంగారు స్వరూప రాములు తదితరులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

అయ్యప్ప కాలనీలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

కోలాటం, కేరళ డ్రమ్స్, డప్పుల దరువులతో ఉత్సాహంగా ఆడిపాడిన మహిళలు

ఆకట్టుకున్న చిన్నారుల కూచిపూడి నృత్యాలు

(లోకల్ గైడ్ షాద్ నగర్) : షాద్‌నగర్ అయ్యప్ప కాలనీలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. సంస్కార భారతి జాతీయ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో, అయ్యప్ప కాలనీ అభయాంజనేయ ఆలయ అభివృద్ధి కమిటీ, నవోదయ సేవాశ్రమం మరియు షాద్‌నగర్ తెలుగు రుచులు వారి సహకారంతో బతుకమ్మ ఉత్సవాలు, బతుకమ్మ అలంకరణ పోటీలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళా మూర్తులు పెద్ద ఎత్తున పాల్గొని, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా, ఆకర్షణీయంగా, సృజనాత్మకంగా తయారుచేసి ప్రదర్శించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పాటలు పాడుతూ, కేరళ డ్రమ్స్, డప్పుల దరువులు మరియు కోలాటాలతో ఉత్సాహంగా అడుగులు వేశారు. ఈ సందర్భంగా నృత్య గురువు భార్గవి ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు లయబద్ధంగా సాగి, ప్రాంగణంలోని ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పోటీలలో పాల్గొని సాంప్రదాయకంగా, అందంగా బతుకమ్మలను తయారు చేసిన విజేతలకు నిర్వాహకులు విలువైన బహుమతులను అందజేశారు. ప్రకృతిని పూజించే విశిష్ట పండుగ సంస్కార భారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ.వీ. రంగయ్య ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంస్కార భారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ.వీ. రంగయ్య మాట్లాడుతూ... "హిందూ సాంప్రదాయంలో ప్రకృతిని పూజించి, ఆరాధించే దివ్యమైన సంస్కృతి ఉంది. అందులో భాగంగానే బతుకమ్మ పండుగ రోజుల్లో ప్రకృతి ప్రసాదించిన రంగురంగుల పూలను అమ్మవారి స్వరూపంగా భావించి పూజిస్తాం. ఇది అక్కాచెల్లెళ్ల ఆత్మీయతను, పాడిపంటల సమృద్ధిని, చుట్టుపక్కల వారి మధ్య అన్యోన్యతను పెంచే తెలంగాణ ప్రత్యేక సాంస్కృతిక పండుగ" అని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో జి. రంగారెడ్డి, బి. రవీందర్ రెడ్డి, రంగనాథం, బెచుగం రమేష్, వార్డం శివాజీ, సరోజ బాల, బెజుగం శ్రీనివాస్, రామ్ చందర్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ధర్మ పరిరక్షణకు ప్రతీక ఆయుధ పూజ

హిందూ సమాజంలో ధైర్యం, ఐక్యత, సేవాభా వాన్ని పెంపొందించాలి

బజరంగ్‌దళ్ ఆయుధ పూజలో వి ఎచ్ పిరాష్ట్ర ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి

నారాయణపేట అక్టోబర్ 19 : హిందూ ధర్మ సంప్రదా యంలో ఆయుధ పూజకు విశిష్టమైన స్థానం ఉందని విశ్వహిందూ పరిషత్ తెలం గాణ రాష్ట్ర ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ పగుడా కుల బాలస్వామి పేర్కొ న్నారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించు కొని నారాయణపేట బజ రంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆయుధ పూజ నిర్వహించారు.సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని భవాని మాత మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి బాలస్వామి హాజరై మాట్లాడారు. ఆయుధ పూజ అనేది ధర్మాన్ని పరిరక్షించడానికి, సమాజాన్ని రక్షించడానికి, అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని పెంపొందించు కోవడానికి ప్రతీక అని వివరించారు.దుర్గామాత మహిషాసురుడిని సంహ రించి ధర్మాన్ని స్థాపించిన పురాణగాథ, శ్రీరాముడు రావణుడిపై విజయం సాధించిన విజయదశమి సంప్రదాయం ధర్మానికి అంతిమంగా విజయం లభిస్తుందనే సందేశాన్ని అందిస్తున్నాయని తెలి పారు. పురాతన కాలంలో రాజులు, సైనికులు తమ ఆయుధాలకు పూజలు నిర్వహించి దేశ, ప్రజా రక్షణకు సంకల్పించేవారని గుర్తుచేశారు. నేటి కాలం లోనూ ఆయుధ పూజ మనలో ఆత్మవిశ్వాసం, కర్తవ్యనిష్ఠ, క్రమశిక్షణ, ధర్మ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించాలని అన్నా రు.హిందూ సమాజం కుల మతాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని, పేద, ధనిక అనే తేడాలు లేకుం డా పరస్పర గౌరవంతో జీవించాలని బాలస్వామి పిలుపునిచ్చారు. సమాజం లో బలహీనులకు అండగా నిలవడం, మహిళలను గౌరవించడం, యువతలో దేశభక్తి, సేవాభావం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆయుధాలు అన్యాయానికి, దాడులకు సాధనాలు కాకుండా, చట్టబద్ధమైన రక్షణకు, ధర్మ బద్ధమైన కర్తవ్యానికి ప్రతీ కలుగా ఉండాలని స్పష్టం చేశారు.శక్తి ఉన్నంత మాత్రా న గొప్పతనం రాదు ఆ శక్తిని ధర్మ పరిరక్షణకు, సమాజ శ్రేయస్సుకు ఉపయోగించినప్పుడే దానికి నిజమైన సార్థకత లభిస్తుందన్నారు. విజయదశమి స్ఫూర్తితో ప్రతి హిందువు ధర్మాచర ణకు కట్టుబడి, సమాజ ఐక్యతకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ధర్మం గెలవాలి, అధర్మం నశించాలి, హిందూ సమాజంలో ఐక్యత వర్ధిల్లా లి అని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నారాయణపేట జిల్లా కార్యదర్శి శివకుమా ర్ , విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి ప్రవీణ్ కడదాస్ బజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ శ్రవణ్ కుమార్, గిరీష్ కర్రీ రాజశేఖర్ మేకల రామకృష్ణ, ఆకాష్ చక్రి . విజయ్ . శివ,రవి, చరణ్ నరేష్ , మోనేష్ , అనిల్, శివాజీ రవి ,తదితరులు పాల్గొన్నారు.

పండుగ సాయన్న జయం తి పోస్టర్ ఆవిష్కరణ

నారాయణపేట అక్టోబర్ 19:తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న ముదిరాజ్ 174 వ జయంతి సందర్భంగా నారాయణపేట పట్టణంలో సోమవారం ముదిరాజ్ నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు.ఈ నెల 22 వ తేదిన రాష్ట్ర స్థాయి లో రవింద్ర భారతి , హైదరా బాద్ నందు వేడుకల కార్యక్రమం నిర్వహిస్తుందనీ తెలిపారు, జిల్లా స్థాయి లో కలెక్టర్ కార్యాలయంలో, ప్రతి ప్రభుత్వ కార్యాలయా ల్లో అధికారికంగా నిర్వహి స్తుందన్నారు.ఈ కార్యక్ర మానికి పెద్ద ఎత్తున ముది రాజ్ లు హాజరు కావాలని, ఈ సమాచారం ప్రతి ముదిరాజ్ కు చేరవేస్తున్నా మని తెలిపారు.ఈ కార్య క్రమంలో సరాఫ్ నాగరాజ్ , ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎ.కాంత్ కుమార్, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు,బి.వెంకటయ్య, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు,ఎ.రాము, ముదిరాజ్ సంఘంయువత అధ్యక్షులు,ఆకుల బాలప్ప , కాకర్ల భీమయ్య,కొనంగేరి హన్మంతు , గొవింద్ గేరి లక్ష్మి కాంత్ ,పాండు, నర్సింహ,కె.జనర్దన్,ప్రవిన్, తదితరులు పాల్గొన్నారు. ముదిరాజ్ పెద్దలు, ముదిరాజ్ నాయకులు, ముదిరాజ్ యువత, ముదిరాజ్ సభ్యులు పండుగ సాయన్న 174 వ జయంతి వేడుకల్లో కచ్చితంగా మీకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో విధిగా హాజరుకావాలని కోరారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటప్రి రెండెళ్ళి

కలెక్టరేట్ ప్రజావాణికి 3 ఫిర్యాదులు

నారాయణపేట అక్టోబర్ 19: నారాయణపేట కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన మూడు ఫిర్యాదులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరిం చాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను అధికారుల కు సూచించారు. జిల్లాలోని వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ ను విన్నవిస్తూ అర్జీలు సమర్పిం చారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్క రించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించా రు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యల పరిష్కారం కు అధిక ప్రాధాన్యం.. ...

2 వ వార్డ్ త్రాగు నీటి సమస్యను తీర్చి ..

6వ వార్డులో వీధి దీపాలు ఏర్పాటు..

అభివృద్ధికి అంకిత భావం గల నేత....

చౌడపురం ప్రభాకర్ కొండూర్ గ్రామ సర్పంచ్..

లోకల్ గైడ్ న్యూస్ 19 కొండుర్గ్.. : దసరా పండగ పురస్కరించుకొని గ్రామంలో ప్రజలకు ఎలాంటి. ఇబ్బందులు కలగకుండా ,స్మేత్ర స్థాయిలో పర్యవేక్షించి తన దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తూ ,గ్రామ ప్రజలకు సేవ చేయటంలో ముందు వరుసలో ఉన్న ఏకైక నాయకుడు. ఎచౌడపురం ప్రభాకర్,నేడు ,6 వ వార్డులో దసరా.పండగను విజయ వంతంగా చక్కగ బతుకమ్మ .సంబరాలు మహిళా సోదరి మణులు జరుపుకోవాలని వీధి దీపాలను ఏర్పాటు చేస్తూ.. ,2 వ వార్డులో మంచి నీటి సమస్యను గుర్తించి మోటర్ పంపు సెట్ను రిపేర్ చేయించి.ఆ కాలనీ వాసులనీటి కష్టాలనుతీర్చారుఈసందర్భంగా గ్రామ ప్రజలు నిజాయితీ గల అంకిత భావం గల నాయకుణ్ణి సేవలను కొనియాడుతూ ఆయనకు కృతజ్ఞతలు.. తెలిపారు..ఈ కార్యక్రమంలో 6వ వార్డు సభ్యులు దాసరి మద్ది శ్రీకాంత్ లైన్మెన్ ,రామలింగం రామస్వామి. కావలి మల్లేష్ తీగలపల్లి దశరథం పాల్గొన్నారు....

కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు.

జిల్లేడు చౌదరిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.శేఖర్.

వనంపల్లి గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ.

జిల్లేడు చౌదరిగూడెం (లోకల్ గైడ్) : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రతి పేదవాడి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నదని జిల్లేడు చౌదరిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.శేఖర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వనంపల్లి గ్రామం లో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పని తీరుకు నేటి కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనకు నక్కకు నాగ లోకానికి ఉన్న వ్యత్యాసం కలదన్నారు. పది సంవత్సరాలు పాలించిన బీ ఆర్ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు ను పంపిణీ చేయలేదని విమర్శించారు.మన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో అడిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డును మంజూరు చేయటమే కాకుండా అరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తూ పేద కుటుంబానికి పెద్దకొడుగా మన ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎన్.శేఖర్,తాసిల్దార్ భాస్కర్,సర్పంచ్ అరుణ యాదయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజగోపాల్ రెడ్డి,యాదయ్య, నర్సింలు, మల్లేష్,కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు రజిత,వెంకట నరసింహారెడ్డి, ఎస్. ఆంజనేయులు, సర్పంచులు బోయ రామచంద్రయ్య,బందయ్య, నీలయ్య, సి.భాస్కర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మునిగలవీడు.

లోకల్ గైడ్ అక్టోబర్ 19 : మహబూబాబాద్ జిల్లా మునిగలవీడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మునిగలవీడు: మునిగలవీడులోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2007-2008 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా జరిగింది. పాఠశాల విద్యను పూర్తి చేసుకుని దాదాపు 19 వసంతాలు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒకే చోట చేరి నాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. "ఎన్ని కోట్లు కూడబెట్టినా, కొనలేని కాలం మన బాల్యం" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాటి సహచర విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు అందుకున్నారు. పాఠశాల అభివృద్ధికి, నేటి విద్యార్థుల తోడు పడతాం అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు తమ ప్రస్తుత జీవన స్థితిగతులను పంచుకుంటూ, పాఠశాల రోజుల్లో గడిపిన క్షణాలను గుర్తుచేసుకుని ఉత్సాహంగా గడిపారు.

దసరా రావణాసుర దహన కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మురళి నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్

లోకల్ గైడ్ అక్టోబర్ 19మహబూబాబాద్ జిల్లా : కేంద్రంలో దసరా పండుగ సందర్భంగా రేపు నిర్వహించనున్న రావణాసుర దహన కార్యక్రమానికి సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమం జరిగే ప్రదేశంలో భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. రావణాసుర దహన కార్యక్రమాన్ని ప్రజలందరూ సురక్షితంగా, ప్రశాంత వాతావరణంలో వీక్షించేలా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. దసరా పండుగను ప్రజలందరూ కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, కార్యక్రమానికి హాజరయ్యే ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ పుచ్చకాయల సరిత, బొల్లు రాజు, మండల అధ్యక్షుడు బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, పెండ్యాల శ్రీనివాస్, డి ఈ ఉపేందర్ , శానిటైజర్ ఇన్స్పెక్టర్, శ్రీహరి, జవాన్ కృష్ణ,సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది,ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి మీడియానే కంటి చూపు!

అధికారాన్ని ప్రశ్నించడం, ప్రజల గొంతుకను వినిపించడం, పాలనలో పారదర్శకతను కోరడం మీడియా ప్రధాన బాధ్యతలు. స్వేచ్ఛాయుతమైన, నిష్పాక్షికమైన జర్నలిజంతోనే ప్రజాస్వామ్యానికి అసలైన బలం. ఉదయం నిద్రలేవగానే వార్తాపత్రికను తిరగేయడం, టెలివిజన్‌లో వార్తలు చూడటం, మొబైల్ ఫోన్‌లో తాజా పరిణామాలను తెలుసుకోవడం నేటి జీవితంలో భాగమయ్యాయి. అయితే వార్తలు తెలుసుకోవడం అనేది కేవలం రోజువారీ అలవాటు కాదు. ప్రజల ఆలోచనా విధానాన్ని, సామాజిక అవగాహనను, ప్రభుత్వంపై అభిప్రాయాన్ని, ఓటు హక్కు వినియోగాన్ని ప్రభావితం చేసే శక్తి సమాచారానికి ఉంది. ఆ సమాచారాన్ని సేకరించి, పరిశీలించి, ప్రజలకు అందించే బాధ్యతను మీడియా నిర్వహిస్తుంది. అందుకే ప్రజాస్వామ్యానికి మీడియా కంటి చూపు వంటిది. ప్రజాస్వామ్యం అంటే ఐదేళ్లకోసారి ఎన్నికలు నిర్వహించడం, ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం మాత్రమే కాదు. ప్రభుత్వ నిర్ణయాల్లో పారదర్శకత, అధికారుల జవాబుదారీతనం, పౌర హక్కుల పరిరక్షణ, ప్రజాభిప్రాయానికి గౌరవం కూడా అంతే ముఖ్యం. వీటన్నింటికీ ఆధారాలతో కూడిన విశ్వసనీయ సమాచారం అవసరం. ప్రజలకు వాస్తవాలు తెలియనప్పుడు తమ హక్కులను వినియోగించుకోవడం, పాలకులను ప్రశ్నించడం, సరైన నిర్ణయాలు తీసుకోవడం కష్టమవుతుంది. ఈ పరిస్థితిలో స్వతంత్ర మీడియా పాత్ర కీలకంగా మారుతుంది.

నాలుగో స్తంభం.. ప్రజల పక్షాన నిలబడినప్పుడే!

శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల పనితీరును ప్రజల దృష్టికి తీసుకురావడం, ప్రభుత్వ విధానాల ప్రభావాన్ని విశ్లేషించడం, అధికార దుర్వినియోగాన్ని వెలుగులోకి తేవడం మీడియా నిర్వహించాల్సిన ప్రజాప్రయోజన బాధ్యతలు. అందుకే దాన్ని ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభంగా అభివర్ణిస్తారు. ఇది రాజ్యాంగం ప్రత్యేకంగా కల్పించిన అధికారిక హోదా కాకపోయినా, ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా ప్రాధాన్యాన్ని సూచిస్తుంది. అయితే మీడియా ఉనికి మాత్రమే ప్రజాస్వామ్యానికి బలం కాదు. అది ఎలా పనిచేస్తుందన్నదే అసలు ప్రశ్న. అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించకుండా వారి ప్రకటనలను యథాతథంగా ప్రచురించడం, రాజకీయ నాయకుల వాదనలకే ప్రాధాన్యం ఇవ్వడం, ప్రజల సమస్యలను విస్మరించడం వల్ల మీడియా తన ప్రాథమిక బాధ్యతను కోల్పోతుంది. వార్తల సేకరణలో స్వతంత్రత, ప్రచురణలో నిష్పాక్షికత, విశ్లేషణలో వివేకం ఉన్నప్పుడే ప్రజలకు నిజమైన ప్రయోజనం కలుగుతుంది.

ఓటరు చైతన్యానికి విశ్వసనీయ సమాచారం

ప్రజాస్వామ్యంలో ఓటరు నిర్ణయం అత్యంత కీలకం. అభ్యర్థుల నేపథ్యం, వారి ప్రజాప్రతినిధిగా గత పనితీరు, రాజకీయ పార్టీల విధానాలు, ఎన్నికల హామీలు, ప్రభుత్వ కార్యక్రమాల అమలు వంటి అంశాలపై సమగ్ర సమాచారం అందినప్పుడే ఓటరు స్వతంత్రంగా నిర్ణయం తీసుకోగలడు. ప్రచార హోరులో వినిపించే వాదనలను వాస్తవాలుగా స్వీకరించకుండా, వాటి వెనుక ఉన్న ఆధారాలను పరిశీలించేలా ప్రజలను చైతన్యపరచడం మీడి యా బాధ్యత. ప్రభుత్వ పథకాల అర్హతలు, దరఖాస్తు విధానాలు, పౌర సేవలు, చట్టపరమైన హక్కుల గురించి ప్రజలకు వివరించడం కూడా జర్నలిజంలో ముఖ్యమైన భాగం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, అట్టడుగు వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రజలను చైతన్యవంతం చేయడం అంటే ఏదో ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేయడం కాదు. అన్ని పక్షాల వాదనలను పరిశీలించి, ఆధారాలతో కూడిన సమాచారాన్ని అందించడం.

ప్రశ్నించే జర్నలిజమే జవాబుదారీతనానికి పునాది

ప్రజాధనం ఎక్కడ ఖర్చవుతోంది? సంక్షేమ పథకాలు అర్హులకు చేరుతున్నాయా? రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా? ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, మందులు అందుబాటులో ఉన్నాయా? ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించారా? స్థానిక సంస్థలు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నాయా? ఇటువంటి ప్రశ్నలకు సమాధానాలు వెతకడం ప్రజాప్రయోజన జర్నలిజం లక్షణం. సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించడం, ప్రభుత్వ ఉత్తర్వులు, నివేదికలు, బడ్జెట్ గణాంకాలను పరిశీలించడం, బాధితుల వాంగ్మూలాలను నమోదు చేయడం, సంబంధిత అధికారుల వివరణలు కోరడం ద్వారా సమస్యల మూలాలను వెలికితీయవచ్చు. అయితే ఒక ఆరోపణను ప్రచురించడం వేరు, దాన్ని నిరూపితమైన వాస్తవంగా ప్రకటించడం వేరు. పత్రాలు, ప్రత్యక్ష ఆధారాలు, సంబంధిత వ్యక్తుల స్పందనలు పరిశీలించకుండా కథనాలు ప్రచురించడం బాధ్యతాయుత జర్నలిజం కాదు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం అంటే ప్రభుత్వ వ్యతిరేకత కాదు. ప్రజాధనంతో నిర్వహించే పాలన ప్రజలకు జవాబుదారీగా ఉండాలనే ప్రజాస్వామ్య సూత్రాన్ని అమలు చేయడమే. అదే విధంగా ప్రభుత్వ పనితీరులో మంచి అంశాలు ఉంటే వాటిని గుర్తించడం, లోపాలు ఉంటే ఆధారాలతో వెల్లడించడం కూడా మీడియా నిష్పాక్షికతలో భాగమే.

అణగారిన వర్గాలకు అండగా నిలవాలి

సామాజికంగా, ఆర్థికంగా బలమైనవారు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగలరు. కానీ భూమి కోల్పోయిన రైతు, కనీస వేతనం అందని కార్మికుడు, సంక్షేమ పథకానికి దూరమైన అర్హుడు, వైద్య సేవలు అందక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబం తమ గోడును వినిపించుకోవడానికి అనేక అడ్డంకులు ఎదుర్కొంటారు. ఇలాంటి ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం మీడియా నిర్వహించాల్సిన సామాజిక బాధ్యత. అయితే బాధితుల వేదనను చూపించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడం దగ్గరే కథనం ఆగిపోకూడదు. సంబంధిత చట్టాలు ఏమి చెబుతున్నాయి? అధికారులు ఏం స్పందించారు? సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలేమిటి? బాధితులకు న్యాయం జరిగిందా? వంటి అంశాలను కూడా అనుసరించాలి. వార్త ప్రచురణతో బాధ్యత ముగియదు. ప్రజాప్రయోజన సమస్యల పరిష్కారం వరకు పర్యవేక్షణ కొనసాగాలి.

మీడియా స్వేచ్ఛకు పెరుగుతున్న సవాళ్లు

నేటి సమాచార ప్రపంచంలో మీడియా అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. వాటిలో పెయిడ్ న్యూస్ ప్రధానమైనది. డబ్బు లేదా ఇతర ప్రయోజనాలకు ప్రతిఫలంగా వార్తల రూపంలో ప్రచారం చేయడం ప్రజలను తప్పుదారి పట్టిస్తుంది. ప్రకటనలను వార్తలుగా చూపించడం వల్ల సమాచారం, ప్రచారం మధ్య ఉన్న తేడా చెరిగిపోతుంది. అందువల్ల వాణిజ్య ప్రయోజనాలు, సంపాదకీయ నిర్ణయాల మధ్య స్పష్టమైన విభజన అవసరం. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం, పాత వీడియోలు, సందర్భం మార్చిన చిత్రాలు వేగంగా వ్యాపిస్తున్నాయి. వీక్షణలు, స్పందనలు పెంచుకోవాలనే పోటీలో కొన్ని సంస్థలు నిర్ధారణ లేని సమాచారాన్ని ప్రచురించడం ఆందోళనకరం. వార్తను ముందుగా ప్రచురించడం కంటే, దాన్ని సరిగ్గా నిర్ధారించి ప్రచురించడం ముఖ్యం.రాజకీయ, కార్పొరేట్ ఒత్తిళ్లు కూడా సంపాదకీయ స్వేచ్ఛను ప్రభావితం చేసే ప్రమాదం ఉంది. ప్రకటనల ఆదాయంపై అధికంగా ఆధారపడటం, యాజమాన్య ప్రయోజనాలు, జర్నలిస్టులపై బెదిరింపులు, దాడులు, న్యాయపరమైన ఒత్తిళ్లు స్వేచ్ఛాయుత రిపోర్టింగ్‌కు ఆటంకాలుగా మారవచ్చు. అదే సమయంలో వీక్షకులను ఆకర్షించేందుకు వివాదాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి, విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, స్థానిక పాలన వంటి ప్రజలకు నేరుగా సంబంధించిన అంశాలను విస్మరించడం కూడా మీడియా విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. మరో ముఖ్యమైన సమస్య మీడియా విచారణ. న్యాయస్థానం తీర్పు వెలువడకముందే ఒక వ్యక్తిని దోషిగా చిత్రీకరించడం న్యాయసూత్రాలకు విరుద్ధం. ఆరోపణలు, నిర్ధారిత వాస్తవాలు, న్యాయస్థానంలో నిరూపితమైన నేరం మధ్య తేడాను గుర్తించాలి. బాధితుల గౌరవాన్ని కాపాడుతూనే, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల హక్కులను కూడా గౌరవించాలి.

స్వేచ్ఛ హక్కే.. బాధ్యత కూడా!

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఖ) భావప్రకటన స్వేచ్ఛకు హామీ ఇస్తుంది. పత్రికా స్వేచ్ఛకు ప్రత్యేకంగా ఒక అధికరణం లేకపోయినా, దానిని భావప్రకటన స్వేచ్ఛలో భాగంగా న్యాయవ్యవస్థ గుర్తించింది. అదే సమయంలో ఆర్టికల్ 19(2)లో పేర్కొన్న రాజ్యాంగబద్ధ పరిమితులు వర్తిస్తాయి.పత్రికా స్వేచ్ఛను కాపాడటం అంటే మీడియా చేసే ప్రతి చర్యను సమర్థించడం కాదు. ప్రభుత్వాలు విమర్శలను సహించే ప్రజాస్వామ్య సంస్కృతిని పెంపొందించాలి. మీడియా సంస్థలు కూడా ఆధారాలు లేని ఆరోపణలు, విద్వేష ప్రచారం, వ్యక్తిగత గోప్యతకు అనవసర భంగం కలిగించే కథనాలకు దూరంగా ఉండాలి. స్వేచ్ఛపై ఆంక్షలు విధించే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి హాని కలిగించినట్లే, స్వేచ్ఛ పేరుతో బాధ్యతలను విస్మరించడం కూడా సమర్థనీయం కాదు.

విశ్వసనీయ మీడియా కోసం కార్యాచరణ అవసరం

మీడియా సంస్థలు రాజకీయ, వ్యాపార ప్రయోజనాల నుంచి సంపాదకీయ నిర్ణయాలను వేరు చేసే పారదర్శక విధానాలను అమలు చేయాలి. ప్రచురణకు ముందు సమాచారం, పత్రాలు, గణాంకాలు, సంబంధిత వ్యక్తుల స్పందనలను నిర్ధారించాలి. తప్పులు జరిగితే వాటిని దాచిపెట్టకుండా సత్వరమే సవరణలు, వివరణలు ఇవ్వాలి. జర్నలిస్టులకు న్యాయమైన వేతనాలు, ఉద్యోగ భద్రత, వృత్తిపరమైన స్వేచ్ఛ, తగిన రక్షణ కల్పించాలి. ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించే స్వతంత్ర, పారదర్శక వ్యవస్థలు బలోపేతం కావాలి. ఈ ప్రక్రియలో ప్రభుత్వ నియంత్రణ విమర్శలను అణచివేసే సాధనంగా మారకుండా జాగ్రత్తపడాలి. ప్రజల్లో మీడియా అక్షరాస్యతను పెంపొందించడం కూడా అత్యవసరం. వార్త ఎక్కడి నుంచి వచ్చింది? దానికి ఆధారాలున్నాయా? అది తాజా సమాచారమా, పాతదా? వాస్తవాన్ని అభిప్రాయం నుంచి వేరు చేయగలమా? అనే ప్రశ్నలు వేసే అలవాటు ప్రజలకు ఉండాలి. మీడియా సంస్థలు కూడా విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, పర్యావరణం, స్థానిక పాలన, పౌర హక్కులపై లోతైన పరిశోధనాత్మక కథనాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

ముగింపు

ప్రజాస్వామ్యంలో మీడియా బలం అది ఎంత గట్టిగా మాట్లాడుతుందన్నదానిలో లేదు. ఎంత నిజాయితీగా వాస్తవాలను వెలుగులోకి తెస్తుంది, అధికారాన్ని ఎంత బాధ్యతాయుతంగా ప్రశ్నిస్తుంది, ప్రజల సమస్యలకు ఎంత ప్రాధాన్యం ఇస్తుంది, తనపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని ఎంతవరకు నిలబట్టుకుంటుంది అన్నదానిలో ఉంది. ప్రభుత్వాలు మీడియా స్వేచ్ఛను గౌరవించాలి. మీడియా సంస్థలు వాస్తవ నిర్ధారణ, నిష్పాక్షికత, ప్రజాప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. జర్నలిస్టులు వృత్తి నైతికతను పాటించాలి. ప్రజలు కూడా వార్తలను గుడ్డిగా నమ్మకుండా, ఆధారాలను పరిశీలించి, ప్రశ్నించే వివేకాన్ని అలవరచుకోవాలి. ప్రజాస్వామ్యానికి మీడియా కంటి చూపు మాత్రమే కాదు.. పాలనలోని లోపాలను గుర్తించే అద్దం, ప్రజల గొంతుకను వినిపించే వేదిక, అధికారానికి జవాబుదారీతనాన్ని గుర్తుచేసే వ్యవస్థ కూడా. ఆ పాత్రను స్వతంత్రంగా, నిజాయితీగా, నిర్భయంగా నిర్వహించినప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన బలం చేకూరుతుంది.

కేఎల్ఐ కాలువలో వ్యక్తి గల్లంతు!

మోటారు మరమ్మతు చేస్తుండగా ప్రమాదం

చెన్నకేశవులు కోసం ఫైర్ సిబ్బంది గాలింపు

కాలువ వద్దకు భారీగా చేరుకున్న గ్రామస్తులు





మిడ్జిల్ అక్టోబర్ 19(లోకల్ గైడ్): మండలంలోని అయ్యవారిపల్లి గ్రామ శివారులో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామ సమీపంలోని కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (కేఎల్ఐ) కాలువ 97వ కిలోమీటర్ వద్ద మిడ్జిల్ మండలం అయ్యవారిపల్లికి చెందిన చెన్నకేశవులు ప్రమాదవశాత్తు కాలువలో పడి గల్లంతయ్యాడు. ఈ ఘటన సోమవారం చోటుచేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల కథనం ప్రకారం.. చెన్నకేశవులు మధ్యాహ్నం కాలువలో స్నానం చేసేందుకు వెళ్లాడు. అనంతరం కాలువలో ఉన్న మోటారును మరమ్మతు చేసేందుకు నీటిలోకి దిగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నీటి ఉధృతికి కొట్టుకుపోయి గల్లంతైనట్లు స్థానికులు పేర్కొన్నారు సమాచారం అందుకున్న జడ్చర్ల అగ్నిమాపక శాఖ ఫైర్ ఎస్ఐ రాజేందర్, ఏఎస్ఐ మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది రెస్క్యూ బోర్డు సహాయంతో కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం వరకు గాలించినప్పటికీ చెన్నకేశవులు ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

ఘటనాస్థలాన్ని పరిశీలించిన అధికారులు

ఘటన గురించి తెలుసుకున్న తహసీల్దార్ రాఘవేందర్‌రెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు అధికారులు కాలువ ప్రాంతాన్ని పరిశీలించారు. మరోవైపు, చెన్నకేశవులు గల్లంతైన విషయం తెలియడంతో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో కాలువ వద్దకు చేరుకున్నారు.గల్లంతైన చెన్నకేశవులుకు భార్య ధనలక్ష్మి, కుమారుడు జశ్వంత్ ఉన్నట్లు స్థానికులు తెలిపారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి గల్లంతు కావడంతో వారి పరిస్థితి ఆందోళనకరంగా మారింది.

నిరుపేద కుటుంబానికి అండగా భాస్కర్ నాయక్

యాదమ్మ మృతి.. బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం

మిడ్జిల్ అక్టోబర్ 19(లోకల్ గైడ్): : నిరుపేద కుటుంబంలో విషాదం నెలకొనగా, ఆ కుటుంబానికి స్వచ్ఛంద సేవకుడు జర్పుల భాస్కర్ నాయక్ అండగా నిలిచారు. మిడ్జిల్ మండలానికి చెందిన వనరాశి రాములు భార్య యాదమ్మ అనారోగ్యంతో లేదా ఇతర కారణాలతో మృతి చెందగా, కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని తెలుసుకున్న భాస్కర్ నాయక్ మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు. యాదమ్మ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన భాస్కర్ నాయక్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తనవంతు సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుతున్న ఆయనను స్థానికులు అభినందిస్తున్నారు

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భరోసా!

మంచుకొండ ప్రమాదంలో దంపతుల మృతి.. మృతుల కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే --- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్

ఖమ్మం, అక్టోబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్): మంచుకొండ పెట్రోల్ బంకు సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గాదెపాడు గ్రామపంచాయతీకి చెందిన మధ్యపోయిన వెంకటేశ్వర్లు, ఆయన భార్య మధ్యపోయిన రమ్య మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఆటోను స్కార్పియో వాహనం బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆటోలో ప్రయాణిస్తున్న మరో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, వారు ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. విషాదకర ఘటనపై స్పందించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. రఘునాథపాలెం సీఐతో పాటు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి పోస్టుమార్టం ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆసుపత్రి మార్చురీకి చేరుకుని మృతదేహాలను పరిశీలించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ంమృతుడు వెంకటేశ్వర్లు తండ్రికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం కుటుంబ సభ్యులకు ధైర్యాన్నిచ్చింది.

బాధిత కుటుంబానికి సర్పంచ్ రంజిత్ కుమార్ అండ

గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ కూడా బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలిపారు. గ్రామానికి చెందిన దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబానికి అండగా నిలి

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రెండెన్న

బంట్వారంలో బతుకమ్మ సంబురాలు.

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ.
- ఘనంగా వేడుకలు..ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు.
- సర్పంచ్ దుర్గం చెరువు మల్లేశం.

లోకల్ గైడ్/బంట్వారం: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు బంట్వారం మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ నిర్వహించే బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. దీంతో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దుర్గం చెరువు మల్లేశం మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా వస్తున్న మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ప్రకృతితో మానవుడికి ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఐక్యతకు ప్రతీకగా బతుకమ్మ. బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు తెలంగాణ ప్రత్యేక సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెబుతాయని మల్లేశం పేర్కొన్నారు. సంప్రదాయ పండుగల నిర్వహణ ద్వారా మన ప్రాంతీయ విశిష్టతను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ వేడుకల్లో మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జీడిమెట్ల ఆర్టీసీ డిపోలో ఘనంగా ఆయుధ పూజలు

భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన జాలిగం రాకేష్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీ ఆర్టీసీ) జీడిమెట్ల డిపోలో ఆయుధ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాలిగం రాకేష్ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్టీసీకి సంబంధించిన వాహనాలు, పనిముట్లకు పూజలు చేశారు. సంస్థ అభివృద్ధి చెందాలని, ఆర్టీసీ కార్మికులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణ సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ప్రతినిధులు, కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఆయుధ పూజ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.

ఏస్ ఎలిసియన్ గార్డెన్ కమ్యూనిటీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

వార్డు మెంబర్ రక్తపు జంగం గౌడ్ సహకారంతో మహిళల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రాయల్ ఏస్ ఎలిసియన్ గార్డెన్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లో బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. వార్డు మెంబర్ రక్తపు జంగం గౌడ్ గారి సహకారంతో, హేమలత ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ బద్దంగా చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడారు. ఆటపాటలతో అపార్ట్‌మెంట్ ప్రాంగణం మొత్తం సందడిగా మారింది. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఈ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్ రక్తపు జంగం గౌడ్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి నిదర్శనమని, ఇలాంటి వేడుకలు కమ్యూనిటీలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. మహిళలు ఇంత చక్కగా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని, భవిష్యత్తులో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో హేమలత తో పాటు ప్రసన్న, నిర్వికార, లత, రాధిక తదితర మహిళలు కీలక పాత్ర పోషించారు. కమ్యూనిటీకి చెందిన అనేక మంది మహిళలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను జయప్రదం చేశారు.

దసరాకూ అందని ఆసరా.. కొత్త పెన్షన్లపై హామీలేనా

పండుగ పూటా పింఛన్‌దారుల ఎదురుచూపులు.

అర్హులకు వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలి.

బీవీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు.

లోకల్ గైడ్/బంట్వారం: తెలంగాణ రాష్ట్రంలో ఆసరా పెన్షన్ల పంపిణీలో జాప్యం కారణంగా దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి (బీవీహెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు ఆవేదన వ్యక్తం చేశారు. దసరా పండుగ వచ్చినా పెన్షన్లు అందక లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి ఐదో తేదీలోపు పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త ఆసరా పెన్షన్లు మంజూరు చేస్తామని ఆశలు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఉగాది, ఆగస్టు 15, దసరా వంటి సందర్భాల్లో కొత్త పెన్షన్లు వస్తాయని ఎదురుచూసిన అర్హులకు నిరాశే మిగిలిందన్నారు. దసరా పండుగకు ముందే అర్హులైన లబ్ధిదారుల జాబితాను ప్రకటించి కొత్త పెన్షన్లు పంపిణీ చేస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ, ఇప్పటివరకు ఆ హామీ అమలుకు నోచుకోలేదని ఆయన ఆరోపించారు. దీంతో కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఆసరా పెన్షన్లు అనేక పేద కుటుంబాలకు జీవనాధారమని, వాటి పంపిణీలో జాప్యం వల్ల నిత్యావసరాలు తీర్చుకోవడంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని నర్సిములు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న పెన్షన్లను పంపిణీ చేయడంతో పాటు, అర్హులైన కొత్త లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి ఐదో తేదీలోపు పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని అర్హులైన పేదలకు న్యాయం చేయాలని కావలి నర్సిములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నవంబర్ 15 నాటికి వెలుగుమట్ల కాలనీ నిర్మాణాలు పూర్తి చేయాలి...

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

అక్టోబర్ నెలాఖరులోగా అన్ని ఇళ్ల స్లాబుల నిర్మాణం పూర్తి చేయాలి

ప్రతి మూడు రోజులకు పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలి

నవంబర్ 8 నాటికి ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ ప్యానెళ్ల ఏర్పాటు పూర్తి చేయాలి

డిసెంబర్ 9న ముఖ్యమంత్రి చేతుల మీదుగా వెలుగుమట్ల కాలనీ ప్రారంభోత్సవం

వెలుగుమట్ల కాలనీని పరిశీలించి మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల

ఖమ్మం, అక్టోబర్- 19: లోకల్ గైడ్: వెలుగుమట్ల కాలనీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటు కాలనీలో చేపడుతున్న అన్ని మౌళిక వసతుల పనులను నవంబర్ 15వ తేదీ నాటికి నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం వెలుగుమట్ల కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి మంత్రి పరిశీలించి, మీడియా సమావేశం నిర్వహించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వెలుగుమట్ల కాలనీలో నిర్మాణం ప్రారంభించిన 300 ఇళ్లను నవంబర్ 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి ఇంటి నిర్మాణ స్థితిగతులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు, పూర్తికావాల్సిన పనులు, పనుల పురోగతితో కూడిన నివేదికను ప్రత్యేకంగా సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని సూచించారు. ప్రతి రోజూ పనులను పర్యవేక్షిస్తూ, ప్రతి మూడు రోజులకు ఒకసారి పురోగతి నివేదికను కలెక్టర్‌కు అందించాలన్నారు. అన్ని ఇళ్లను ఒకే నమూనాలో, ఆకర్షణీయంగా నిర్మించాలని, ఒకే రంగులో తీర్చిదిద్దాలని సూచించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి పగలు, రాత్రి పనులు కొనసాగించాలని ఆదేశించారు. అక్టోబర్ నెలాఖరులోగా అన్ని ఇళ్ల స్లాబుల నిర్మాణం పూర్తి చేయాలని, విద్యుత్ పనులను కూడా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. కాలనీలో అన్ని మౌళిక వసతులు ఒకేసారి పూర్తి చేయాలి: ఇళ్ల నిర్మాణంతోపాటు రహదారులు, డ్రైనేజీలు, ఎనిమిది దుకాణాలతో కూడిన షాపింగ్ కాంప్లెక్స్, బస్తీ దవాఖానా, కమ్యూనిటీ హాల్, అంగన్‌వాడీ కేంద్రం తదితర మౌళిక వసతుల పనులను కూడా నవంబర్ 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. అన్ని పనులను సమాంతరంగా చేపట్టాలని, ఏ పనిలోనూ జాప్యం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. కాలనీలోని ప్రతి ఇంటికి త్రాగునీటి పైపులైన్ ఏర్పాటు చేసి, ఇంటి వద్దనే త్రాగునీటి కుళాయి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కాలనీకి అవసరమైన రహదారులను నిరించాలని సూచించారు.మున్సిపల్ కమీషనర్ ప్రతి మూడు రోజులకు ఒకసారి కాలనీని సందర్శించి పనుల నాణ్యత, పురోగతిని స్వయంగా పరిశీలించాలని ఆదేశించారు. అన్ని సౌకర్యాలతో వెలుగుమట్ల కాలనీని ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు.దీపావళి నాటికి సోలార్ రూఫ్‌టాప్ ప్యానెళ్ల ఏర్పాటు: కాలనీలోని ప్రతి ఇంటిపై సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. ఇందుకు అవసరమైన అనుమతులను ఇంధన శాఖ కార్యదర్శి ద్వారా పొందేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నవంబర్ 8వ తేదీ దీపావళి నాటికి సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు సంబంధించిన పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. డిసెంబర్ 9న ముఖ్యమంత్రి చేతుల మీదుగా కాలనీ ప్రారంభోత్సవం: వెలుగుమట్ల కాలనీని డిసెంబర్ 9వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. అప్పటికి కాలనీలోని అన్ని ఇళ్లు, రహదారులు, డ్రైనేజీలు, ఇతర మౌళిక వసతులు అందుబాటులోకి రావాలని స్పష్టం చేశారు. కాలనీకి సంబంధించిన పేరును ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం సందర్భంగా ప్రకటిస్తారని తెలిపారు. గతంలో ఇక్కడ జరిగిన పరిణామాలను వివరిస్తూ, పేదల పేరుతో కొంతమంది భూములను ఆక్రమించేందుకు ప్రయత్నించారని, కోర్టు నిర్ణయం ప్రకారం జిల్లా యంత్రాంగం ఆక్రమణలను తొలగించిందని మంత్రి పేర్కొన్నారు. అదే ప్రాంతంలో మోసపోయిన పేదలకు శాశ్వత నివాసాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇందులో భాగంగా అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు వివరించారు. పేదలకు న్యాయం చేస్తూ ఆదర్శ కాలనీగా, వెలుగుమట్ల కోట్లాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన కాలనీల్లో ఎలాంటి సౌకర్యాలు ఉంటాయో, అలాంటి సదుపాయాలన్నింటినీ వెలుగుమట్లలోని పేదలకు ప్రభుత్వం కల్పిస్తుందని మంత్రి తెలిపారు. ఇళ్లతోపాటు రహదారులు, డ్రైనేజీలు, బస్తీ దవాఖానా, అంగన్‌వాడీ కేంద్రం, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ వంటి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. పేదలకు న్యాయం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం వెలుగుమట్లలో ఆదర్శవంతమైన కాలనీని నిర్మిస్తోందని అన్నారు. గతంలో జరిగిన దోపిడీని ప్రజలకు తెలియజేయడంతో పాటు, ప్రస్తుత ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలు, వారికి కల్పిస్తున్న సదుపాయాలను కూడా ప్రజలకు స్పష్టంగా వివరించాలని మంత్రి సూచించారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ పాలనకు ప్రాధాన్యం: తెలంగాణ రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం భారీ స్థాయిలో నిధులు ఖర్చు చేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాల స్థాయిపై ఆసక్తి వ్యక్తమవుతోందని, ఇటీవల తమిళనాడు పర్యటన సందర్భంగా అక్కడి వారు తెలంగాణలో ఇన్ని సంక్షేమ పథకాలను ఎలా అమలు చేయగలుగు తున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేశారని తెలిపారు. పేదల సంక్షేమాన్ని ప్రధాన ఎజెండాగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తోందని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాల దుర్గాప్రసాద్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ప్రజాప్రతినిధులు రాయల నాగేశ్వరరావు, దీపక్ చౌదరి, కమర్తపు మురళి, కిషోర్, సాధు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నియామక పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి

-తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం. రంగారెడ్డి జిల్లా బ్యూరో,

(లోకల్ గైడ్): ప్రభుత్వ నియామక పరీక్షలను ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ గుర్ర వెంకటేశం సూచించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సమన్వయంతో పని చేయాలన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఈ నెల 24, 26 తేదీలలో అసిస్టెంట్ సైంటిస్ట్, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీ పోస్టులకు నిర్వహించే ఈ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించెందుకు చేపట్టవలసిన ఏర్పాట్లపై సంబంధిత కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ నియామక పరీక్షలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ప్రజా పరీక్షల నిర్వహణ అత్యంత కీలకమైన బాధ్యత అని, పరీక్షలపై అభ్యర్థుల్లో పూర్తి విశ్వాసం కలిగించేలా అన్ని ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ప్రజా పరీక్షల నిర్వహణలో జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులు తమ బాధ్యతలను అత్యంత జాగ్రత్తగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, అభ్యర్థుల తనిఖీలు, పరీక్షా సిబ్బంది నియామకం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఏ ఒక్క పరీక్షా కేంద్రంలోనైనా చోటుచేసుకునే చిన్నపాటి లోపం మొత్తం పరీక్షల విశ్వసనీయతపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షల నిర్వహణలో భాగంగా ప్రశ్నపత్రాల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు పరీక్షా హాలులో తమకు కేటాయించిన స్థానాల్లో కూర్చున్న తర్వాతే ప్రశ్నపత్రాలు కంప్యూటర్ స్క్రీన్‌పై అందుబాటులోకి వచ్చే విధానం ద్వారా ప్రశ్నపత్రాల లీకేజీకి అవకాశాలను తగ్గించవచ్చని వివరించారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ ఆధారిత పరికరాలు, ఇతర నిషేధిత వస్తువులను అనుమతించకుండా కఠిన తనిఖీలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫ్రిస్కింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన పోలీస్ సిబ్బందిని ముందుగానే కేటాయించాలని సూచించారు. కేంద్రాల వారీగా అభ్యర్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకొని తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లకు అవసరమైన శిక్షణ అందించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, బ్యాకప్ సదుపాయాలు, కంప్యూటర్లు, నెట్‌వర్క్ తదితర సాంకేతిక ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా సమయానికి కనీసం గంట ముందుగా కేంద్రాలకు చేరుకునేలా సూచనలు జారీ చేయాలని, బయోమెట్రిక్ హాజరు, గుర్తింపు పత్రాల పరిశీలనను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ట్రాఫిక్ అంతరాయాలు, అనవసర గుమిగూడటం, ర్యాలీలు లేదా ఇతర కార్యక్రమాల వల్ల అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర వైద్య సహాయం అవసరమైన అభ్యర్థులకు మానవీయ దృక్పథంతో తక్షణ సహకారం అందించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ నియామక పరీక్షల నిర్వహణలో జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ, పరీక్షల నిర్వహణ సంస్థలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశించిన ప్రామాణిక కార్యాచరణ విధానాలను ఖచ్చితంగా అమలు చేయాలని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించి అభ్యర్థుల్లో ప్రభుత్వ వ్యవస్థపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి శారద దేవి మాట్లాడుతూ ఈ నెల 24, 26 తేదీలలో 15 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 24వ తేదీన నిర్వహించే మొదటి రోజు పరీక్షకు 5,935 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని, అదే విధంగా 26వ తేదీన నిర్వహించే రెండో రోజు పరీక్షకు 5,035 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని, పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇప్పటికే ఫ్లయింగ్, లైన్ స్క్వాడ్స్‌ను నియమించినట్లు, పరీక్షలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారిణి - సరదా దేవి

రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారిని సరదా దేవి సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (33) ఫిర్యాదులు అందాయయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవికి విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ శారదా దేవి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ- - 22 , ఇతర శాఖలు - 11, మొత్తం 33 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జీడిమెట్ల టీజీఎస్ఆర్టీసీ డిపోలో బతుకమ్మ, దసరా సంబరాలు

ముఖ్య అతిథిగా ఎస్ఎల్ఎం గ్రూప్ చైర్మన్ కిరణ్మయి మేడంకు ఆహ్వానం



కుబులాపూర్ అక్టోబర్ 19 (లోకల్ల తినిధి) : జీడిమెట్ల: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) జీడిమెట్ల డిపోలో నిర్వహించనున్న బతుకమ్మ, దసరా వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎస్ఎల్ఎం గ్రూప్ చైర్మన్ శ్రీమతి కిరణ్మయి మేడంను డిపో ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీడిమెట్ల డిపో గౌరవ అధ్యక్షుడు, యువ నాయకుడు, తెలంగాణ ఉద్యమ నేత శ్రీ జాలిగం రాకేష్ ఆధ్వర్యంలో వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికుల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి కిరణ్మయి మేడం ముఖ్య అతిథిగా విచ్చేసి వేడుకల్లో పాల్గొనాలని కోరుతూ నిర్వాహకులు ఆమెకు ఆహ్వానం పలికారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన బతుకమ్మ, దసరా పండుగలను ఉద్యోగులు, కార్మికులు కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం ప్రత్యేకతగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి. రాజేందర్ రెడ్డి, జీఏస్ చైర్మన్, కోలా రాజు, డిపో కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు. టి జి ఎస్ ఆర్ టి సిబిఈ యూబిటీఎంయూబిఎన్ఎంయు జేఏసీ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటపల్లి రాంరెడ్డి

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్' ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

(లోకల్ గైడ్ షాద్ నగర్): భారత్ ఫ్యూచర్ సిటీలో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన 'ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్'ను ప్రారంభించారు. ఫ్యూచర్ సిటీ సీపీ తరుణ్ జోషిని వేదమంత్రాల నడుమ కుర్చీలో కూర్చోబెట్టారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీపీ సీవీ ఆనంద్,ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి,ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగరెడ్డి,కాలే యాదయ్య,ప్రకాష్ గౌడ్,కార్పొరేషన్ చైర్మన్లు,సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ లను ప్రారంబించిన బంగ్లా

నారాయణపేట అక్టోబర్ 19: నారాయణ పేట జిల్లా ఉట్కూరు మండలం పులి మామిడి,బిజ్వార్ గ్రామా7ల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి హైమాస్ట్ లైట్లను ప్రారంబిం చారు. ఇచ్చిన మాట ప్రకారం హై మాక్స్ లైట్ ప్రారంభించి అనంతరం రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల పట్ట భద్రుల ఎన్రోల్మెంట్ చేయిం చాలని సూచించించారు. ఎన్రోల్మెంట్ ప్రక్రియ పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బి జెపి గెలుపే ధ్యేయంగా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక వేపకాయల బతుకమ్మ..ఆడబిడ్డలకు

శుభాకాంక్షలు తెలిపిన..మిరియాల ప్రీతమ్

సంప్రదాయానికి ప్రతీకగా వేపకాయల నైవేద్యం, భక్తికి ప్రతిరూపంగా గౌరమ్మ పూజలు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన వేపకాయల బతుకమ్మ పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మిరియాల ప్రీతమ్ రాష్ట్ర ఆడపడుచులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంప్రదాయానికి ప్రతీకగా వేపకాయల నైవేద్యం, భక్తికి ప్రతిరూపంగా గౌరమ్మ పూజలు, సంతోషాలకు వేదికగా బతుకమ్మ సంబరాలు మన తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని చాటుతున్నాయని అన్నారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగలో వేపకాయల బతుకమ్మకు ప్రత్యేక విశిష్టత ఉందని పేర్కొన్నారు. వేపకాయల రూపంలో నైవేద్యం సమర్పించి గౌరమ్మను కొలవడం ద్వారా సకల శుభాలు కలుగుతాయని మన పెద్దలు చెబుతారని, ఆనవాయితీని నేటికీ తెలంగాణ ఆడబిడ్డలు కొనసాగిస్తుండడం గర్వకారణమన్నారు. బతుకమ్మ పండుగ కేవలం పండుగ మాత్రమే కాదు, మన తెలంగాణ ఆత్మగౌరవానికి, మహిళా శక్తికి ప్రతీక అని అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, గౌరమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ, రాష్ట్ర ప్రజలందరికీ వేపకాయల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.ం

రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఘనంగా బతుకమ్మ సంబరాలు. పలు ప్రాంతాల్లో జరిగిన బతుకమ్మ సంబరాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి.

రాజేంద్రనగర్ (లోకల్ గైడ్): దేవీ నవరాత్రి, దసరా ఉత్సవాల్లో భాగంగా నవరాత్రుల చివరి రోజు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మైలార్దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో బీజేపీ మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు స్థానిక మహిళలు నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు నిర్వహించిన బతుకమ్మ సంబరాలు, దాండియా వేడుకల్లో పాల్గొని, అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే నిర్వహించిన మత జాగారం, హారతి కార్యక్రమాల్లో పాల్గొని భక్తులను, స్థానిక ప్రజలను పలకరించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించిన మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలను అభినందించారు. ఈ వేడుకల నిర్వహణకు సహకరించిన స్థానిక యువ నాయకులను కూడా ప్రత్యేకంగా అభినందించారు. డివిజన్ పరిధిలోని ప్రజలందరూ ఆ అమ్మవారి చాలని ఆశీసులతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ ముందస్తుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షుడు అడికె జనార్దన్, బీజేపీ యువ నాయకులు శ్రీకాంత్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , దుర్గేష్, నికేష్ రెడ్డి, రమేష్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, స్థానిక మహిళా నాయకులు జ్యోతి , సుధా, పూర్ణ, భవ్య, శిరీష, మాధవి, లక్ష్మి, అంజమ్మ, అదేవిధంగా మాతా రాణి సమాజ్ హౌసింగ్ బోర్డ్ కమిటీ సభ్యులు బోల మోడీ, మురారి చౌదరి, పాండే, కేశవ్, సూరత్ సింగ్ తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ : రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. దసరా పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని కోరారు.కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంతో పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.రైతులు, కార్మికులు, యువత, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలకు ఈ పండుగ శుభాలను తీసుకురావాలని కోరారు.పరస్పర ప్రేమాభిమానాలు, సోదరభావం, మానవతా విలువలను పెంపొందించుకుంటూ దసరా పండుగను జరుపుకోవాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని, ప్రజల ఆశయాలు నెరవేరాలని మంత్రి కోమటిరెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు.

ప్రీమియర్ లీగ్ విజేత చింతల సింగం

రాష్ట్రస్థాయిలో రాణించేందుకు కృషి

క్రీడాకారులకు మన సహకారం ప్రభుత్వ

విప్ విజయ రమణారావు

పెద్దపల్లి జిల్లా అక్టోబర్19(లోకల్ గైడ్) : రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో రాణించాలని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, సుల్తానాబాద్ మొదటి నుండి క్రీడలకు పుట్టినిల్లు అని, క్రీడలకు తన ప్రోత్సాహం ఉంటుందని ప్రభుత్వం కూడా క్రీడలకు పెద్ద ఎత్తున ప్రాధాన్యత నిస్తుందని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ యువ నేత ఆరవ వార్డు కౌన్సిలర్ సామాజిక సేవకులు భాకం సాయికిరణ్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ 2 క్రికెట్ పోటీలను గత పది రోజుల నుండి సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అట్టహాసంగా నిర్వహించగా, సోమవారం ఫైనల్ మ్యాచ్ కావడంతో సుల్తానాబాద్ కు చెందిన చింతల్ సింగం విజేతగా నిలువగా ఎలిగేడు ఈగల్ రెండవ స్థానంలో నిలిచింది. మొదటి విజేతకు లక్ష రూపాయలు ప్రోత్సాహక బహుమతి తోపాటు ఫీల్డ్ ప్రభుత్వ వి ప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అందజేశారు. ద్వితీయ బహుమతిని ఎలిగేడు ఈగల్ టీంకు 50 వేల నగదు ప్రోత్సాహకం తో పాటు మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు తల క్రిందలు అవుతాయని, అత్యుత్సాహం ప్రదర్శించడం వల్ల ఓటమిపాలు అవుతారని సూచించారు. సుల్తానాబాద్ క్రీడలకు పుట్టినిల్లు అని క్రీడలకు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు తన సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని రాష్ట్రస్థాయి ప్రీమియర్ లీగ్ లో రాణించాలని దానికి తన సహకారం తీసుకోవాలని సూచించారు. అంతకుముందు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావుకు బాకం సాయికిరణ్ ఆధ్వర్యంలోని టీం భారీ ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో భారీ బాణాసాంచ పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నేత సామాజిక సేవకులు దుగ్యాల సంతోష్ రావు, కౌన్సిలర్లు ఉట్ల వర ప్రదీప్, తొర్రి కొండ ప్రభాకర్, గాదాసు మంజుల రవీందర్, బిజెపి నేత కందునూరి కుమార్, కౌన్సిలర్ చింతల రాజు, సిద్ధ తిరుపతి, అమిరిశెట్టి తిరుపతి అమీర్ శెట్టి రాకేష్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, కాంగ్రెస్ నేతలు కుమార్ కిషోర్ తో పాటు న్యాతరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్.

దసరా సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ

జిల్లా కార్యాలయంలో ప్రత్యేక పూజలు

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్19(లోకల్ గైడ్ న్యూస్) : తెలంగాణ ప్రజలు సంతోషంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని, అధినేత కేసీఆర్, నాయకులు కేటీఆర్, హరీష్ రావు, ఆయురారోగ్యాలతో ఉండాలని దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగేవరంగల్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ సోమవారం సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్), పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు సంపూర్ణ ఆరోగ్యంతో, సంతోషంగా ఉండాలని, ప్రజాసేవలో మరింత ఉత్సాహంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగేరాష్ట్ర ప్రజల సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి, ప్రజల ఆకాంక్షల సాధన కోసం పార్టీ నాయకత్వానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ధర్మం, న్యాయం, సత్యం ఎప్పటికైనా విజయం సాధిస్తాయనే గొప్ప సందేశాన్ని ఈ పండుగ అందిస్తుందని తెలిపారు. దసరా పండుగ ప్రతి ఒక్కరిలో నూతన ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపాలని, కుటుంబాల్లో ఆనందం, సమాజంలో ఐక్యత, రాష్ట్రంలో సుభిక్షం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, రైతులు, కార్మికులు, ఉద్యోగులు, యువత, మహిళలు, వ్యాపారులు సహా అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని కోరుకున్నారు. ప్రజలందరూ పరస్పర ప్రేమాభిమానాలతో, సోదరభావంతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించినట్లు దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ 1వ డివిజన్ అధ్యక్షులు నరెడ్ల శ్రీధర్, నాయకులు రవి, రాజేష్, అశోక్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీ కోట మైసమ్మ తల్లి జాతరకు 200 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు!

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక రూట్‌మ్యాప్‌లు..

మహిళల భద్రతకు ప్రాధాన్యం.. నిబంధనలు

ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: సీఐ ఎన్. సాగర్

కారేపల్లి, అక్టోబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్): ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలో కొలువైన శ్రీ కోట మైసమ్మ తల్లి దసరా మహోత్సవాలు, జాతర సందర్భంగా పోలీసు శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. అక్టోబర్ 20 నుంచి 25వ తేదీ వరకు జరిగే ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కారేపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్. సాగర్ తెలిపారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సుమారు 200 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సీఐ ఎన్. సాగర్ ఆధ్వర్యంలో ఎస్సై బి. గోపి పర్యవేక్షణలో పోలీసు బృందాలు విధులు నిర్వహించనున్నాయి. నాలుగు మంది సీఐలు, నలుగురు ఎస్సైలు భద్రతా విధుల్లో పాల్గొనేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు: సీఐ ఎన్. సాగర్

జాతరకు వచ్చే భక్తులు పోలీసు శాఖ సూచించిన ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సీఐ ఎన్. సాగర్ సూచించారు. వాహనదారులు అతివేగంగా ప్రయాణించడం, ప్రమాదకరంగా బైక్ రైడింగ్ చేయడం, ఇతరులకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు పాల్పడినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకుని తిరిగి వెళ్లేలా పోలీసులకు సహకరించాలని కోరారు. రద్దీ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.

రూట్‌మ్యాప్‌లు, పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి

జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా మార్గాలు, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను సూచిస్తూ ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇల్లందు, కారేపల్లి, సీతారాంపురం, పోలంపల్లి వైపు నుంచి వచ్చే భక్తులకు నిర్దేశించిన పార్కింగ్ ప్రాంతాలను ఉపయోగించుకోవాలని సూచించారు. రహదారులపై వాహనాలను అడ్డదిడ్డంగా నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని కోరారు.

భక్తులు పోలీసులకు సహకరించాలి: ఎస్సై బి. గోపి

జాతరకు వచ్చే భక్తులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ఎస్సై బి. గోపి విజ్ఞప్తి చేశారు. వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ స్థలాల్లోనే నిలపాలని, రద్దీ సమయంలో తొందరపడి వాహనాలు నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు. కుటుంబాలతో వచ్చే వారు చిన్నపిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఏదైనా సమస్య ఎదురైతే సమీపంలోని పోలీసు సిబ్బందిని సంప్రదించాలని కోరారు. భక్తులందరి సహకారంతో శ్రీ కోట మైసమ్మ తల్లి దసరా మహోత్సవాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీసు శాఖ చర్యలు తీసుకుంటోందని అధికారులు పేర్కొన్నారు.

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

చెడు మీద మంచి విజయం..ధర్మానికి ప్రతీక విజయదశమి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్19(లోకల్ గైడ్ న్యూస్) : కులమతాలకు అతీతంగా ఐకమత్యంతో పండుగ జరుపుకోవాలి.. ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగ ప్రజల్లో నూతన ఆశలు, సానుకూల ఆలోచనలు, విజయస్ఫూర్తిని నింపుతుందని పేర్కొన్నారు.దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సిరిసంపదలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే దసరా పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, జీవితంలో ఎదురయ్యే ప్రతి సవాలును ధైర్యంగా ఎదుర్కొని విజయాలు సాధించాలని కోరారు. చెడు ఎంత బలంగా కనిపించినా.. చివరికి గెలిచేది మంచితనమే అని విజయదశమి చాటిచెబుతుందని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. పాలపిట్ట దర్శనం శుభసూచకంగా భావించే ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సంతోషం, శ్రేయస్సు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా సోదరభావం, పరస్పర గౌరవం, ఐకమత్యంతో పండుగను జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రైతులు, కార్మికులు, యువత, మహిళలు సహా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు విజయదశమి శుభాలను అందించాలని, ప్రతి ఒక్కరి ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమించాలని, ప్రజల ఆశయాలు నెరవేరాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు, ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని, ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలకు, శుభపరిణామాలకు నాంది కావాలని ఈ సందర్భంగా మరోసారి ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటప్ల రెండెళ్లి

దుర్గామాతకు ప్రత్యేక పూజలు
నిర్వహించిన మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి

మిడ్జిల్‌లో ఘనంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

మిడ్జిల్ అక్టోబర్ 19(లోకల్ గైడ్): మండల కేంద్రంలోని ఇదెమ్మ దేవాలయంలో ప్రతిష్ఠించిన దుర్గామాతకు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మిడ్జిల్ మండలంలోని మల్లాపూర్, వాడియాల, అయ్యవారిపల్లి, వెలుగోముల, వేముల, మాసిగుండ్లపల్లి, దోనూరు, వస్పుల, భైరంపల్లి తదితర గ్రామాల్లోనూ దుర్గామాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు సమర్పించారు.నవరాత్రి ఉత్సవాలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు అమ్మవారినిదర్శించుకుని కుటుంబాలుసుఖసంతోషాలతో ఉండాలని, గ్రామాలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.

శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న బీజేపీ
సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్..కంజర్ల కృష్ణమూర్తి

పటాన్‌చెరు నియోజకవర్గంలో 19 దేవీ మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు

పఠాన్ చేరు, అక్టోబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పఠాన్ చేరు నియోజకవర్గంలోని భారతీ నగర్ డివిజన్ పరిధిలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా బీజేపీ సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ కంజర్ల కృష్ణమూర్తి విస్తృతంగా పాల్గొన్నారు. భారతీ నగర్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన సుమారు 19 వివిధ దుర్గామాత మండపాలను ఆయన దర్శించుకున్నారు. ప్రతి మండపంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా దేవీ నవరాత్రులలో నిర్వహించే అన్నప్రసాద వితరణకు, అలాగే అమ్మవారి అలంకరణ నిమిత్తం పలు మండపాల నిర్వాహకులకు చందాలు అందజేశారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ..దేవీ శరన్నవరాత్రులు కేవలం పండుగ మాత్రమే కాదని, భక్తి, శక్తికి ప్రతీక అని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, భారతదేశం సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో ఆయనతో పాటు సునంద కృష్ణమూర్తి, రాజేందర్ చారి, సాయి వెంకట హర్ష తదితరులు పాల్గొన్నారు. పలు కాలనీల్లోని ఉత్సవ కమిటీ సభ్యులు కంజర్ల కృష్ణమూర్తికి ఘన స్వాగతం పలికారు.

రాష్ట్ర సుభిక్షం కోసం కోట మైసమ్మ ఆలయంలో చండీ హోమం!

వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దంపతుల ప్రత్యేక పూజలు..

కరువు కాటకాలు తొలగి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థన

కారేపల్లి, అక్టోబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్): కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలోని ప్రసిద్ధ కోట మైసమ్మ తల్లి ఆలయంలో సోమవారం నిర్వహించిన చండీ హోమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్--లలిత దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, కరువు కాటకాలు తొలగి ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ డాక్టర్ పర్స పట్టాభి రామారావు, ఈవో కే. వెంకటయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేదపండితులు యలమంచలి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన చండీ హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. చండీ హోమం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మ, తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఉసిరికాయలపల్లి సర్పంచ్ వరలక్ష్మి--రాజు దంపతులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

పుప్పాలగూడలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

గండిపేట, అక్టోబర్ 19 (లోకల్ గైడ్): నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పోలీసుల వివరాల ప్రకారం.. నార్సింగి సర్కిల్ పరిధిలోని పుప్పాలగూడలో అపర్ణ ఎలిక్సర్ విల్లాస్ వెనుక సర్వీస్ రోడ్డు సమీపంలోని ఓ చెట్టు కింద సుమారు 55 నుంచి 60 ఏళ్ల వయస్సు గల వ్యక్తి మృతదేహాన్ని సోమవారం గుర్తించారు. మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఉండటంతో, సదరు వ్యక్తి సుమారు 10 నుంచి 12 రోజుల క్రితమే మృతి చెంది ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఓ సెక్యూరిటీ గార్డు ఇచ్చిన సమాచారంతో అపర్ణ ఎలిక్సర్ విల్లాస్ సూపర్‌వైజర్ కొత్తపల్లి సుధాకర్ బాబు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని గుర్తించినట్లు సమాచారం. మృతుడు సగం చేతుల చొక్కా, షార్ట్స్ ధరించి, నడుముకు నీలం రంగు లుంగీ కట్టుకుని ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మృతుడి వివరాలు, మరణానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన నార్సింగి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు

కొందుర్గు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

వ్యవసాయ ఆధారిత రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి..

కొందుర్గు మండల తహసిల్దార్ కు పలు డిమాండ్లతో కూడిన మనవి పత్రం..

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య....

లోకల్ గైడ్ న్యూస్ 19 కొందుర్ : తీవ్ర. వర్షాభావ పరిస్థితుల్లో కరువు కోరల్లోకి కూరుకు పోతున్న కొందుర్గ్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను వెంటనే. ఆదుకోవాలని నేడు కొందుర్గ్ మండల తహసిల్దార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన వ్యవ్యదాయ కార్మిక సంఘం నేత బుద్దుల జంగయ్య మాట్లాడుతూ ఎలినిఓ ప్రభావం వల్ల తీవ్రమైన వర్షాభావ పరిస్థితి ఏర్పడ్డాయని పంటలన్నీ ఎండిపోతున్న పరిస్థితి ఉందని విద్యుత్తు కూడా సక్రమంగా రాక వరి పంటలు కూడా ఎండిపోతున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న సీఎం తో మాట్లాడి 12 గంటలకు బదులుగా 2 గంటల అదనంగా 14 గంటలు కరెంటు ఇవ్వాలని కోరినట్టు వార్తల్లో విన్నామని కోరినందుకు అభినందనీయమని కానీ ఎక్కడ కూడా 14 గంటల కరెంటు నిరంతరాయంగా రావడం లేదని ఆయన తెలియజేశారు వరిచేన్లు కోతలకు వచ్చేవరకు నిరంతరాయంగా 24 గంటల కరెంటు ఇవ్వాల్సిందేనని ఆయన ప్రభుత్వంన్నీ డిమాండ్ చేశారు. పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడ్డ మండలం కొందుర్గు మండలం పత్తి మక్కా పంటలు సరైన దిగుబడి రాక ఎండిపోయి రైతులకు పెట్టుబడి రాక దిక్కు తోచని స్థితిలో ఉన్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వం పై ఉందని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేశారు రైతులు వేచిన పంటలను గుర్తించి నష్టపరిహారం ఎకరాకు50,000 చొప్పున వెంటనే రైతు ఖాతాల్లో వేయాలని మహారాష్ట్రలో పంటలన్నీ ఎండిపోయాయి దసరా పండుగ కూడా చేసుకోలేని స్థితిలో అక్కడి రైతాంగం ఉందని గమనించి అక్కడి రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాలో 5000 చొప్పున వెయ్యడం జరిగిందని మన రాష్ట్ర ప్రభుత్వానికి ఏమైందని ఎందుకు ఆలోచన చేయటం లేదని నా ప్రశ్నించారుతెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని వాగ్దానం చేసి అవి సక్రమంగా అమలు కావడం లేదని ఒకటి రెండు తప్ప మిగతావన్నీ కూడా కనీసం ప్రారంభిచలేదు అని ఆయన గుర్తు చేశారూ మహిళలకు 2500 వితంతువులు వృద్ధులు ఒంటరి మహిళలకు 4000 వికలాంగుల కారు వేలు ఇస్తామని నేటి అవి ఇవ్వడం లేదన్నారు ఎస్సీ ఎస్టీలకు ఇందిరమ్మ ఇండ్ల కోసం 6 లక్షల ఇస్తామని నేటి ఇవ్వడం లేదన్నారు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరగా నిర్మించాలన్నారు కొందుర్గు మండలం కరువు మండలంగా ప్రకటించి అన్ని విధాల ఆదుకోవాలని కోరారు కరువు వల్ల ఇబ్బందులు పడకుండా ప్రజలు ఉండాలంటే మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి పథకం పేరు మార్చి వి బి జి రాంజీగా నామకరం చేసిన కేంద్ర ప్రభుత్వం కొలతలతో సంబంధం లేకుండా 800 రోజు కూలి ఇవ్వాలని 200 రోజులు పనులు కల్పించాలని రెండు లక్షల 85 వేల కోట్ల రూపాయలు కేటాయించి ఉపాధి కూలీల అందరికీ పనులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కరువులో భాగంగా పేదలందరికీ కరువు భత్యంతో పాటు నిత్యవసరకులన్నీ కూడా సబ్సిడీ మీద ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు లేని ఎడల ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన కేంద్ర ప్రభుత్వాలను హెచ్చరించారు ఈ సందర్భంగా కొందుర్గు తాసిల్దారు గారు మాట్లాడుతూ మీరు ఇచ్చిన డిమాండ్లతో కూడిన విన్నతి పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి చేరవేసి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బి కే ఎం యు డివిజన్ అధ్యక్షుడు జిల్లెల్ల వెంకటేష్ డివిజన్ నాయకులు ఎం కృష్ణ మండల కార్యదర్శి భూపాల్ మండల నాయకులు యాదయ్య పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు

ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించుకోవాలి.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు 300 రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : ఎల్‌నినో నేపథ్యంలో రానున్న 300 రోజులు అత్యంత కీలకమని, తాగు, సాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించుకోవాలని, ముఖ్యంగా డిసెంబర్, జనవరి నెలల్లో తాగునీటి కొరత ఏర్పడకుండా ఇప్పటి నుండే అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన అనంతరం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. గ్రామాలు, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో తాగునీటికి ఇబ్బంది రాకుండా వచ్చే ఆగస్టు వరకు నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. గ్రామపంచాయతీల్లో నీటి వనరులకు సంబంధించిన రిజిస్టర్లను నిర్వహించాలని, నీటి సరఫరా వ్యవస్థలో లీకేజీలను అరికట్టాలని, పాడైన పైపులు, ట్యాంకులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. పబ్లిక్ హెల్త్ శాఖ, మిషన్ భగీరథ, అమృత్ పథకం అధికారులతో సమన్వయం చేసుకొని నీటి సరఫరా ప్రణాళికను సిద్ధం చేయాలని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లోనూ నీటిని పొదుపుగా వినియోగించే విధానాలను అమలు చేయాలన్నారు. వాహనాలను పైపులతో కడగకుండా బకెట్ నీటితో శుభ్రం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, దుకాణాలు, వాహనాల శుభ్రత కేంద్రాల్లోనూ నీటి వృథాను నివారించాలని ఆదేశించారు. నీటిని వృథా చేస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, నీటి కొరతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఎల్‌నినో ప్రభావం వల్ల వ్యవసాయ రంగానికి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ అధికారులు రైతులకు ముందస్తు సూచనలు చేయాలని కలెక్టర్ తెలిపారు. యాసంగిలో వరి సాగు చేయకుండా, తక్కువ నీటితో పండే వేరుశనగ, జొన్నలు, మినుములు, కందులు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. 90 రోజుల్లో పండే పంటలపై రైతులకు వివరించాలని, పండించిన పంటలకు సరైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.జిల్లాలోని పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పల్లె దవాఖానాల్లో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలను తక్షణమే గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా నీటి కొరత ఉంటే భూగర్భ జల వనరులు, మిషన్ భగీరథ ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పిల్లలు, విద్యార్థులు, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామాల్లో పశువులు, అటవి జంతువులకు తాగునీటి కొరత ఏర్పడకుండా నీటి లభ్యత ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, నీరు అందక జంతువులు మృత్యువాత పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇళ్లపై సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ పథకాలపై వివరించాలని, సోలార్ పంపుసెట్ల వినియోగాన్ని ప్రోత్సహించాలని అన్నారు. కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలోనూ సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి. శేఖర్ రెడ్డి ,జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.కాగా ఈ సోమవారం రెవిన్యూ శాఖకు(21) ఫిర్యాదులు, ఇతర శాఖలకు(28) ఫిర్యాదులు మొత్తం(49) ఫిర్యాదులు వచ్చాయి.

బెజ్జంకి మండలంలో
ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

సిద్దిపేట జిల్లా, బెజ్జంకి(లోకల్ గైడ్ న్యూస్): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ ఉత్సవాలను బెజ్జంకి మండలంలో మహిళలు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి మహిళలు, యువతులు, చిన్నారులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ చేరి తెలంగాణ జానపద గీతాలు ఆలపిస్తూ, ఆటపాటలు, కోలాటాలతో సందడి చేశారు. వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలంతా ఒకచోట చేరి సంబరాలు జరుపుకోవడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని మహిళలు పేర్కొన్నారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. ఇలాంటి సంప్రదాయ పండుగలు మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు, తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని భావితరాలకు పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొనడంతో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి.

రాష్ట్ర ప్రజలకు విజయదశమి
శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. దసరా పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని కోరారు.కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంతో పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. రైతులు, కార్మికులు, యువత, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలకు ఈ పండుగ శుభాలను తీసుకురావాలని కోరారు. పరస్పర ప్రేమాభిమానాలు, సోదరభావం, మానవతా విలువలను పెంపొందించుకుంటూ దసరా పండుగను జరుపుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని, ప్రజల ఆశయాలు నెరవేరాలని మంత్రి కోమటిరెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు.'

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు
తెలిపిన శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

అందరి జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలి.

గుత్తా సుఖేందర్ రెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. : విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"చెడుపై మంచి సాధించిన విజయానికి, అధర్మంపై ధర్మం సాధించిన గెలుపునకు ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగకు మన సంస్కృతి, సంప్రదాయాల్లో విశిష్టమైన స్థానం ఉంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలను, ఆశయాలను, విజయాలను తీసుకురావాలని కోరుకుంటున్నాను. జగన్మాత దుర్గాదేవి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, యువతకు ఉజ్వల భవిష్యత్తు లభించాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. సమాజంలో ప్రేమ, సోదరభావం, ఐక్యత, సామరస్యం మరింత బలపడాలని, ప్రజలందరూ కలిసికట్టుగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ విజయదశమి ప్రతి ఇంటా ఆనందాన్ని, ప్రతి జీవితంలో విజయాన్ని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలను నింపాలని కోరుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను."

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రెండెప్ప

కౌతాళం బ్రహ్మసూత్ర రామలింగేశ్వర స్వామి ఆలయంలో పది రోజులపాటు శరణమ్మ అవ్వ పురాణ ప్రవచనం

నవంబర్ 12 నుంచి 22 వరకు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు

కౌతాళం19.102026 ప్రతినిధి నరేష్ : కౌతాళం పట్టణంలోని బ్రహ్మసూత్ర శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించనున్న పది రోజుల పురాణ కార్యక్రమానికి ముహూర్తం ఖరారు చేశారు. ఈ సందర్భంగా శ్రీ బ్రహ్మసూత్ర చెన్నవీర శివాచార్య మహాస్వామివారిని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. శ్రీ చెన్నవీర మహాస్వామివారి ఆదేశాల మేరకు నవంబర్ 12, 2026న ఆలయంలో పందిరి వేసే కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. నవంబర్ 23న మహా మంగళ కార్యక్రమంతో ముగియనున్నాయి. ఈ పది రోజులపాటు శ్రీ సజ్జల గుడ్డల శరణమ్మ అవ్వ గారి పురాణ ప్రవచనం నిర్వహించాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు నిర్ణయించారు. కార్యక్రమం జరిగే ప్రతి రోజూ బ్రహ్మసూత్ర శ్రీ రామలింగేశ్వర స్వామివారికి అభిషేకాలు, అర్చనలు తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై, తమ వంతు సహాయ సహకారాలు అందించి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉరి పెద్దలు పూజారి లింగన్న, వడ్డె రాము, సకరి తిక్కయ్య, బుజ్జి స్వామి, సుగురప్ప, బసవ, నాగరాజు, రామకృష్ణ, శ్రీరామ్, కేదారలింగ, మల్లయ్య, లింగన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై వైఎస్సార్‌సీపీ సమావేశం

ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపికపై చర్చ

కంచి అక్టోబర్ 19 : కంచిలి మండల వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని ఎంపీటీసీ ప్రాదేశికాలకు అభ్యర్థులను నిలబెట్టడం, జడ్పీటీసీ అభ్యర్థి ఎంపిక, నామినేషన్ల అనంతరం చేపట్టాల్సిన ఎన్నికల ప్రక్రియపై చర్చించారు. నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సమష్టి నిర్ణయాలతో ముందుకు సాగాలని సమావేశంలో చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఎన్నికల కార్యాచరణపై నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త సాడి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియ విజయమ్మ, రాష్ట్ర బీసీ విభాగం కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, వజ్జ మృత్యుంజయ, పైల దేవదాస్ రెడ్డి, ఇప్పిలి కృష్ణారావు, కొల్లి ఈశ్వర్ రావు, దుర్గాసి ధర్మారావుతో పాటు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన వాసవి కన్యకా పరమేశ్వరి మాత!

వైభవంగా దుర్గాష్టమి వేడుకలు.. భక్తులతో కిక్కిరిసిన ఆలయం

కనులపండువగా అమ్మవారి పల్లకోత్సవం

కౌతాళం19.10.2026 ప్రతినిధి నరేష్ : కౌతాళం స్థానిక శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారిని దుర్గాదేవి అలంకారంలో సర్వాంగసుందరంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకునేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

ప్రత్యేక పూజలు.. కుంకుమార్చనలు

దుర్గాష్టమి సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చనలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. సుగంధ పుష్పాలు, స్వర్ణాభరణాలతో అలంకరించిన అమ్మవారికి వేద మంత్రోచ్ఛారణల నడుమ మహా మంగళహారతి ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

వైభవంగా పల్లకోత్సవం

సాయంత్రం విద్యుద్దీపాలు, రంగురంగుల పుష్పాలతో అలంకరించిన పల్లకిలో అమ్మవారి ఉత్సవమూర్తిని ఉంచి ఆలయ పురవీధుల్లో ఊరేగించారు. మహిళల మంగళహారతులు, భక్తుల కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ పల్లకోత్సవం కనులపండువగా సాగింది. ఈ వేడుకలతో ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో సందడిగా మారాయి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈశాన్య ప్రాంతంలో1 వ వార్డు నుండి కూటమి అభ్యర్థి కొత్తపల్లి శైలజ భారీ ప్రచారం ప్రజా జేజేల మధ్య సాగిన ఎన్నికల శంఖారావం ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ నర్సాపూర్

నర్సాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల బరిలో ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న జనసేన పార్టీ నాయకురాలు శ్రీమతి కొత్తపల్లి శైలజ గెలుపే లక్ష్యంగా నర్సాపురం పట్టణ ఈశాన్య ప్రాంత పరిధిలోని1 వార్డులలో భారీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ ప్రచార కార్యక్రమం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా కూటమి నేతలు, శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ, కొత్తపల్లి శైలజ స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, నర్సాపురం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం జనసేన పార్టీ 'గాజు గ్లాసు' గుర్తుపై ఓటు వేసి, తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు.

ప్రజల నీరాజనాలు కొత్తపల్లి కుటుంబంపై నమ్మకం:

ఈశాన్య ప్రాంతంలో పర్యటించిన అభ్యర్థి శైలజ కి స్థానిక మహిళలు హారతులు పట్టి, పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొత్తపల్లి శైలజ మాట్లాడుతూ.నర్సాపురం పట్టణ ప్రజలతో కొత్తపల్లి కుటుంబానికి దశాబ్దాల అనుబంధం ఉంది. నిరంతరం ప్రజాసేవలోనే ఉండే మా కుటుంబంపై ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలే మా బలం. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా ప్రథమ కర్తవ్యం. తాగునీరు, డ్రైనేజీ, రహదారుల వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తాం" అని స్పష్టం చేశారు. ఈ భారీ ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ కూటమి నియోజకవర్గ ముఖ్య నేతలు, స్థానిక కౌన్సిలర్ అభ్యర్థి సందక సురేష్ టీడీపీ, బీజేపీల రథసారథులు, అనుబంధ సంఘాల నాయకులు మరియు వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

దర్శి మున్సిపాలిటీలో నామినేషన్ల అడ్డగింతపై సమగ్ర విచారణ జరపాలి

ఓడిపోతామనే భయంతోనే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అడ్డుకుంటున్నారు

కేంద్ర బలగాల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించాలి

సీబీఐచే విచారణ జరిపించాలి..

ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మరియు దరిశి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి డిమాండ్

ఒంగోలు. అక్టోబర్ 19 జిల్లా ప్రతినిధి జి. శివాజీ : ఒంగోలు స్వేచ్ఛగా ఎన్నికలు జరిగితే ఓడిపోతామనే భయంతోనే కూటమి ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటోందని ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆరోపించారు.సోమవారం ఒంగోలులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దర్శి మున్సిపాలిటీలో నామినేషన్ల సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారా.సమస్యలను పరిష్కరించారా? అన్న అంశాలే ఎన్నికల్లో ప్రధాన చర్చ కావాలని పేర్కొన్నారు. పుంగనూరులో ఎంపీ మిథున్‌రెడ్డిపై దాడి నుంచి దర్శిలో నామినేషన్ల అడ్డగింత వరకు ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అడ్డుకోవాలనే కుట్ర జరుగుతోందన్న అనుమానాలకు ఈ ఘటనలు బలం చేకూరుస్తున్నాయని అన్నారు.దర్శి మున్సిపాలిటీలో అక్టోబర్ 17, 18 తేదీల్లో తమ పార్టీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని బూచేపల్లి తెలిపారు. నామినేషన్ కేంద్రానికి వెళ్లే హక్కును కూడా కాలరాయడం ప్రజాస్వామ్యంపై దాడి కాదా అని ప్రశ్నించారు. తమ అభ్యర్థులకు రక్షణ కల్పిస్తామని చెప్పిన పోలీసులు, నామినేషన్ల సమయంలో తమనే అడ్డుకున్నారని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అడ్డుకుంటూ, టీడీపీ వర్గాలను ఎందుకు నియంత్రించలేదో పోలీసు అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అక్టోబర్ 18న తనను హౌస్ అరెస్ట్ చేసి అభ్యర్థుల నామినేషన్లకు దూరం చేశారని ఆయన పేర్కొన్నారు. 300 మంది పోలీసులతో నామినేషన్లు వేయిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అభ్యర్థులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులతో పాటు ఎన్నికల సంఘంపై కూడా ఉందని స్పష్టం చేశారు.ఈ ఘటనతో సంబంధం లేని వ్యక్తులపైనా కేసులు నమోదు చేశారని, సంఘటన జరిగిన సమయంలో అక్కడ లేని, అమెరికా నుంచి వచ్చిన వ్యక్తి పేరును కూడా కేసులో చేర్చడం వెనుక ఉద్దేశమేమిటని ప్రశ్నించారు. కేసులపై నిష్పాక్షిక విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దర్శిలో మహిళలపై లాఠీచార్జి జరిగిందని ఆరోపిస్తూ, తమ కార్యకర్తలను అడ్డుకుని దాడులు చేసిన అనంతరం వారిపైనే కేసులు పెట్టడం అన్యాయమన్నారు. వీడియోలు, ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.రాష్ట్ర ఎన్నికల సంఘం పక్షపాతం లేకుండా వ్యవహరించి, దర్శిలో నామినేషన్ల అడ్డగింతపై సమగ్ర విచారణ జరపాలని బూచేపల్లి శివప్రసాదరెడ్డి డిమాండ్ చేశారు. అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, అవసరమైతే కేంద్ర బలగాల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించాలని కోరారు. దర్శి మున్సిపాలిటీలో చైర్మన్ అభ్యర్థి నామినేషన్‌ను అడ్డుకున్న ఘటనపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నామని, ఈ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బెదిరింపులు, కేసులకు వైఎస్సార్‌సీపీ భయపడదని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లోనూ తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని ఆయన స్పష్టం చేశారు. కార్యకర్తలు, అభ్యర్థులు ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజల ఓటు హక్కును కాలరాయడాన్ని సహించబోమని, స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికలు జరిగే వరకు ప్రజాస్వామ్య పోరాటం కొనసాగుతుందని బూచేపల్లి శివప్రసాదరెడ్డి తెలిపారు.

బిజెపి "ఓటు" చోరీని మించిన కూటమి "ఎన్నికల నామినేషన్" ఖుని

ఎన్నికల నామినేషన్ లలో అక్రమాలపై జోక్యం చేసుకోబోమన్న న్యాయవ్యవస్థ వ్యాఖ్యలు అన్యాయం, హాస్యాస్పదం అధికార పార్టీ నిర్ణయంలా ఉంది.

జిహార్ ను మరిపించిన కూటమి ప్రభుత్వ మునిసిపల్ ఎన్నికల నామినేషన్ల అరాచకం.

దర్శి లాంటి 7 మున్సిపాలిటీలు మరియు 3 నగర పంచాయతీలు కూటమి ప్రభుత్వం ఏకగ్రీవం చేసుకున్న ప్రతిపక్షాల నామినేషన్ వేయించి ఏకగ్రీవాన్ని రద్దుచేసి ఎన్నికలు నిర్వహించాలి

దళిత నేత నీలం నాగేందర్రావు డిమాండ్.

ఒంగోలు అక్టోబర్ 19 ప్రతినిధి జి.శివాజీ : బిజెపి ప్రభుత్వం ఓటు చోరీను మించి మున్సిపాలిటీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం నామినేషన్ ఖునికి పాల్పడి బీహార్ ని మించిపోయిందని ప్రజాస్వామ్య భారతాన్ని పోలీసుల అండతో కూటమి క్షుద్ర రాజకీయం పట్టపగలు పరిహాసం చేసిందని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మండిపడ్డారు.సోమవారం స్థానిక సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో మున్సిపల్ ఎన్నికల్లో ప్రతిపక్ష వైసీపీ లాంటి పార్టీలు అభ్యర్థులను నామినేషన్ వేయకుండా పోలీస్ బలగాల సహాయంతో తమ కూటమి అభ్యర్థులను విజేతలుగా ప్రకటించుకోవడం ప్రజాస్వామ్య పతనానికి కూటమి ప్రభుత్వ ఖాషాయ హిట్లర్ పాలనకు నిదర్శనమని ఆయన అన్నారు. ఇంతవరకు జరిగిన ఎన్నికలలో తమకు గిట్టని వారి ఓట్లను అధికార పార్టీ వారు తొలగించే వారున్నారు. కానీ ఏకంగా బిజెపి ప్రభుత్వం 13 లక్షల కోట్ల ఓట్లు కుంటి సాకులతో తొలగించి అంబేద్కర్ భారతీయులకు ఇచ్చిన ఓటు హక్కుకు తూట్లుపొడుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థిక శాస్త్రవేత్త నోబెల్ బహుమతి గ్రహీత అమర్తసేన్ ఓటు తొలగించి చెప్పిన కారణం అమర్తసేన్ పుట్టినప్పుడు ఆమె తల్లికి 15 సంవత్సరాలని మైనర్ గా ఆమెకు ఓటు హక్కు లేదు అందున అమర్తసేన్ కూడా ఓటు లేదని కూటమి ప్రభుత్వం తొలగించడం. అమర్తసేన్ బిజెపి కాషాయ విధానాలను వ్యతిరేకించడమే కారణమన్నారు.ఎన్నికల అప్పుడు నామినేషన్ వేసే ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను గడువు ముగిసిన అంతవరకు కిడ్నాప్ చేసేవారన్నారు. రాయలసీమ లాంటి కొన్ని జిల్లాలలో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను హత్యలు చేసి ఎన్నికలను ఆపేసేవారన్నారు.కొన్నాళ్లకు ప్రతిపక్ష ఎన్నికల గుర్తింపు పొందిన రాజకీయ పక్షాల వారైతే తప్ప స్వతంత్ర అభ్యర్థులను కిడ్నాప్ చేసిన చంపిన ఎన్నికలు జరపవచ్చని ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు ఇచ్చిందన్నారు. పూర్వకాలంలో దళితులను ఓటింగ్ కి రానివ్వకుండా దళితులు నివసించే కాలనీలను ఎన్నికల రోజు తగలబెట్టే వారన్నారు. తరువాత మద్యం, డబ్బు, మాంసం పంపిణీలు చేసి బలహీన వర్గాల ఓట్లను అగ్రకుల రాజకీయ నాయకులే ఓట్లను గుద్దుకునే వారన్నారు. మరికొంత కాలానికి అధికార పార్టీ అందతో ఎన్నికల పోలింగ్ బూత్లోకి తమ గుండాలను పంపించి రిగ్గింగ్ చేసుకునే వారన్నారు. తమకి ఓట్లు పడలేదని ఓడిపోతామని భయమేసినప్పుడు పోలింగ్ బూతుల్లో ఇంకు పోసే వారన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలతో తిరిగి ఎన్నికలను నిర్వహించేవారన్నారు. మరికొన్నిచోట్ల ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలకు వెళ్తున్న పోలింగ్ బాక్సులను దారి మధ్యలో ఆపేసి ధ్వంసం చేసిన ఘటనలు కూడా ఉన్నాయన్నారు. మరి కొంతమంది అధికార పార్టీ నాయకులు ఎన్నికల అధికారులని ప్రలోభ పెట్టి పోలింగ్ బాక్సులు కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లే లోపు పోలింగ్ బాక్స్ లను మార్చిన ఘటన కూడా చీరాల ప్రాంతంలో జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలను పోలీసులను అడ్డం పెట్టుకొని పట్టపగలు ప్రతిపక్షాల నామినేషన్లను అడ్డుకోవడం అభ్యర్థుల చేతుల్లో నుంచి నామినేషన్ పత్రాలను లాక్కోవటం, చించడం ఎన్నికల అధికారులు ఎలక్ట్రానిక్ మీడియా సమక్షంలో జరిగిన ఎన్నికల కమిషన్ ఆ ఎన్నికలను రద్దు చేయకపోవడం రాజ్యాంగ విరుద్ధమని నాగేందం ఆవేశపడ్డారు.గ్రామాల్లో కానీ మున్సిపాలిటీలో కానీ ప్రజలు రాజకీయ పార్టీలన్నీ ఏకమై ఒకే అభ్యర్థిని ఎన్నుకుంటే అది ఏకగ్రీవం అవుతుందన్నారు. కానీ ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను నామినేషన్ వేయకుండా పోలీసుల సాయంతో దాడి చేయడం నామినేషన్లు వేయకుండా చేయడం భారత ఎన్నికల నియమావళిని అపహాస్యం చేయటమేనన్నారు. భారతదేశంలో ఎన్నికల రిగ్గింగ్లో ఎన్నికల హింసలో పేరుగాంచిన బీహార్ కూడా ఆంధ్రప్రదేశ్లో జరిగిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ లను చూసి భయపడినట్లుంది అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కుకు తూట్లు పొడుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం నిరంకుశంగా నిజాం రాజును, హిట్లర్ ను మించిపోయి పోలీసుల అండతో ప్రతిపక్ష అభ్యర్థుల నామినేషన్ ను అడ్డుకోవడం కూటమి ప్రభుత్వ యువరాజు లోకేష్ మున్సిపల్ ఎన్నికల తంత్రం అన్నారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ అక్రమాలు తమ వైయస్సార్ పార్టీ అభ్యర్థులను నామినేషన్ వేయకుండా నామినేషన్ పత్రాలను పోలీసుల సాయంతో లాక్కున్నా ఎలక్ట్రానిక్ మీడియా ఆధారం ఉన్నప్పటికీ ఘటనపై హైకోర్టుకు వెళ్లిన ఎన్నికల అక్రమాలపై తాము జోక్యం చేసుకోమని న్యాయస్థానం చెప్పడం భారత రాజ్యాంగానికి ప్రజాస్వామ్య హక్కులకు అన్యాయం చేయడమే అన్నారు. దర్శి లాంటి మున్సిపాలిటీలలో ప్రతిపక్ష పార్టీ నామినేషన్లు వేయకుండా కూటమి ప్రభుత్వం తమ అభ్యర్థులను విజేతగా ప్రకటించడం ప్రజాస్వామ్య పతనానికి దారితీస్తుందని వెంటనే ఎలక్షన్ కమిషన్ సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని దర్శి లాంటి 7 మున్సిపాలిటీలు మరియు 3 నగర పంచాయతీలు కూటమి ప్రభుత్వం ఏకగ్రీవం చేసుకున్న ప్రతిపక్షాల నామినేషన్ వేయించి ఏకగ్రీవాన్ని రద్దుచేసి ఎన్నికలు నిర్వహించాలని దళిత నేత నీలం నాగేందర్రావు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మేడికొండ మురళి, దేవరపల్లి గోపి, బత్తుల బుజ్జి బాబు, దామవరపు నాగసాయి, పట్రా బంగారం, కోల జీవరత్నం, కసుకుర్తి కరుణాకర్ తదితరులు ఉన్నారు.

ప్రధాని మోదీ జ్ఞాపికల వేలంలో సంచలనం.. హనుమంతుడి విగ్రహానికి భారీ డిమాండ్..!

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి బహూకరించిన జ్ఞాపికల ఈ-వేలం ఆసక్తికరంగా కొనసాగుతోంది. వేలం ప్రారంభమై నెల రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో తక్కువ కనీస ధర కలిగిన వస్తువులకు ఎక్కువ మంది బిడ్డర్లు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా రూ.3,000 కనీస ధర ఉన్న నల్లరంగు హనుమంతుడి జ్ఞాపికకు అత్యధికంగా 47 బిడ్లు వచ్చాయి. ఈ వస్తువుకు గరిష్ఠంగా రూ.20,500 ధర పలికింది.న్యూఢిల్లీ: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి బహూకరించిన జ్ఞాపికల ఈ-వేలం ఆసక్తికరంగా కొనసాగుతోంది. వేలం ప్రారంభమై నెల రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో తక్కువ కనీస ధర కలిగిన వస్తువులకు ఎక్కువ మంది బిడ్డర్లు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా రూ.3,000 కనీస ధర ఉన్న నల్లరంగు హనుమంతుడి జ్ఞాపికకు అత్యధికంగా 47 బిడ్లు వచ్చాయి. ఈ వస్తువుకు గరిష్ఠంగా రూ.20,500 ధర పలికింది. రామ దర్బార్‌కు సంబంధించిన బంగారు రేకు మెటాలిక్ ఆర్ట్ ప్రింట్ రెండో స్థానంలో నిలిచింది. రూ.1,500 కనీస ధర ఉన్న ఈ జ్ఞాపికకు 39 బిడ్లు రాగా, అత్యధిక బిడ్ రూ.9,000గా నమోదైంది. ఇక, అదే కనీస ధర కలిగిన మురుగన్ స్వామి బంగారు రేకు ఆర్ట్ ప్రింట్‌కు 34 బిడ్లు వచ్చాయి. ఈ వస్తువుకు అత్యధికంగా రూ.20,000 ఆఫర్ చేశారు. చెక్కిన లోహపు ఒరతో ఉన్న కత్తికి కూడా మంచి స్పందన లభించింది. రూ.6,000 కనీస ధర కలిగిన ఈ జ్ఞాపికకు 33 బిడ్లు రాగా, అత్యధికంగా రూ.1 లక్ష ధర కోట్ చేశారు. అలంకరించిన ప్రభావళితో ఉన్న బాలాజీ విగ్రహానికి 26 బిడ్లు వచ్చాయి. రూ.27,000 కనీస ధర ఉన్న ఈ వస్తువుకు గరిష్ఠంగా రూ.45,000 ఆఫర్ చేశారు. మోదీ జన్మదినమైన సెప్టెంబర్ 17న ప్రారంభమైన ఈ ఎనిమిదో విడత ఈ-వేలంలో దాదాపు 1,500 జ్ఞాపికలను అందుబాటులో ఉంచారు. అయితే, రూ.7.50 లక్షల కనీస ధర కలిగిన ఫ్రేమ్ చేసిన 'ట్రీ ఆఫ్ లైఫ్' గోండ్ పెయింటింగ్ వంటి ఖరీదైన వస్తువులకు ఇంకా బిడ్లు రాలేదు. ఈ వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని గంగా నది పునరుజ్జీవన లక్ష్యంతో చేపట్టిన 'నమామి గంగే' కార్యక్రమానికి కేటాయించనున్నారు. 2019 నుంచి ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం సుమారు రూ.52 కోట్లు సమీకరించింది.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\